
ఈనాడు
కుమురం భీం

సోమవారం 14 ఆగస్టు 2017 | 16 పేజీలు

2 రోజులు.. 200 మరుగుదొడ్లు

- వడివడిగా పనులు
- మందమర్రి, బెల్లంపల్లి బల్దియా సిబ్బంది కేటాయింపు
- కాగజ్‌నగర్ పురపాలిక లక్ష్యం నెరవేరేనా!



సర్‌సిల్క్ కాలనీలో నిర్మాణంలో ఉన్న మరుగుదొడ్డి

కాగజ్‌నగర్, న్యూస్‌టుడే: ఆగస్టు 15 నాటికి కాగజ్‌నగర్ పురపాలక సంఘం పరిధిలోని ప్రతి ఇంట్లో మరుగుదొడ్డి నిర్మాణం పూర్తి కావాలనే లక్ష్యంతో పురపాలక సంఘం అధికారులు, ఉద్యోగులు ఉరుకులు, పరుగులతో పనులు చేయిస్తున్నారు. లబ్ధిదారులతోనే వ్యక్తిగత మరుగుదొడ్డి నిర్మాణం చేయించేందుకు అధికారులు తీవ్రంగా ప్రయత్నించినప్పటికీ సాంకేతిక కారణాలు... లబ్ధిదారుల విముఖతతో లక్ష్యాన్ని చేరుకోలేక పోయారు. స్వచ్ఛ తెలంగాణలో భాగంగా స్వచ్ఛ పురపాలికలుగా ప్రకటించాలని పురపాలక శాఖ మంత్రి కేటీఆర్ ఆదేశాల మేరకు డీఎంఏ శ్రీదేవి నుంచి ఉత్తర్వులు జారీ అయ్యాయి. రెండ్రోజుల్లో రెండు వందల మరుగుదొడ్లు పూర్తి చేయాల్సి ఉంది. కొందరు అధికారులను ఇక్కడకు డిప్యూటేషన్‌పై వేశారు. అధికారులు వడివడిగా పనులు చేయిస్తున్నారు.

కుమురం భీం జిల్లాలోని కాగజ్‌నగర్ పురపాలక సంఘంలోని స్వచ్ఛ భారత్ - స్వచ్ఛ తెలంగాణ కార్యక్రమంలో భాగంగా 2015 అక్టోబరు 2న 'బహిరంగ మల విసర్జన రహితం(ఓఎస్‌డీ) పట్టణాలుగా తీర్చిదిద్దేందుకు మరుగుదొడ్డి పథకాన్ని ప్రారంభించారు. పట్టణంలో మరుగుదొడ్డి లేని వారు, మరుగుదొడ్డి ఉండి సెప్టిక్ ట్యాంకు లేకుండా మురుగు కాలువలోకి వదిలివేయడం, తదితర లబ్ధిదారుల నుంచి దరఖాస్తులు స్వీకరించి, మరుగుదొడ్డి మంజూరు చేయాలని స్పష్టమైన ఆదేశాలు వచ్చాయి. మరుగుదొడ్డి నిర్మాణానికి రూ.12 వేల చొప్పున కేటాయించగా, ఇందులో కేంద్ర ప్రభుత్వం వాటా రూ.4 వేలు, రాష్ట్ర ప్రభుత్వం వాటా కింద రూ.8 వేల చొప్పున నిధులు మంజూరు చేయనున్నారు. స్థానిక పురపాలికలో మొత్తం 4040 దరఖాస్తులు రాగా, ఇందులో 1387 దరఖాస్తులను తిరస్కరించగా, 2653 దరఖాస్తులను ఆమోదించారు. నిధుల కొరత లేకుండా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నుంచి దాదాపు రూ.3.50 కోట్లు మంజూరయ్యాయి. బిల్లులలో ఎలాంటి అవినీతి అక్రమాలు జరగకుండా ప్రభుత్వం జియో ట్యాగింగ్ ద్వారా మొదటి విడత అంటే మరుగుదొడ్డి తవ్వకాలు, రింగులు నిర్మాణం చేపడితే రూ.6 వేలు, రెండో విడత గోడలు, పైకప్పు నిర్మాణం పూర్తయితే రెండు విడతలుగా జియో ట్యాగింగ్ చేసిన తర్వాత నేరుగా లబ్ధిదారుల బ్యాంకు ఖాతాల్లో రూ.6 వేల చొప్పున మొత్తం **(మిగతా 7లో)**

బాసరకు భక్తులు పెరగడం అభినందనీయం

దక్షిణ భారతదేశంలో ప్రసిద్ధి చెందిన బాసరకు గతం కంటే రెండింతల భక్తులు పెరగడం అభినందనీయమని నిజామాబాద్ ఎంపీ కల్వకుంట్ల కవిత అన్నారు. దేవాదాయశాఖ మంత్రి ఇంద్రకరణ్‌రెడ్డి దృష్టికి తీసుకెళ్లి ఆలయ కమిటీ ఏర్పాటు చేయిస్తానన్నారు. ఆదివారం బాసరకు కుటుంబ సభ్యులతో కలిసి వచ్చిన ఎంపీకి అర్చకులు పూర్ణకుంభ స్వాగతం పలికారు. వివరాలు 16లో..



స్టార్-30 మెరిసె..



- 'గిరి'విద్యలో తెలంగాణ ఎక్స్‌లెన్స్ పురస్కారం..
- ఇన్నోవేషన్ విభాగంలో జిల్లా పాలనాధికారి బుద్ధప్రకాష్ ఎం.జ్యోతి, ఐటీడీఏ పీఓ కర్ణన్, ఐఏఎస్ అనురాగ్ జయంతి ఎంపిక



స్టార్-30 గిరిజన విద్యార్థులతో ఐటీడీఏ ఇన్చార్జి పీఓ ఆర్వీ కర్ణన్, కోర్సు డైరెక్టర్ శ్రీనివాసస్వామి

ఉట్నూరు, న్యూస్‌టుడే

విద్యలో ఇతరులకు దీటుగా గిరిజన విద్యార్థులు రాణించేలా.. ఉన్నత విద్యనభ్యసించేలా వారిలో మానసిక స్థైర్యాన్ని నింపేందుకు ఐటీడీఏ కొత్తగా రూపొందించిన స్టార్-30 కార్యక్రమాన్ని ప్రభుత్వం గుర్తించింది. స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా వివిధ విభాగాలలో ప్రతిభకనబరుస్తున్న వారికి ఇచ్చే 'తెలంగాణ ఎక్స్‌లెన్స్' పురస్కారానికి ఎంపిక చేసింది. ఇన్నోవేషన్ విభాగంలో ఆదిలాబాద్ జిల్లా పాలనాధికారి బుద్ధ ప్రకాష్ ఎం.జ్యోతితోపాటు స్టార్-30 కార్యక్రమం రూపకర్త ఐటీడీఏ ఇన్చార్జి పీఓ ఆర్వీ కర్ణన్‌తోపాటు సహాయ పాలనాధికారి **(మిగతా 7లో)**

కరవు కాటు.. జీఎస్టీ పోటు

- పెరిగిన యంత్ర పరికరాల ధరతో రైతన్న బెంబేలు
- సామాన్యుల దరిచేరని వస్తు సేవల పన్ను ప్రయోజనాలు..
- భారంగా మారిన సాగు

ఆసిఫాబాద్ ✍: కరవు కోరల్లో చిక్కి విలవిలలాడుతున్న కర్షకుడికి వస్తు సేవల పన్ను (జీఎస్టీ) పిడుగు శరాఘాతంగా మారింది. ఆధునిక వ్యవసాయ పరికరాలను అన్నదాతల చెంతకు చేర్చి, అధిక దిగుబడితో పాటు, సాగు వ్యయాన్ని పరిమితం చేయడానికి వ్యవసాయ శాఖ అందిస్తున్న రాయితీ యంత్ర పరికరాలకు సైతం జీఎస్టీ సెగ తాకింది. దీంతో ఆమాంతంగా పెరిగిన వ్యయాన్ని చెల్లించి పరికరాలను కొనుగోలు చేయలేక అన్నదాతలు పాత పద్ధతుల్లోనే సాగుకు ఉపక్రమిస్తూ నష్టాలను చవిచూస్తున్నారు. ప్రస్తుత వర్షాభావ పరిస్థితులకు తోడు, జీఎస్టీ రైతన్న వెన్ను విరిస్తోంది. కోలుకోకుండా దెబ్బతీస్తోంది.

జిల్లాలో 1,49,654 హెక్టార్ల సాగు భూమి ఉండగా, 88 వేల మంది రైతులు ఉన్నారు. గత సంవత్సరం జిల్లాకు రూ.5.25 కోట్లు వ్యవసాయ సాగు పరికరాలకు రాయితీగా ప్రభుత్వం విడుదల చేసింది. ఇందులో భాగంగా 56 ట్రాక్టర్లను అన్నదాతలకు పంపిణీ చేశారు. ఈ సంవత్సరం రూ.8.35 కోట్ల విలువైన యంత్ర పరికరాలను అన్నదాతలకు అందజేయాలని అధికారులు లక్ష్యంగా నిర్దేశించుకున్నారు. ఇందులో భాగంగా అన్నదాతలకు కస్టమ్ హైరింగ్ సెంటర్స్, ఎడ్లబండి పరికరాలు, ట్రాక్టర్లు, ట్రాక్టర్ల పరికరాలు, సస్య రక్షణ పరికరాలు, పవర్‌ట్రిల్లర్స్, కోత యంత్రాలు, టార్పాలిన్ కవర్లు, సౌర కంచెలను రాయితీపై అందించనున్నారు. ప్రస్తుతం అవసరమైన అన్నదాతల నుంచి దరఖాస్తులు స్వీకరిస్తున్నారు. ఈ యంత్రాలపై జీఎస్టీ భారం పడడం వల్ల రైతుల ధరల మోతలో ఉక్కిరిబిక్కిరవుతున్నారు.

సేద్య పరికరాలు మరింత భారం..

సకాలంలో రుణాలు అందక, వర్షాలు రాక అప్పులే పెట్టుబడిగా కష్టాలకు ఎదురీదుతున్న రైతాంగానికి జీఎస్టీ మరింత భారంగా మారింది. ఉన్న నీటిని పొదుపుగా వాడుకుని పంటలను కాపాడుకోవాలనే లక్ష్యంతో అమలవుతున్న సూక్ష్మ సేద్య పథకంపై సైతం జీఎస్టీ ప్రభావం పడింది. ఎస్సీ ఎస్టీ రైతులకు వంద శాతం, సన్న చిన్నకారు రైతులకు 90 శాతం, మిగిలిన రైతులకు 80 శాతం రాయితీని ఈ పరికరాలపై అందిస్తున్నారు. గరిష్ఠంగా 12 ఎకరాలకు రాయితీ ఇవ్వడం వల్ల రైతులు వందల సంఖ్యలో దరఖాస్తులు చేసుకుంటున్నారు. జిల్లా వ్యాప్తంగా బిందు సేద్య పరికరాలు 4 వందల హెక్టార్లలో, తుంపర సేద్య పరికరాలు 100 హెక్టార్లలో బిగించాలని అధికారులు లక్ష్యంగా నిర్దేశించుకున్నారు. ఈ పరికరాలపై గతంలో 5 శాతం పన్ను ఉండగా, ప్రస్తుతం 18 శాతం పన్నును విధిస్తున్నారు. దీంతో రాయితీ పోనూ అన్నదాతలే తిరిగి సూక్ష్మ సేద్య పరికరాలకు డబ్బులు చెల్లించాల్సిన దుస్థితి దాపురించడంతో ఈ పరికరాలను తీసుకోవడంలో అన్నదాతలు మొగ్గుచూపడం లేదు. జీఎస్టీ ప్రభావం వల్ల యంత్ర పరికరాలపై దాదాపుగా 9 శాతం భారం పడుతుంది. రోటవేటర్ ధర రూ.94 వేలు ఉంటే, ప్రస్తుతం రూ.లక్ష దాటి పోయింది. మినీ రోటవేటర్ రూ.50 వేల నుంచి రూ.53 వేల వరకు, గుంతలు తవ్వే పరికరం రూ.68 వేల నుంచి రూ.72 వేల వరకు, వరి మార్పిడి యంత్రం రూ.95 వేల నుంచి రూ.1.72 లక్షల వరకు **(మిగతా 7లో)**



లబ్ధిదారుడికి రాయితీ ట్రాక్టర్లను అందిస్తున్న అధికారులు (పాత చిత్రం)

అరుదైన వైద్యం.. అందించిన వైనం

అభినందనీయం.. ప్రభుత్వ వైద్యుల ప్రయత్నం

నిర్మల్‌ పట్టణం, న్యూస్‌టుడే: అనుకోనిరీతిలో ప్రమాదానికి గురైన ఆ వ్యక్తికి కాలిఎముక ముక్కలుగా చిట్లిపోయింది. తీవ్ర రక్తస్రావంతో కొట్టుమిట్టాడుతున్న ఆయన అసలు బతికి బట్టకడతాడా అని స్థానికులు ఆందోళన చెందారు. అలాంటి వ్యక్తికి ప్రాణం పోయడమే కాకుండా అసలు రాదేమో అనుకున్న కాలును సైతం రప్పించగలిగారు. ఇదేదో ప్రైవేటు ఆసుపత్రిలోనో, పెద్ద నగరాల్లోని పేరుమోసిన ఆసుపత్రిలోనో కాదు.. అచ్చంగా ప్రభుత్వాసుపత్రిలో.. అదీ నిర్మల్‌ జిల్లాకేంద్రంలోని ప్రాంతీయాసుపత్రిలోనే.. ప్రభుత్వ ఆసుపత్రుల్లో నాణ్యమైన వైద్యం దక్కదన్న అపోహలను పటాపంచలు చేస్తూ ఆరోగ్య శ్రీ పథకం కింద రోగికి ఎలాంటి ఖర్చులేకుండానే, రిస్క్‌ తీసుకొని మరీ ప్రభుత్వ ఆసుపత్రి వైద్యులు చేసిన ప్రయత్నం అభినందనీయం.


చికిత్స సమయంలో విరిగిన కాలిపై నిలబడగల్గిన లక్ష్మణ్‌

3 నెలల చికిత్సతో..

నిర్మల్‌ మండలం డ్యాంగాపూర్‌ గ్రామానికి చెందిన లక్ష్మణ్‌ వ్యవసాయదారుడు. దాదాపు మూడునెలల క్రితం ద్విచక్రవాహనంపై ప్రయాణిస్తున్న సమయంలో జరిగిన రహదారి ప్రమాదంలో తీవ్రంగా గాయపడ్డారు. కాలు ఎముక విరిగిపోయి బయటకువచ్చింది. దీంతో తీవ్ర రక్తస్రావం జరిగింది. స్థానికులు భయాందోళనకు గురయ్యారు. వెంటనే చికిత్స నిమిత్తం స్థానిక ప్రభుత్వ ప్రాంతీయాసుపత్రికి తరలించారు. పరీక్షించిన వైద్యుడు విజయ్‌కుమార్‌ వెంటనే చికిత్సను ప్రారంభించారు. అధునాతనమైన ఇలిజారో (మల్టీప్లానర్‌ ఎక్స్‌టర్నల్‌ ఫిక్షేషన్‌ సిస్టం) సాంకేతిక పరిజ్ఞానంతో ప్రత్యేకంగా కడ్డీలను ఉపయోగించి కాలికి చికిత్సను ప్రారంభించారు. ఈ విధానంలో రక్తప్రసరణ పెరుగుతుంది. ఫలితంగా ఎముకలు అతుక్కునే అవకాశాలు పదిరెట్లుకుపైగా పెరుగుతాయి. ఈ విషయాన్ని గుర్తించిన స్థానిక వైద్యుడు హైదరాబాద్‌కు చెందిన సహాయ ఆచార్యుడు తిమ్మారెడ్డి సాయంతో శస్త్రచికిత్సను విజయవంతంగా పూర్తిచేయగలిగారు. చికిత్స కోసం 6 నుంచి 8 నెలల సమయం అవసరమైనా.. ఆధునిక పరిజ్ఞానం, నాణ్యమైన చికిత్సతో కేవలం 3 నెలల్లోనే విజయవంతంగా శస్త్రచికిత్సను పూర్తిచేయగలిగారు.


లక్ష్మణ్‌తో ఆసుపత్రి పర్యవేక్షకుడు సురేశ్‌, వైద్యుడు విజయ్‌కుమార్‌

అధికారి చొరవతో..

వాస్తవానికి ఈ విధానాన్ని పెద్దపెద్ద కార్పొరేట్‌ ఆసుపత్రుల్లో నిర్వహిస్తుంటారు. ఇందుకోసం సుమారు రూ. 4 లక్షలకు పైగా ఖర్చవుతుందని వైద్యులు చెప్తున్నారు. అయితే ఆరోగ్యశ్రీ కింద సదరు క్షతగాత్రునికి వైద్యం చేయాలని నిర్ణయించుకున్న వైద్యులు చికిత్సకు ఉపయోగించే కడ్డీలను తెప్పించేందుకు సిద్ధమయ్యారు. ఇందుకోసం ఆసుపత్రి పర్యవేక్షకుడు సురేశ్‌ సైతం చొరవ చూపటంతో పని మరింత సులభమైంది. హుటాహుటిన అవసరమైన పరికరాలను తెప్పించి లక్ష్మణ్‌కు మెరుగైన చికిత్సను అందించారు. ప్రభుత్వ ఆసుపత్రిలో అందించిన ఈ వైద్యంతో ప్రస్తుతం బాధితుడు తనకు తానుగా నడవగల్గుతుండటం విశేషం.


ఆధునిక పద్ధతిలో అమర్చిన కడ్డీలు

అరుదైన చికిత్సను అందించగలిగాం
– విజయ్‌కుమార్‌, వైద్యుడు



ప్రభుత్వ ఆసుపత్రుల్లో పెద్దపెద్ద శస్త్రచికిత్సలు నిర్వహించరనే అపోహలు మనలో చాలామందికి ఉంటాయి. దాన్ని తిప్పికొట్టాలనే మా ప్రయత్నం. రోగులకు అవసరమైన చికిత్సను అందించడానికి సిద్ధంగా ఉంటాం. ప్రమాదంలో ఎముకలు విరిగిపోయి క్లిష్టస్థితిలో ఉన్న వ్యక్తికి నాణ్యమైన, అరుదైన చికిత్సను అందజేయగలిగాం. ఆరోగ్యశ్రీ పథకం కింద ఈ చికిత్సను అందించడంతో రోగులకు సైతం పెద్దగా ఆర్థిక ఇబ్బందులు ఏర్పడలేదు. చికిత్సలో మేం ఉపయోగించిన విధానం అధునాతనమైనది.

పెద్దపులి దాడిలో రెండు పశువుల మృతి

పెంచికల్‌పేట్‌ (బెజ్జూరు), న్యూస్‌టుడే : పెంచికల్‌పేట్‌ మండలంలోని ఆగర్‌గూడ గ్రామం రాంటెంకి వెంకటి, గుండెపల్లి గ్రామం మడె నారాయణలకు చెందిన పశువులు(కోడేలు) పెద్దపులి దాడిలో మృతి చెందినట్లు సెక్షన్‌ అధికారి ప్రభాకర్‌ తెలిపారు. ఆయన తెలిపిన వివరాల ప్రకారం.. మూడు రోజుల క్రితం పశువులు మేత కోసం వెళ్లి ఇంటికి తిరిగిరాలేదు. దీంతో బాధితులు అగర్‌గూడ అటవీ ప్రాంతంలో గాలింపు చేపట్టగా వాసన రావడంతో అక్కడికి వెళ్లి చూడగా పులి దాడిలో పశువులు మృతి చెందినట్లు కనబడ్డాయి. ఈ విషయమై బాధితులు ఆదివారం వినతిపత్రం సమర్పించడంతో సంఘటన స్థలానికి వెళ్లి పంచనామా నిర్వహించినట్లు ప్రభాకర్‌ తెలిపారు.


పులిదాడిలో మృతి చెందిన పశువు

రక్తహీనతతో బాలింత మృతి

ఇంద్రవెల్లి, న్యూస్‌టుడే: ఇంద్రవెల్లి మండలంలోని దస్నాపూర్‌ పంచాయతీ ఓల్మద్రి గ్రామానికి చెందిన వెట్టి రాధాబాయి (26) రక్తహీనతతో ఆదివారం తెల్లవారుజామున మృతి చెందింది. కుటుంబసభ్యులు తెలిపిన వివరాల ప్రకారం... జులై 9వ తేదీన రాధాబాయి మగబిడ్డకు జన్మనిచ్చింది. పుట్టిన బాబు రెండు రోజులకే మృతి చెందాడు. రాధాబాయి రక్తహీనతతో బాధపడటంతో రిమ్స్‌ వైద్యులు వైద్యసేవలు అందించారు. వ్యాధి నయం కాకపోవడంతో వైద్యులు హైదరాబాద్‌కు రిఫర్‌ చేశారు. అక్కడికి వెళ్లేందుకు బస్సు ఛార్జీలు లేకపోవడంతో ఆమెను ఇంటికి తీసుకొచ్చారు. రాధాబాయి పరిస్థితి విషమించడంతో ఆదివారం తెల్లవారుజామున మృతి చెందింది.


రాధాబాయి (పాత చిత్రం)

అక్రమంగా తరలిస్తున్న కిరోసిన్‌ పట్టివేత

రేషన్‌ దుకాణం సీజ్‌

ఆదిలాబాద్‌ గ్రామీణం, న్యూస్‌టుడే: మావల మండలంలోని దస్నాపూర్‌ కాలనీలో ఆదివారం ఉదయం కాలనీవాసులు ఆటోలో అక్రమంగా తరలిస్తున్న 150 లీటర్ల కిరోసిన్‌ను కాలనీలోని అంబేద్కర్‌ విగ్రహానికి సమీపంలో పట్టుకుని పౌరసరఫరాలశాఖ అధికారులకు సమాచారం అందించారు. కాలనీకి చేరుకున్న ఇన్ఛార్జి డీఎస్‌ఓ తనూజ, మావల తహసీల్దార్‌ ఎం.భోజన్న, ఎన్‌ఫోర్స్‌మెంట్‌ డీటీలు ప్రవీణ్‌, గజానంద్‌, గణేష్‌, ఆర్‌ఐ అరుణ్‌లు సంఘటనపై విచారణ జరిపారు. పట్టణంలోని చిల్కూరి లక్ష్మీనగర్‌ కాలనీకి చెందిన షాంద్‌పాషా, తిరుపెల్లి కాలనీకి చెందిన ఆటోడ్రైవర్‌ షేక్‌ సద్దార్‌లను అక్రమ కిరోసిన్‌ తరలిస్తున్న వ్యక్తులుగా గుర్తించారు. అధికారులు వీరిని విచారించగా.. కాలనీలోని 11-34 ఇంటి నంబరుగల కావులే పాండురంగ్‌కు చెందిన ఇంట్లో రేషన్‌ డీలర్‌ వేణుగోపాల్‌ వద్ద కొనుగోలు చేసినట్లు విచారణలో అధికారులకు తెలిపారు. అక్కడికి వెళ్లి అధికారులు పరిశీలించగా అక్కడ మరో 440 లీటర్ల కిరోసిన్‌ నిల్వ ఉన్నట్లు గుర్తించారు. కిరోసిన్‌కు సంబంధించి ఇంటియాజమానిని విచారించగా సదరు డీలర్‌కు గదిని అద్దెకిచ్చినట్లు చెప్పిన ఆయన నిల్వ ఉంచిన కిరోసిన్‌ ఎవరిదో తమకు తెలియదని చెప్పారు. విచారణ అనంతరం ఆటోను సీజ్‌ చేసి కిరోసిన్‌ అక్రమరవాణా చేస్తున్న వ్యక్తులను పోలీసులకు అప్పజెప్పారు. రేషన్‌దుకాణం తెరిపించి బియ్యం నిల్వలను తనిఖీచేశారు. రికార్డును సరిచూసిన అధికారులు 2.33 క్వింటాళ్ల బియ్యం తేడా ఉన్నట్లు గుర్తించి, దుకాణం సీజ్‌ చేసి డీలరు వేణుగోపాల్‌పైన 6ఏ కేసు నమోదు చేసినట్లు ఇన్ఛార్జి డీఎస్‌వో తనూజ తెలిపారు. ఘటన వివరాలపై ఆర్డీవో సూర్యనారాయణ ఆరాతీశారు. సంఘటనస్థలానికి చేరుకుని పట్టుకున్న కిరోసిన్‌ను పరిశీలించారు.


బియ్యం నిల్వలను పరిశీలిస్తున్న అధికారులు


కిరోసిన్‌ తరలిస్తున్న ఆటోతో ఇన్ఛార్జి డీఎస్‌వో తనూజ

ఉద్రిక్త వాతావరణం

అక్రమ కిరోసిన్‌ పట్టివేత వ్యవహారంలో నాటకీయపరిణామాలు ఉద్రిక్త వాతావరణానికి దారితీశాయి. మావల సర్పంచి రఘుపతి, జడ్పీటీసీ సభ్యుడు అశోక్‌, ఉపాధ్యక్షుడు గంగారెడ్డి తదితరులు ఘటన స్థలానికి చేరుకోవడం.. అదే సమయంలో డీలరు వేణుగోపాల్‌ సంబంధీకులు ఉండటంతో వాగ్వాదం చోటుచేసుకుంది. మావల సర్పంచి, డీలర్‌ వేణుగోపాల్‌లు ఇరువురు వ్యక్తిగత ఆరోపణలతో దూషించుకున్నారు. పరిస్థితి విషమించడంతో గ్రామీణ సీఐ పురుషోత్తమచారి, ఎస్సై రాజులు ఘటన స్థలానికి చేరుకుని ఇరువర్గాలను చెదరగొట్టడంతో ఆందోళన సద్దుమణిగింది.

రైలు కిందపడి యువకుడి ఆత్మహత్య

ఏసీసీ, న్యూస్‌టుడే: రైలు కిందపడి యువకుడు ఆత్మహత్య చేసుకున్న ఘటన ఆదివారం మంచిర్యాల జిల్లా కేంద్రంలో చోటుచేసుకుంది. స్థానిక రైల్వే ఎస్సై జితేందర్‌ తెలిపిన వివరాల ప్రకారం నస్పూర్‌ మండలంలోని సింగరేణి కాలనీకి చెందిన త్రివేణి, సతీష్‌(30) భార్యాభర్తలు. శనివారం వారిద్దరి మధ్య గొడవ జరగడంతో సతీష్‌ మనస్తాపం చెంది అదేరోజు రాత్రి గుర్తు తెలియని రైలుకింద పడి మృతిచెందినట్లు పేర్కొన్నారు. మృతుడు ట్రిక్స్‌ కంపెనీలో ట్రాక్టర్‌ డ్రైవర్‌గా పనిచేస్తున్నాడని, అతనికి ఒక బాబు, పాప ఉన్నట్లు వివరించారు. అతడి తమ్ముడి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు జితేందర్‌ తెలిపారు.


సతీష్‌ (దాచిన చిత్రం)

ఆర్కే-5బీ గనిలో తప్పిన ప్రమాదం

శ్రీరాంపూర్‌ గ్రామీణం, న్యూస్‌టుడే: శ్రీరాంపూర్‌ ఏరియాలోని ఆర్కే-5బీ గనిలో శనివారం రాత్రి బదిలీలో త్రుటిలో ప్రమాదం తప్పింది. గని కార్మికులు తెలిపిన వివరాల ప్రకారం.. ఆర్కే-5బీ గనిలో శనివారం రాత్రి బదిలీలో 3సీమ్‌ 22 లెవల్‌ వద్ద మేర రమేష్‌ అనే యాక్టింగ్‌ ఎస్డీఎల్‌ ఆపరేటర్‌ విధులు నిర్వహిస్తున్నారు. ఆదివారం తెల్లవారుజామున సుమారు 4:30 గంటల ప్రాంతంలో రమేష్‌ తన ఎస్డీఎల్‌ బండిలో బొగ్గును నింపుకొని టబ్బుల్లో పోసేందుకు వెనక్కి వచ్చారు. అతడు వెనక్కి వస్తున్న క్రమంలో అక్కడే గని పైకప్పునకు అమర్చిన రూఫ్‌బోల్టు ఎస్డీఎల్‌ బండి కెనోపి(డ్రైవర్‌ కూర్చునే సీటు పైన ఉండేది)కి తట్టుకుంది. దీంతో రమేష్‌ తన మెడను, నడుంను వెనక్కి వచ్చి ప్రమాదం నుంచి చాకచక్యంగా తప్పించుకున్నాడు. లేకపోతే ప్రాణాపాయం జరిగేదని కార్మికులు పేర్కొన్నారు. రమేష్‌ పనిచేస్తున్న పని స్థలంలో తక్కువ ఎత్తు ఉండటం వల్లనే ప్రమాదం జరిగిందని వారు తెలిపారు. పని స్థలంలో తగినంత కార్మికులను ఏర్పాటుచేసి ఎత్తును పెంచితే ప్రమాదాలు తప్పుతాయని పేర్కొన్నారు.

తెలంగాణలో భాజపా అధికారంలోకి రావాలి

పార్టీ రాష్ట్ర కార్యదర్శి మంత్రి శ్రీనివాస్‌

మంచిర్యాల పట్టణం, న్యూస్‌టుడే: తెలంగాణ రాష్ట్రంలో వచ్చే ఎన్నికల్లో భారతీయ జనతా పార్టీ అధికారంలోకి వచ్చే విధంగా శక్తి కేంద్రాల ఇన్ఛార్జులు పని చేయాలని ఆ పార్టీ రాష్ట్ర కార్యదర్శి మంత్రి శ్రీనివాస్‌ అన్నారు. మంచిర్యాలలో ఆదివారం నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెడుతున్న సంక్షేమ పథకాలను క్షేత్రస్థాయి ప్రజలకు పార్టీ నాయకులు అవగాహన కల్పించాలన్నారు. ఒక్కో శక్తి కేంద్రం ఇన్ఛార్జీ బూత్‌ లెవల్‌లో ఉండే 30 కుటుంబాల సభ్యులకు ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందించేలా కృషి చేయలన్నారు. మరో ఎనిమిది నెలల్లో స్థానిక సంస్థల ఎన్నికలు, మరో 19 నెలల్లో అసెంబ్లీ, పార్లమెంట్‌ ఎన్నికలు వస్తారని తెలిపారు. ఆ ఎన్నికల సమయం నాటికి ప్రతి ఓటరుకు కేంద్రం ప్రభుత్వం ప్రవేశపెట్టి సంక్షేమ పథకాల గురించి అవగాహన కల్పించాలని ఆదేశించారు. మంచిర్యాల జిల్లా పార్టీ అధ్యక్షుడు మల్లారెడ్డి మాట్లాడుతూ ఉత్తర్‌ప్రదేశ్‌లో భారతీయ జనతా పార్టీ అధికారంలోకి వచ్చినట్టుగా త్వరలో తెలంగాణనూ వస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో భాజపా నాయకులు గోనె శ్యాంసుందర్‌రావు, రాజమౌళిగౌడ్‌, అశోక్‌వర్ధన్‌, మున్నారాజ్‌ తదితరులు పాల్గొన్నారు.


మంచిర్యాలలో నిర్వహించిన సమావేశంలో మాట్లాడుతున్న మంత్రి శ్రీనివాస్‌

బాధలు తీర్చి.. బతుకులు మార్చి



వాంకిడిలో ఏర్పాటు చేసిన దాల్‌మిల్ కేంద్రం ఇదే

- 'దాల్‌మిల్' ఏర్పాటుతో గిరిజన సంఘాలకు తోడ్పాటు
- రాష్ట్రంలోనే మొదటి సారిగా ఏర్పాటు
- ఆశ్రమ పాఠశాలలకు కందిపప్పు సరఫరా
- 2275 మంది మహిళా సంఘాల సభ్యులకు ప్రయోజనం

వాంకిడి, న్యూస్‌టుడే:

జిల్లాలోని గిరిజన మండలాల్లోని రైతులు పత్తి పంటతో పాటు, జొన్న, కంది పంటలను సాగు చేస్తుంటారు. వీరు పండించిన పంటలకు మార్కెట్ సౌకర్యం లేక దళారులకు విక్రయించాల్సిన పరిస్థితి. దీంతో గిరిజన రైతులు తూకంలోనూ, ధరలోనూ నష్టపోవాల్సిన పరిస్థితి. ఈ నేపథ్యంలో కంది, జొన్న వేసుకునే గిరిజన రైతులను ఆదుకోవాలన్న ఉద్దేశంతో 'వనబంధు కళ్యాణ యోజన' కింద, ఐటీడీఏ ఆధ్వర్యంలో మొదటి సారిగా జిల్లాలోని వాంకిడి, తిర్యాణి మండలాల్లో 'మినీ దాల్ మిల్'లను ఏర్పాటు చేశారు. వీటి ఏర్పాటుతో గిరిజన రైతులకు గిట్టుబాటు ధర లభిస్తుండగా దాల్‌మిల్ నిర్వహణతో వచ్చిన లాభాల్లో మహిళా ఉత్పత్తిదారు సంఘాలకు వాటా రూపేణా లాభం చేకూరనుంది. ఆయా మండలాల్లో ఏర్పాటు చేసిన దాల్‌మిల్‌లపై 'న్యూస్‌టుడే' ప్రత్యేక కథనం.

ఐటీడీఏ పీఓ ఆర్వీకర్ణన్ దాల్‌మిల్‌ల ఏర్పాటుకు ప్రత్యేక చొరవ చూపారు. ఈ ప్రాంత గిరిజనులకు దాల్‌మిల్ ఏర్పాటు చేస్తే బహుళ ప్రయోజనకరంగా మారనుందన్న తలంపుతో శ్రీకారం చుట్టారు. రాష్ట్రంలోనే మొదటి సారిగా కుమురం భీం జిల్లాను ఎన్నుకున్నారు. జిల్లాలోని వాంకిడి, తిర్యాణి మండల కేంద్రాల్లో ఒక్కో కేంద్రానికి గాను రూ.7.80 లక్షలు వెచ్చించి మినీ దాల్‌మిల్‌లను ఏర్పాటు చేశారు. వాంకిడిలో దాల్‌మిల్‌తో పాటు అదనంగా జొన్న పిండి, రవ్వ తయారు చేసేందుకు రూ.4.77 లక్షలతో యంత్రాలను ఏర్పాటు చేశారు. ఇదీ ప్రారంభించేందుకు సిద్ధంగా ఉంది. వాంకిడి మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన దాల్‌మిల్‌ను 2017 జనవరి 11న రాష్ట్ర భారీ నీటి పారుదల శాఖామాత్యులు తన్నీరు హరీష్‌రావు ప్రారంభించారు. ప్రారంభం సందర్భంగా దాల్‌మిల్‌ల ఏర్పాటుపై మంత్రి హరీష్‌రావు ఐటీడీఏ పీఓ కర్ణన్‌ను ప్రశంసించారు.



తయారైన పప్పు



కేంద్రంలో పప్పు తయారు చేస్తున్న సిబ్బంది

సత్ఫలితాలిస్తున్న దాల్‌మిల్ కేంద్రాలు

గత రబీ సీజన్‌లో మండలంలో ఉత్పత్తి దారుల సంఘాల్లో భాగస్వాములైన గిరిజనుల నుంచి కందులను కొనుగోలు చేశారు. వాంకిడి మండలంలో ఉత్పత్తిదారుల సంఘాల వాంకిడిలో మండలంలో 218 క్వింటాళ్లు, తిర్యాణిలో 282 క్వింటాళ్లు, కెరమెరిలో 151 క్వింటాళ్ల కందులను కొనుగోలు చేశారు. కెరమెరిలో దాల్‌మిల్ యంత్రాలు ఏర్పాటు చేయన్నటికీ ఏర్పాటు చేసిన ఉత్పత్తి దారు సంఘాల ఆధ్వర్యంలో కందులు కొనుగోలు చేశారు. వాంకిడి, తిర్యాణి దాల్‌మిల్ కేంద్రాల్లో కందిపప్పు ఉత్పత్తిని ప్రారంభించారు. మొదట్లో యంత్రాల వినియోగంలో అవగాహన లోపంతో జాప్యం జరిగింది. ఆ తర్వాత పని చేసే సిబ్బందికి అవగాహన రావటంతో కందిపప్పు ఉత్పత్తి ప్రారంభమైంది. వాంకిడిలో 127 క్వింటాళ్ల కందిపప్పు ఉత్పత్తి జరగగా మిగతా ఉత్పత్తి కొనసాగుతోంది. తిర్యాణిలోనూ 282 క్వింటాళ్ల పప్పు ఉత్పత్తి పూర్తయింది. కెరమెరి మండలంలో కొనుగోలు చేసిన కందులను వాంకిడి, తిర్యాణి దాల్ మిల్లులకు తరలించి కందిపప్పు ఉత్పత్తి చేపడుతున్నారు.

తయారైన పప్పు ఆశ్రమ పాఠశాలలకు విక్రయం

దాల్‌మిల్లుల్లో తయారైన కందిపప్పును గిరిజన సంక్షేమ ఆశ్రమ పాఠశాలలకు విక్రయించాలని ఐటీడీఏ నిర్ణయించింది. దీంతో ఆయా దాల్‌మిల్లు కేంద్రాల్లో తయారైన కంది పప్పును ఆశ్రమ పాఠశాలలకు తరలించేలా అధికారులు ఏర్పాట్లు చేశారు. ఇప్పటికే వాంకిడి దాల్‌మిల్లు కేంద్రం నుంచి 18 క్వింటాళ్ల పప్పును ఆశ్రమ పాఠశాలలకు విక్రయించారు. తిర్యాణి కేంద్రం నుంచి 51 క్వింటాళ్ల పప్పు ఆశ్రమ పాఠశాలలకు విక్రయించారు. కంది పప్పు ధర క్వింటాలుకు రూ.9000 నిర్ణయించారు. ఇలా విక్రయించగా వచ్చిన లాభాలు ఉత్పత్తి దారుల సంఘాలకు వాటా రూపేణా రానుంది.

గిట్టుబాటు ధరతో రైతుకు చేయూత

దాల్‌మిల్ ఏర్పాటుతో కంది పండించే గిరిజనుల రైతులకు వరంలా మారింది. విపణిలో ప్రైవేటు వ్యాపారులు కందులు క్వింటాలుకు రూ.3500ల వరకు చెల్లిస్తుండగా దాల్‌మిల్ కేంద్రంలో క్వింటాలకు రూ.5050 చెల్లించారు. మూడు మండలాల్లో మొదటి విడతగా 651 క్వింటాళ్ల కందులను కొనుగోలు చేశారు. దీంతో 239 మంది గిరిజన రైతులకు లాభం చేకూరింది. రైతుకు గిట్టుబాటు ధర లభించడంతో హర్షం వ్యక్తం అవుతోంది.

ఉత్పత్తిదారుల సంఘాల ఆధ్వర్యంలో దాల్‌మిల్‌ల నిర్వహణ

దాల్‌మిల్‌ల నిర్వహణ కోసం మండలాల వారీగా మహిళా స్వయం సంఘాల గ్రూపుల్లోని గిరిజన సంఘాల సభ్యులతో ఉత్పత్తిదారుల సంఘాలను ఏర్పాటు చేశారు. ఆయా సంఘాల్లోని పది మంది సభ్యులతో మండల ఉత్పత్తిదారుల సంఘం కార్యవర్గాన్ని ఏర్పాటు చేశారు. వీరికి దాల్‌మిల్‌ల నిర్వహణ బాధ్యతలను అప్పజెప్పారు. దాల్‌మిల్‌ల ఏర్పాటుకు ముందే ఆయా మండలాల్లోని గిరిజన రైతులకు ఉచితంగా కంది విత్తనాలను పంపిణీ చేశారు. ఉత్పత్తిదారు సంఘాలు దాల్‌మిల్‌లను నిర్వహించేందుకు, కందులు కొనుగోలు చేసేందుకు గాను అడ్వాన్సుగా మండలానికి రూ.7 లక్షలు మంజూరు చేసింది. వీటితో ఉత్పత్తిదారు సంఘాలు కందులు కొనుగోలు చేస్తున్నారు. దాల్‌మిల్‌లో పప్పు ఉత్పత్తి చేసి విక్రయించడం ద్వారా వచ్చిన లాభాలు ఉత్పత్తి దారుల సంఘంలోని ప్రతీ సభ్యురాలికి వాటా లభించనుంది. తద్వారా ఉత్పత్తి 2275 మంది మహిళా సభ్యులు లబ్ది పొందే అవకాశం ఉంది. దీంతో మహిళా ఉత్పత్తిదారుల సంఘాలు బలోపేతం కానున్నాయి.

దళారుల బెడద తప్పనుంది

అరుణ, ఉత్పత్తిదారు సంఘం అధ్యక్షురాలు, వాంకిడి



మార్కెట్ సౌకర్యం లేకపోవటంతో పండించిన కందులను దళారులకు విక్రయించాల్సిన పరిస్థితి. దీంతో ధరలోనూ, తూకాల్లో నష్టపోవాల్సి వచ్చేది. ప్రస్తుతం దాల్‌మిల్‌ల ఏర్పాటుతో దళారుల బెడద తప్పింది. రైతులకు గిట్టుబాటు ధర లభిస్తోంది. దాల్‌మిల్‌లను ఏర్పాటు చేసి మహిళా సంఘాల సభ్యులతో ఉత్పత్తిదారుల సంఘాలను ఏర్పాటు చేయడం ద్వారా గిరిజన మహిళా సభ్యులకు లాభం చేకూరనుంది.

మహిళా సంఘాలు బలోపేతం

మహేష్, ఐకేపీ, ఏపీఎం, వాంకిడి



ఉత్పత్తిదారు సంఘాల బలోపేతం, గిట్టుబాటు ధర లభించేందుకు ఐటీడీఏ ఆధ్వర్యంలో దాల్‌మిల్‌లను ఏర్పాటు చేశాం. ప్రస్తుతం 651 క్వింటాళ్ల కందులను కొనుగోలు చేశాం. వీటితో పప్పు ఉత్పత్తి ప్రక్రియ కొనసాగుతోంది. ఈ ఏడాది వచ్చే లాభాలను పరిగణలోకి తీసుకుని వచ్చే ఏడాది అధిక మొత్తంలో తీసుకునేందుకు ఏర్పాట్లు చేస్తాం. ప్రస్తుతం మిల్ ద్వారా నాణ్యత గలిగిన పప్పు ఉత్పత్తి అవుతోంది. తయారైన పప్పును ఆశ్రమ పాఠశాలలకు సరఫరా చేస్తున్నాం. వీటికి సంబంధించిన డబ్బులు రావాల్సి ఉంది. దాల్‌మిల్లుల ద్వారా వచ్చే లాభాలను ఉత్పత్తిదారుల సంఘాల సభ్యులకు వాటా రూపేణా అందించనున్నాం.

కాగజ్‌నగర్‌లో శాంతి ర్యాలీ



కాగజ్‌నగర్‌లో శాంతి ర్యాలీ

కాగజ్‌నగర్, న్యూస్‌టుడే: జాతీయ సమైక్యతా భావాన్ని మరింత పెంపొందించేందుకు ఇలాంటి కార్యక్రమాలు దోహదపడతాయని సిర్పూరు మాజీ ఎమ్మెల్యే కావేటి సమ్మయ్య అన్నారు. ఆదివారం ఆల్ ఇండియా జమియతే ఉల్మా కాగజ్‌నగర్ శాఖ శాంతి ర్యాలీ ప్రారంభోత్సవ సమావేశంలో ఆయన మాట్లాడారు. తెలంగాణ ప్రభుత్వం అన్ని వర్గాల అభ్యున్నతికి కృషి చేస్తోందన్నారు. జడ్పీ మాజీ ఛైర్మన్ సిడం గణపతి మాట్లాడుతూ అన్ని వర్గాల్లో ప్రేమ, మానవత్వం, మిత్రుత్వం, శాంతి సామరస్యం పెరుగుతుందన్నారు. ఇలాంటి కార్యక్రమాలకు కాంగ్రెస్ పార్టీ సంపూర్ణ మద్దతు ఉంటుందన్నారు. ఆల్ ఇండియా జమియతే ఉల్మా పట్టణ అధ్యక్షుడు మౌలానా మహ్మద్ మోసిన్ అలీ, కార్యదర్శి మౌలానా ముభీన్ మాట్లాడుతూ దేశవ్యాప్తంగా తమ సంఘం ఆధ్వర్యంలో శాంతి ర్యాలీలు నిర్వహిస్తున్నామన్నారు. ఈ ర్యాలీ స్థానిక రాజీవ్‌గాంధీ చౌరస్తా నుంచి ప్రారంభమై ప్రధాన వీధుల గుండా ఎన్టీఆర్ చౌరస్తా వరకు సాగింది. ఈ శాంతి ర్యాలీలో నియోజకవర్గ నాయకుడు రావిశ్రీనివాస్, రైల్ యాత్ర సేవా సమితి ప్రతినిధి సుభాష్‌జైన్, మహాజన సోషలిస్టు పార్టీ జాతీయ ఉపాధ్యక్షుడు రజీహైదర్, ఎంఐఎం పట్టణ అధ్యక్షుడు జాకీర్ కురేషి, కార్యదర్శి ముభీన్, వివిధ పార్టీలు, మతాల పెద్దలు అమర్‌సింగ్, రఘువీర్, వాహాబ్, సయ్యద్ హఫీజ్ గౌస్, చెప్యాల నర్సింగరావు, షబ్బీర్ అహ్మద్, నక్క ప్రభాకర్, దస్తగిర్ యాదవ్, మోయిన్, సుభాన్, ఆరీఫోద్దీన్, తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే కావేటి సమ్మయ్య

చందుగూడలో తీజ్ ఉత్సవాలు

కెరమెరి, న్యూస్‌టుడే : మండల కేంద్రంలోని చందుగూడలో ఆదివారం సాయంత్రం బంజారా యువతులు ఘనంగా తీజ్ ఉత్సవాలను నిర్వహించారు. రోజంతా ఉపవాసాలు ఉంటూ ఎంతో పవిత్రంగా పూజించే గోధుమ నారుకు నీళ్లు పోశారు. సంప్రదాయ పాటలు పాడుతూ చేసిన నృత్యాలు ఎంతోగానో ఆకట్టుకున్నాయి. కార్యక్రమంలో గ్రామపెద్ద చందునాయక్ గ్రామస్థులు పాల్గొన్నారు.



నీళ్లు తీసుకెళ్తున్న యువతులు

పోలీసుల విస్తృత తనిఖీలు

ఆసిఫాబాద్, న్యూస్‌టుడే : స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను పురస్కరించుకొని జిల్లాలో పోలీసులు విస్తృతంగా తనిఖీలు నిర్వహించారు. ముందస్తుగా జిల్లాలో రద్దీగా ఉండే ప్రాంతాలతో పాటు బస్టాండ్లు, రైల్వే స్టేషన్‌లలో బాంబ్ స్క్వాడ్ బృందాలతో తనిఖీలు నిర్వహించారు. బ్యాగులు, సూట్ కేసులను తనిఖీ చేశారు. మహారాష్ట్ర సరిహద్దు ప్రాంతాల్లోనూ ప్రత్యేక నిఘా ఏర్పాటు చేశారు. కొత్త వారు కనిపించినా, అనుమానం వచ్చిన వ్యక్తుల సమాచారం తెలిస్తే ప్రజలు వెంటనే పోలీసుల దృష్టికి తీసుకచ్చి సహకరించాలని కోరారు. స్వాతంత్ర్య వేడుకలు శాంతి యుతంగా స్వేచ్ఛాయుత వాతావరణంలో జరిగేలా పోలీసులు ప్రత్యేక దృష్టి సారించారు.



బస్టాండ్‌లో పోలీసుల తనిఖీలు

అక్రమంగా తరలిస్తున్న రాయితీ బియ్యం పట్టివేత

సిర్పూరు(టి), న్యూస్‌టుడే : కౌటాల మండలం నుంచి సిర్పూరు మండలం వెంకట్రావుపేట వంతెన మీదుగా మహారాష్ట్ర వైపు అక్రమంగా తరలుతున్న రాయితీ బియ్యాన్ని పట్టుకున్నట్లు మండల రెవెన్యూ ఆర్ఐ రామునాయక్ ఆదివారం తెలిపారు. ముందస్తు వచ్చిన సమాచారం మేరకు వాహనంలో అక్రమంగా తరలుతున్న 18 క్వింటాళ్ల రాయితీ బియ్యం వెంకట్రావుపేట్ సమీపంలో వాహనాల తనిఖీలో పట్టుకున్నట్లు తెలిపారు. వాహనం సీజ్ చేసి పోలీసులకు అప్పగించామన్నారు. బియ్యాన్ని పౌర సరఫరాల గోదాముకు తరలించి కేసు నమోదు చేసి విచారణ చేస్తున్నట్లు ఆర్ఐ రామునాయక్ పేర్కొన్నారు. ఈ దాడుల్లో వీఆర్వో రాంచందర్, సిబ్బంది పాల్గొన్నారు.

2017-2019 ADMISSIONS
M.Ed, M.P.Ed
B.P.Ed, D.P.Ed, T.T.C
Cell:9866818161

ఆసిఫాబాద్

నేడు కెరమెరికి ఎమ్మెల్సీ, ఎమ్మెల్యే రాక

కెరమెరి, న్యూస్‌టుడే : కెరమెరి మండలంలో సోమవారం ఎమ్మెల్సీ పురాణం సతీష్, ఎమ్మెల్యే కోవ లక్ష్మి పర్యటించనున్నట్లు జడ్పీటీసీ సభ్యుడు, తెరాస నేత అబ్దుల్ కలాం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా గిరిజనేతరులకు పహాణీల పంపిణీతో పాటు అభివృద్ధి పనులను ప్రారంభిస్తారన్నారు.

92 పింఛన్లు మంజూరు

వాంకిడి: మండలంలో వృద్ధాప్య పింఛన్ల కోసం దరఖాస్తు చేసుకున్న 92 మందికి పింఛన్లు మంజూరైనట్లు ఎంపీడీఓ అర్జున్‌పవార్ తెలిపారు. మంజూరైన లబ్ధిదారులు పింఛను పొందేందుకు తపాలా కార్యాలయ సిబ్బందిని సంప్రదించాలని సూచించారు. 65 ఏళ్లు నిండి ఇప్పటి వరకు పింఛను రాని వారు ఎంపీడీఓ కార్యాలయంలో దరఖాస్తు చేసుకోవాలన్నారు.

రెబ్బెనలో పట్టాదారు సర్వే

రెబ్బెన: రెబ్బెన మండలంలోని 12 గ్రామ పంచాయతీల పరిధిలోని రెవెన్యూ గ్రామాల్లో ఈ నెల 16 నుంచి ఇంటింటికి పట్టాదారు సర్వే నిర్వహిస్తున్నట్లు తహసీల్దార్ బండారి రమేష్‌గౌడ్ తెలిపారు. ముగ్గురు రెవెన్యూ కార్యదర్శులతో ఒక గ్రూపు ఏర్పడి గ్రామాల్లో పర్యటిస్తారన్నారు. కార్యదర్శులు ఇంటింటికి వెళ్లి పట్టాదారు భూముల వివరాలు నమోదు చేయడంతో పాటు తప్పులు సరి చేస్తారన్నారు. ఈ సర్వే కార్యక్రమం ఈ నెల 31 వరకు కొనసాగుతుందని, సర్వే కోసం వచ్చే వీఆర్వోలకు రైతులు సహకరించాలని కోరారు.



జెండాను అందజేస్తున్న జనహిత సేవా సమితి సభ్యుడు శేఖర్

ఉచితంగా జాతీయ జెండాల పంపిణీ

రెబ్బెన: రెబ్బెన మండలం గోలేటిలోని శ్రీశారద విద్యా మందిరంలో ఆదివారం జనహిత సేవా సమితి ఆధ్వర్యంలో స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకొని ఉచితంగా జాతీయ జెండాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా జనహిత సేవా సమితి ఆధ్యక్షుడు శేఖర్ మాట్లాడుతూ తమ సంస్థ ఆధ్వర్యంలో సామాజిక సేవా చేయాలనే దృక్పథంతో ఉచితంగా జెండాలు, ఉపాధ్యాయులకు, పిల్లలకు చిన్న జెండాలు పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. ఆసక్తి గల పాఠశాలల యాజమాన్యాలు సంప్రదిస్తే, ఉచితంగా ఇవ్వడానికి సిద్ధంగా ఉన్నట్లు చెప్పారు. శ్రీ శారద మందిరం కరస్పాండెంట్ లక్ష్మణ్‌చారి మాట్లాడుతూ సేవాభావంతో ఇలాంటి కార్యక్రమాలు చేపట్టం అభినందనీయమన్నారు. ఈ సందర్భంగా జనహిత సేవా సమితి సభ్యులను కృతజ్ఞతలు తెలిపారు.

ఏబీవీపీ ఆధ్వర్యంలో తెలంగాణ తల్లి విగ్రహానికి వినతి

రెబ్బెన: రెబ్బెన మండలం గోలేటిలో టీఎస్ పీఎస్సీ ఛైర్మన్, సభ్యుల జీతాల పెంపును నిరసిస్తూ ఆదివారం ఏబీవీపీ ఆధ్వర్యంలో నాయకులు తెలంగాణ తల్లి విగ్రహానికి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఏబీవీపీ రెబ్బెన శాఖ కన్వీనర్ జుమిడి అరుణ్‌కుమార్ మాట్లాడుతూ లక్ష ఉద్యోగాలు ఇస్తామని చెప్పిన ప్రభుత్వం, నిరుద్యోగులను విస్మరించి, టీఎస్ పీఎస్సీ ఛైర్మన్‌కు, సభ్యులకు రూ.లక్షల్లో జీతాలు పెంచడం ఎంత వరకు సమంజసమని ప్రశ్నించారు. అవినీతి ఆరోపణలు ఎదుర్కొంటున్న టీఎస్ పీఎస్సీ ఛైర్మన్ చక్రపాణిని వెంటనే తొలగించాలని డిమాండు చేశారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడితే ఉద్యోగాలు వస్తాయని ఎదురుచూసిన నిరుద్యోగులకు నిరాశే మిగిలిందన్నారు. ఎన్నికల సమయంలో లక్ష ఉద్యోగాలు కల్పిస్తామని చెప్పిన ముఖ్యమంత్రి కేసీఆర్ నిరుద్యోగులకు ఉద్యోగాలు కల్పించడంలో విఫలమయ్యాడని ఆరోపించారు. ఇప్పటికైనా ప్రభుత్వ శాఖలో ఖాళీగా ఉన్న పోస్టులను భర్తీ చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఏబీవీపీ నాయకులు నవీన్, రోహిత్, అజేష్ పాల్గొన్నారు.



తెలంగాణ తల్లి విగ్రహానికి వినతి పత్రం అందజేస్తున్న ఏబీవీపీ నాయకులు

అటు ఎండుతున్నాయి... ఇటు మునుగుతున్నాయి

వర్షాలు ముఖం చాటేయడంతో ఒక వైపు రైతులు నీటి కోసం ఆకాశానికేసి చూస్తుంటే.. మరో వైపు ప్రాజెక్టు ద్వారా వదిలిన నీళ్లు పంటలను ముంచెత్తుతున్నాయి. పూర్తిస్థాయిలో కాలువల నిర్మాణం పూర్తికాకపోవడంతో నీరు సమీప చేలల్లోకి చేరుతోంది. కుమురం భీం ప్రాజెక్టు నీరు కాలువల అస్తవ్యస్త నిర్మాణంతో రైతు కంట కన్నీరు పెట్టిస్తోంది. అధికారుల నిర్లక్ష్యంతో పంటలు మునిగిపోయే పరిస్థితి తలెత్తింది. ఈ నేపథ్యంలో ప్రాజెక్టు కాలువల తీరు రైతుల కష్టాలపై 'న్యూస్‌టుడే' కథనం.

- **కాలువలు అస్తవ్యస్తంగా మారి నీటిలో పంటలు**
- **షట్టర్లు లేక చేలల్లోకి...**
- **ఆందోళనలో రైతులు**

వాంకిడి, న్యూస్‌టుడే

రైతుకు సాగు నీటి సౌకర్యం కల్పించాలన్న ఉద్దేశంతో నిర్మించిన కుమురం భీం ప్రాజెక్టు రైతులకు ప్రయోజనం చేకూర్చాల్సింది పోయి నష్టాన్ని కలిగిస్తోంది. ప్రాజెక్టు ప్రధాన కాలువ వెంబడి అస్తవ్యస్తంగా కాలువల నిర్మాణం, అసంపూర్తి కాలువలు, నాసిరకం కాలువల నిర్మాణంతో నీరు వృథాగా చేలల్లోకి పారి పంటలు మునిగి పాడైపోతున్నాయి. ప్రాజెక్టును నిర్మించి పూర్తి స్థాయిలో కాలువ నిర్మాణ పనులు పూర్తి కాకుండానే ఆగమాగంగా ప్రాజెక్టును ప్రారంభించి నీటిని విడుదల చేసి అధికారులు చేతులు దులుపుకున్నారన్న ఆరోపణలున్నాయి. దీంతో కాలువల పక్కన గల చేలల్లోకి నీరు చేరి పంటలు పాడవుతుండడంతో రైతులు ఆందోళన చెందుతున్నారు.



★ ఈ చిత్రంలో కనిపిస్తున్నది ప్రధాన కాలువ వద్ద డిస్ట్రిబ్యూటరీ కాలువలకు నీరు మళ్లించేందుకు ఏర్పాటు చేసిన తూము. ఇక్కడ తూముకు అవసరమున్నప్పుడు నీటిని వదిలేలా అవసరం లేనప్పుడూ నీటిని ఆపేలా గేట్(షట్టర్‌ను)ను అమర్చాల్సి ఉంది. అమర్చకపోవటంతో ప్రధాన కాలువలోకి వచ్చిన నీరు డిస్ట్రిబ్యూటరీ కాలువ ద్వారా చేలల్లోకి 24 గంటలు పారుతూనే ఉంది. దీంతో పంటలు పాడైపోతున్నాయి.

అధ్వానంగా కాలువల నిర్మాణం..

ఆసిఫాబాద్ మండలంలోని అడ వద్ద కుమురం భీం ప్రాజెక్టును నిర్మించారు. దీని ఎడమ ప్రధాన కాలువ వాంకిడి మండలం నుంచి సిర్పూర్‌టి వరకు నీరందించేందుకు ప్రభుత్వం ప్రతిపాదనలు చేసింది. ప్రధాన కాలువ నిర్మాణం మండలంలోని 35 కిలోమీటర్లు పూర్తికాగా ఎక్కడా పూర్తిస్థాయిలో డిస్ట్రిబ్యూటరీ కాలువ నిర్మాణాలు పూర్తి కాలేదు. కొన్ని చోట్ల డిస్ట్రిబ్యూటరీ కాలువలకు షట్టర్‌లు అమర్చకపోవటంతో నీరు వృథాగా కాలువల ద్వారా చేలల్లోకి ప్రవహిస్తోంది. నిరంతరం నీరుతూ ఉండటంతో పొలాలన్నీ నీటమునుగుతున్నాయి. ఈ ఏడాది అడపాదడపా కురిసిన వర్షాలతో ప్రాజెక్టులోకి నీరు రావటంతో జులై 26న ఆసిఫాబాద్ ఎమ్మెల్యే కోవ లక్ష్మి ప్రాజెక్టు నీటిని విడుదల చేశారు. దీంతో కాలువల్లోకి నీరు రావడంతో ఖమాన స్టేజీ సమీపంలో డిస్ట్రిబ్యూటరీ కాలువ తెగిపోయి నీరు చేలల్లోకి చేరి పంటలు దెబ్బతిన్న విషయం విదితమే. కోమటిగూడ గ్రామానికి సమీపంలో పిల్ల కాలువకు గండి పడి వృథాగా నీరు చేలల్లోకి పారుతోంది. రోహిణిగూడ సమీపంలో ప్రధాన కాలువ నుంచి నీరు వెళ్లేందుకు తూమును ఏర్పాటు చేసి గేట్‌ను అమర్చక పోవటంతో నీరు వృథా పోతూ పత్తి పంట చేలను పాడు చేస్తుంది. దాదాపు 30 ఎకరాల పత్తి పంట దెబ్బతిని పోతుందని రోహిణిగూడ, కోమటిగూడ గ్రామాలకు చెందిన రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అధికారులు స్పందించి డిస్ట్రిబ్యూటరి కాలువలు ఏర్పాటు చేసిన చోట గేట్లను ఏర్పాటు చేసి పంటలు దెబ్బతినకుండా చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉంది.



★ ఈ చిత్రంలో కనిపిస్తున్న నీట మునిగిన పత్తి పంట మండలంలోని రోహిణిగూడ గ్రామశివారులోని గుర్నులె మెంగాజీది. ఇక్కడ ప్రధాన కాలువ నుంచి వచ్చే డిస్ట్రిబ్యూటరీ కాలువకు గేట్(షట్టర్) అమర్చకపోవటంతో ప్రధాన కాలువ నుంచి నీరు నేరుగా కాలువలు, అక్కడి నుంచి పూర్తి స్థాయిలో పిల్ల కాలువలు లేక చేలల్లోకి చేరుతోంది. దీంతో పంటలు నీట మునిగిపోతున్నాయి. ఇలా కొంత కాలం కొనసాగితే పూర్తిగా పంట దెబ్బతినే అవకాశం ఉంది.

పూర్తి స్థాయిలో కాలువల నిర్మాణం చేపట్టాలి

- మధుకర్, మాజీ సర్పంచి, ఖనర్‌గాం



అధికారులు ప్రాజెక్టు, ప్రధాన కాలువ నిర్మించారే తప్ప పంపిణీ చేసే కాలువల నిర్మాణ పూర్తి స్థాయిలో చేపట్టలేదు. ఎక్కడ చేలకు సక్రమంగా నీరు పారేలా చర్యలు తీసుకోలేదు. పూర్తి స్థాయిలో కాలువల నిర్మాణం చేపట్టకుండానే అధికారులు ప్రాజెక్టును ప్రారంభించారే తప్ప కాలువల నీరు ఎక్కడా ఉపయోగ పడడం లేదు. పూర్తి స్థాయిలో కాలువల నిర్మాణం చేపట్టాకే నీటిని వదిలితే రైతులకు లాభం చేకూరనుంది.

పంటలు దెబ్బతింటున్నాయి

- గుర్నులె మెంగాజీ, రైతు కోమటిగూడ



కాలువల నిర్మాణం అస్తవ్యస్తంగా ఉండటంతో నీరు పంట చేలల్లోకి చేరి పంటలు దెబ్బతింటున్నాయి. పెద్ద కాలువ నుంచి చిన్న కాలువను ఏర్పాటు చేశారే తప్ప అక్కడ గేటు(షట్టర్‌ను) అమర్చలేదు. దీంతో వేసిన పంట నీట మునిగి పచ్చబారి పోతోంది. మేము తాత్కాలికంగా తూమును మూసేలా ప్రయత్నించినా ఆగడం లేదు. అధికారులు స్పందించి పంటలు నష్టపోకుండా అధికారులు చర్యలు తీసుకోవాలి.

రక్తదానం చేసి.. ప్రాణదాతలుగా ఎదగాలి

ఆసిఫాబాద్ పట్టణం, న్యూస్‌టుడే : అత్యవసర సమయాల్లో రక్తదానం చేసి ప్రాణ దాతలుగా ఎదగాలని రక్తదాన శిబిరం నిర్వాహకుడు రాజశేఖర్ తెలిపారు. ఆదివారం స్థానిక ప్రభుత్వ ఆసుపత్రిలో తన స్నేహితుడు అబూద్ బిన్ మన్సూర్ జ్ఞాపకార్థం రక్తదాన శిబిరం ఏర్పాటు చేసి 50 యూనిట్లు రక్తం సేకరించి మంచిర్యాల రెడ్‌క్రాస్ సొసైటీకి అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీఎస్ఎఫ్ జవానుగా పని చేస్తున్న తన స్నేహితుడు అబూద్ రెండేళ్ల క్రితం బెల్లంపల్లి వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో గాయపడి సమయానికి రక్తం అందక మృతి చెందాడని ఆవేదన వ్యక్తం చేశారు. ఇలాంటి పరిస్థితి మరొకరికి కలుగకూడదనే ఉద్దేశంతో ఈ రోజు తమ బాల్య మిత్రులతో కలిసి రక్తదాన శిబిరం ఏర్పాటు చేసినట్లు తెలిపారు. కార్యక్రమంలో రెడ్‌క్రాస్ సొసైటీ వైద్యుడు విష్ణుమూర్తి, సిబ్బంది, నిర్వాహకులు, బాల్య మిత్రులు వెంకటేశ్వర్లు, శేఖర్, రఫీక్, రవి, తుకారం, షారూక్, నాగరాజు, శేన్న తదితరులు పాల్గొన్నారు.



ఆసుపత్రిలో రక్తదానం చేస్తున్న యువత

బురద రోడ్డుతో అవస్థలు

ఆసిఫాబాద్ పట్టణం: ఆసిఫాబాద్ నుంచి గొడవెల్లికి వెళ్లే రహదారి బురదమయంగా మారడంతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నట్లు స్థానికులు పురుషోత్తం, మల్లేష్, బాలేష్, శంకర్, శేఖర్ ఆవేదన వ్యక్తం చేశారు. ఈ రోడ్డులో ట్రాక్టర్లు ఇసుక కోసం తరచూ రాకపోకలు సాగిస్తుండటంతో చిన్నపాటి వర్షానికే రహదారి బురదమయంగా మారుతోంది. దీనికి తోడు రహదారికి ఇరువైపుల మురుగు కాలువల వ్యవస్థ లేకపోవడంతో వర్షం నీరు రోడ్డుపైనే నిల్వ ఉండి గుంతలు ఏర్పడుతున్నాయని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. దీంతో రాత్రిపూట పాదచారులు తీవ్ర అవస్థలు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గొడవెల్లి రహదారికి మరమ్మతులు చేపట్టి స్థానికుల సమస్యలు పరిష్కరించాలని కోరుతున్నారు.



బురదమయంగా మారిన గొడవెల్లి రహదారి

ఈనాడు దినపత్రిక మరియు తెలుగువెలుగు, బాలభారతం, అన్నదాత మాస పత్రికలు
కావలసినవారు సంప్రదించవలసిన ఫోన్ నెంబర్లు
80085 52977
ప్రతిరోజూ ఉదయం 10గం॥ నుండి సాయంత్రం 6 గం॥ వరకు
ఈనాడు టోల్‌ఫ్రీకు ఉచితంగా ఫోన్ చేయండి
1800-425-8888
ప్రతిరోజు ఉదయం 9 గం. నుండి సాయంత్రం 5.30 గం. వరకు

ఆసిఫాబాద్

శుభాకాంక్షలు
మీ బంధువులు, మిత్రులు, శ్రేయోభిలాషులకు
పిల్లల పుట్టినరోజు, వివాహ వార్షికోత్సవం,
స్వదేశీ, విదేశీయానం, నూతన గృహప్రవేశం, షష్టిపూర్తి
సందర్భంగా ఈనాడు దినపత్రికలో శుభాకాంక్షలు తెలియజేయాలనుకుంటున్నారా?
అతితక్కువ ధరలో ప్రకటనల కోసం ఈనాడు ఏజెంటును
సంప్రదించండి లేదా వివరాల కోసం ఈ నెంబరుకు ఫోన్ చేయండి
CELL: 96523 33116, 80087 61425

రెవెన్యూ గ్రామసభలను సద్వినియోగం చేసుకోవాలి

తిర్యాణి, న్యూస్‌టుడే : తిర్యాణి మండలంలో ఈ నెల 17 నుంచి ఆవాస గ్రామాల్లో రెవెన్యూ గ్రామసభలు నిర్వహించనున్నట్లు తహసీల్దార్ అమృతసాగర్ తెలిపారు. ఆయా ఆవాస గ్రామాల్లో రైతులకు చెందిన దస్త్రాల్లో తప్పులు, ఇంటి పేర్లు, గ్రామం పేర్లు విస్తీర్ణంలో తప్పులు ఉంటే ఫిర్యాదు చేసుకోవచ్చని, రైతులు సద్వినియోగం చేసుకోవాలని ఆయన పేర్కొన్నారు.

ప్రభుత్వం డీఎస్సీ ప్రకటించాలి

ఆసిఫాబాద్ పట్టణం, న్యూస్‌టుడే : రాష్ట్ర ప్రభుత్వం వెంటనే డీఎస్సీని ప్రకటించాలని డీఎస్సీ అభ్యర్థుల జిల్లా అధ్యక్షుడు సురేష్ డిమాండు చేశారు. ఆదివారం స్థానిక ఎస్టీయూ భవనంలో ఏర్పాటు చేసిన మండలస్థాయి డీఎస్సీ అభ్యర్థుల సమావేశంలో పాల్గొని మాట్లాడారు. ముఖ్యంగా ఈ సమావేశంలో భవిష్యత్తు కార్యాచరణపై చర్చించినట్లు తెలిపారు. అనంతరం ఆసిఫాబాద్ మండల డీఎస్సీ అభ్యర్థుల కమిటీని ఏర్పాటు చేశారు. అధ్యక్షుడిగా వైరాగడే వినోద్, ప్రధాన కార్యదర్శిగా పెండోరే అరుణ్ ఏకగ్రీవంగా ఎంపికయ్యారు. ఈ సమావేశంలో డీఎస్సీ అభ్యర్థుల సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి తిరుపతి, మండల నాయకులు పాల్గొన్నారు.



శివ్‌నారా పూనగూడ రహదారి పక్కన వృథాగా వదిలేసిన మొక్కలు

మొక్కలకు దిక్కు లేదు..!

గాదిగూడ (నార్నూర్), న్యూస్‌టుడే : రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన హరితహారం కార్యక్రమంపై ప్రభుత్వాధికారుల నిర్లక్ష్యాన్ని గాదిగూడ మండలంలోని శివ్‌నారా పూనగూడ రహదారి పక్కన పారేసిన మొక్కలు ఎత్తి చూపుతున్నాయి. మూడో విడత హరిత హారాన్ని విజయవంతం చేయాలని వివిధ శాఖల అధికారులు పకడ్బందీగా కార్యక్రమాన్ని చేపట్టాలని సదస్సులు, సమావేశాలు, కళాజాతల ద్వారా ప్రచారాలు చేపట్టినప్పటికీ క్షేత్ర స్థాయిలో అమల్లోకి రావట్లేదు. పర్యావరణం, వాతావరణం, ప్రాణవాయువు, ఆదాయాన్ని ఇచ్చే మొక్కలనే సంబంధిత శాఖల వారు నిర్లక్ష్యంగా పారేశారు. ఇప్పటికైనా అధికారులు మొక్కలను నాటి సంరక్షించేలా చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

పాముకాటుతో గిరిజన యువకుడి మృతి

గాదిగూడ(నార్నూర్), న్యూస్‌టుడే : గాదిగూడ మండలంలోని కోలామా గ్రామ పంచాయతీ పరిధిలోని గౌరి గ్రామానికి చెందిన జుగ్నక్ జుగాదిరావు(25) అనే గిరిజన యువకుడు పాముకాటుతో హైదరాబాద్‌లోని గాంధీ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందినట్లు గ్రామస్థులు తెలిపారు. వారు తెలిపిన వివరాల ప్రకారం.. జుగదిరావు గత శుక్రవారం ఉదయం పొలం పనులకు వెళ్లారు. వ్యవసాయ పనులు చేస్తుండగా పాము కాటువేసింది. విషయం తెలిసిన కుటుంబ సభ్యులు వెంటనే చికిత్స నిమిత్తం ఆదిలాబాద్ రిమ్స్‌కు తరలించి చికిత్సలు చేయించారు. అక్కడ ప్రథమ చికిత్స చేసిన అనంతరం వైద్యాధికారులు శుక్రవారం సాయంత్రం హైదారాబాద్‌లోని గాంధీ ఆసుపత్రికి తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ జుగదిరావు ఆదివారం మధ్యాహ్నం మృత్యువాత పడ్డారనీ వారు పేర్కొన్నారు. గిరిజన యువ రైతు జుగదిరావు కుటుంబాన్ని ప్రభుత్వం ఆర్థికంగా ఆదుకోవాలని తుడుందెబ్బ జిల్లా నాయకుడు మేస్రం శేఖర్ డిమాండు చేశారు.

రూబెల్లా టీకాల కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి

జైనూరు, న్యూస్‌టుడే : రూబెల్లా, మీజిల్స్ వ్యాధుల నిర్మూలనకు ప్రభుత్వం ఈ నెల 17 నుంచి ప్రతిష్ఠాత్మకంగా నిర్వహించతలపెట్టిన టీకాల కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని వైద్యాధికారి శ్రీనివాస్ పేర్కొన్నారు. ఆదివారం ఆయన జైనూరులో విలేకరులతో మాట్లాడారు. తొమ్మిది నెలల నుంచి 15 ఏళ్లలోపు పిల్లలందరికీ టీకాలు వేయించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. మండలంలోని ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, అంగన్‌వాడీ కార్యకర్తలు, ఏఎన్ఎంలు, ఆశకార్యకర్తలు, ఆర్ఎంపీలు కార్యక్రమంలో పాల్గొవాలని కోరారు. టీకాల వినియోగం, నిర్వహణపై గ్రామాల్లో ముమ్మరంగా ప్రచారం నిర్వహించి అవగాహన కల్పించాలని కోరారు.





తిర్యాణి రేంజి కార్యాలయంలో అధికారులు స్వాధీనం చేసుకున్న కారు, ఆటోలు; చెట్ల కిందే వాహనాలు

తుప్పు పడుతున్నాయ్..!

తిర్యాణి, న్యూస్‌టుడే : కలపను అక్రమంగా రవాణా చేస్తూ పట్టుపడిన వాహనాలు తిర్యాణి రేంజీ కార్యాలయం ఆవరణలో ఉంచారు. పట్టుకుని సంవత్సరాలు గడుస్తుండటంతో ఇందులో చాలా వాహనాలు తుప్పుపట్టి పోతున్నాయి. పట్టుకున్న వాహనాల విలువైన విడి పరికరాలు దొంగతనానికి గురవుతున్నాయి. ఈ వాహనాలను అధికారులు సకాలంలో వేలం వేస్తే మంచి స్థితిలో వాహనాలకు అధిక ధరలు పలకడంతో ప్రభుత్వానికి ఆదాయం ఎక్కువగా వచ్చే అవకాశముంది. కాని ఈ విషయంలో అటవీ శాఖాధికారులు ఎప్పటికప్పుడు వచ్చి విధులు నిర్వహించి బదిలీ అయిపోతున్నారే తప్ప పట్టుకున్న వాహనాల గురించి కనీస శ్రద్ధ చూపడం లేదనే విమర్శలున్నాయి. ఈ విషయంలో జిల్లా అటవీ శాఖ అధికారులు స్పందించి వెంటనే పట్టుకున్న వాహనాలను వేలం వేసి తగిన ఆదాయం ప్రభుత్వానికి వచ్చేలా చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

పెర్సపేన్‌కు ఘనంగా నోవంగ్ పూజలు

సిర్పూర్(యు), న్యూస్‌టుడే : మండలంలోని సిర్పూర్‌కార్ ఆత్రం వంశీయులు పెర్సపేన్‌కు నోవంగ్(నవధాన్య) పూజలు ఘనంగా చేశారు. తాము పండించిన పంటలు పెర్సపేన్‌కు నవధాన్య పూజలు చేసిన తరువాతనే పండించిన పంటలను ఆరగిస్తామని ఆత్రం వంశీయులు తెలిపారు. తరతరాలుగా వస్తున్న సంప్రదాయాన్ని తాము కొనసాగిస్తూ తమ తరువాతి తరాలకు అంధించాలనే సదాశయంతో సంప్రదాయాలను గౌరవిస్తూ కొనసాగిస్తున్నట్లు తెలిపారు. ఆదివారం తమ ఆరాధ్యకుల దైవం పెర్సపేన్‌కు నోవంగ్ పూజలు చేసి పండించిన పంటలను ఇంటికి తీసుకు వస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఆత్రం వంశీయులు లింబారావు, ఆనంద్‌రావు, బొజ్జిరావు, శ్రీరావు, తెలంగ్‌రావు, జ్యోతిరామ్, బల్వంత్‌రావు, జల్లు పటేల్, నెహ్రూ తదితరులు ఉన్నారు.



పూజలు చేస్తున్న ఆత్రం వంశీయులు

16 నుంచి రెవెన్యూ సదస్సులు

జైనూరు, న్యూస్‌టుడే : రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన 'భూ ప్రక్షాళన' కార్యక్రమంలో భాగంగా మండలంలో ఏళ్లుగా సాగు చేస్తున్న భూముల సవరణలకు ఈ నెల 16 నుంచి డిసెంబరు నెలాఖరు వరకు రెవెన్యూ సదస్సులు నిర్వహిస్తున్నట్లు తహసీల్దార్ శంకర్‌గౌడు పేర్కొన్నారు. మండలంలో రెవెన్యూ గ్రామాల వారీగా నిర్వహించనున్న సదస్సుల వివరాలను ఆదివారం వెల్లడించారు. ఈ నెల 16 నుంచి 18 వరకు మార్లవాయిలో, 19 నుంచి 23 వరకు శివనూర్, 24 నుంచి 28 వరకు దుబ్బగూడ, 29 నుంచి 31 వరకు లేండిగూడ, సెప్టెంబర్ 1 నుంచి 8వ తేది వరకు దబోలి, 9 నుంచి 12 వరకు జామ్ని, 13 నుంచి 15 వరకు పొలాస, 16 నుంచి 19 వరకు రాశిమెట్ట, 20 నుంచి 22 వరకు భూసిమెట్ట, 23 నుంచి 26 వరకు అడ్డెసార, అక్టోబర్ 3 నుంచి 5 వరకు పవుర్‌గూడ, 6 నుంచి 10 వరకు జైనూరులో ఒక రెవెన్యూ బృందం ఇంటింటికీ వెళ్లి సర్వే నిర్వహించనుంది. రెండో రెవెన్యూ బృందం ఆగస్టు 16 నుంచి 22 వరకు ఉషేగాం, 23 నుంచి 29 వరకు జంగాం, 30 నుంచి సెప్టెంబర్ 5వ తేదీ వరకు ఆశపల్లి, సెప్టెంబర్ 6 నుంచి 12 వరకు జండగూడ, 13 నుంచి 18 వరకు పట్నాపూర్, 19 నుంచి 23 వరకు గూడమామడ రెవెన్యూ గ్రామాల్లో సవరణలపై పకడ్బందీగా సర్వే కొనసాగుతుందని వివరించారు. మండలంలోని వివిధ గ్రామాల్లో తరతరాలుగా సాగు చేస్తున్న భూములకు సంబంధించిన పట్టా పాసు పుస్తకాలలో యజమాని పేరులో, సర్వే నంబరు, ఇంటిపేరు ఇతరాత్ర తప్పిదాలు ఉంటే 1-బీలో పహాణీ రాదని వాటిని సరి చేసుకోవాలని సూచించారు. దీంతో పాటు విరాసత్తు, భూములు క్రయవిక్రయాలకు సంబంధించిన పట్టా మార్పిడి చేసుకోవాలన్నారు. రెవెన్యూ సదస్సులకు రైతులు అందుబాటులో ఉండి సర్వేకు పూర్తి సహకారం అందించాలని కోరారు. రెవెన్యూ కార్యాలయం చుట్టూ తిరగకుండా ప్రభుత్వం భూముల పునఃసర్వేకు ఉపక్రమించిందని ఈ అవకాశాన్ని రైతులు సద్వినియోగించాలని కోరారు.



వాహనాలు తనిఖీ చేస్తున్న ఏఎస్ఐ జాదవ్ రాంధన్

వాహన చోదకులు నిబంధనలు అతిక్రమిస్తే చర్యలు

జైనూరు, న్యూస్‌టుడే : వాహన చోదకులు నిబంధనలు అతిక్రమిస్తే చర్యలు తప్పవని ఏఎస్ఐ జాదవ్ రాంధన్ అన్నారు. ఆదివారం మండల కేంద్రంలో వాహనాలను తనిఖీ చేశారు. ఉభయ జిల్లాల నుంచి రాకపోకలు కొనసాగించే వాహనాలను ముమ్మరంగా తనిఖీ చేసి వాహన ధ్రువీకరణ పత్రాలు, లైసెన్స్, ఆర్సీ పుస్తకం, ఇన్సూరెన్స్ పత్రాలను పరిశీలించారు. పరిమితికి మించి ప్రయాణికులను తరలించే వాహనదారులపై జరిమానా విధించారు. నిషేధ గుట్కా, అక్రమ సరకు రవాణా జరుగుతుందన్న ఆరోపణల నేపథ్యంలో వాహనాలను క్షుణంగా తనిఖీలు చేశారు. మద్యం తాగి వాహనాలు నడిపితే కఠిన చర్యలు తప్పవని వాహన చోదకులను హెచ్చరించారు. ద్విచక్ర వాహనదారులు శిరస్త్రాణం ధరించాలని సూచించారు.

భీమారంలో కృష్ణాష్టమి వేడుకలు

తిర్యాణి, న్యూస్‌టుడే : మండల కేంద్రంలోని భీమారం హనుమాన్ మందిరంలో రెండు రోజులు నిర్వహించే కృష్ణాష్టమి వేడుకలు ఆదివారం ప్రారంభమయ్యాయి. ఈ సందర్భంగా ఎక్కాహం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా భజన పాటలు పాడారు. సోమవారం ఆలయ కమిటీ ఆధ్వర్యంలో గోపాల కాల్వలు నిర్వహించనున్నట్లు, జైపూర్ మండలానికి చెందిన కళాకారులతో శ్రీకృష్ణుడు, రాధ, గోపికల వేషధారణలో గోపాల కాల్వలు నిర్వహించనున్నట్ల ఆనంతరం అన్నదానం కార్యక్రమం నిర్వహించనున్నట్లు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

15న ఉట్టికొట్టే కార్యక్రమం జయప్రదం చేయాలి

ఆసిఫాబాద్, న్యూస్‌టుడే : కృష్ణాష్టమిని పురస్కరించుకొని ఈ నెల 15న సాయంత్రం 4 గంటలకు స్థానిక వాసవి కన్యకా పరమేశ్వరి ఆలయంలో వాసవిక్లబ్ ఆధ్వర్యంలో నిర్వహించే ఉట్టికొట్టే కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని క్లబ్ అధ్యక్ష, కార్యదర్శులు ముక్త విలాస్, కొడిప్యాక రవీందర్ పేర్కొన్నారు. 8 సంవత్సరాల లోపు చిన్నారులై, వివిధ వేషధారణల్లో వచ్చిన వారికే కార్యక్రమంలో పాల్గొనే అవకాశం ఉంటుందన్నారు. తల్లిదండ్రులు విషయాన్ని గమనించి తమ పిల్లలను తీసుకు వచ్చి వేడుకలను జయప్రదం చేయాలని కోరారు.

వెల్లివిరిసిన మతసామరస్యం..!

ఉట్నూరులో భారీ శాంతి ర్యాలీ

ఉట్నూరు, న్యూస్‌టుడే : మతపరమైన విద్వేషాలు, స్వార్థపూరిత రాజకీయాలు, అసహనాన్ని వ్యతిరేకిస్తూ.. కులమత, వర్గాలకు అతీతంగా కలిసిమెలిసి భిన్నత్వంలో ఏకత్వాన్ని చాటాలనే నినాదంతో ఆదివారం ఉట్నూరులో జమియతే ఉల్మాయేహింద్ ఆధ్వర్యంలో భారీ శాంతి ర్యాలీని నిర్వహించారు. పాతబస్టాండ్ నుంచి అంబేడ్కర్ చౌక్ వరకు ఈ ర్యాలీ కొనసాగింది. ఈ ర్యాలీలో హిందూ, ముస్లిం, క్రైస్తవులు, దళితులు, గిరిజనులు, వివిధ సంఘాల నాయకులు పాల్గొని మతసామరస్యతను చాటారు. జమియతే ఉల్మాహింద్ కన్వీనర్ మౌలానా కలీం మాట్లాడుతూ ప్రజాస్వామ్య, లౌకికవాద స్ఫూర్తి కలిగిన మనదేశంలో అసహనం, భావప్రకటన స్వేచ్ఛ సంక్షోభంలో పడిందని పేర్కొన్నారు. పౌర సమాజంలో నెలకొన్న అభద్రతను తొలగించేందుకు కులమతాల మధ్య ఐక్యతను చాటి దేశం ఔనత్యాన్ని చాటి చెప్పాల్సిన అవసరం ఉందన్నారు. హిందూమత పెద్ద శికారి శ్రీనివాస్ మాట్లాడుతూ కలమత భేదం లేకుండా అంతా సోదరభావంతో మెలగాల్సిన అవసరం ఉందన్నారు. ఒకరి పండగలు, శుభ కార్యక్రమాలలో ఒకరు కలిసిమెలసి ఉత్సాహంగా జరుపుకోవడంతో విభేదాలు తొలిగి ఐక్యత విరాజిల్లుతుందన్నారు. ఈ ర్యాలీలో జమియతే ఉల్మాయేహింద్ అధ్యక్షుడు షేక్ ఉస్సేన్, కన్వీనర్లు మౌలానా రిజ్వాన్, మౌలానా ముఖీమ్, కార్యవర్గ సభ్యులు అబుసుఫియాన్, హాఫీజ్ మోయిన్, శేఖ్‌మాలిక్, శేఖ్ ఖయ్యుం, నసీరొద్దీన్, మౌలానా మోఖీమ్, సలీముద్దీన్, ముబీన్, ఎక్బాల్, అన్సార్, నిసార్, ఇల్యాజ్, హాజీ, జవ్వాద్, జాహెద్, సర్పంచి బొంత ఆశారెడ్డి, హిందూ మతపెద్దలు రంగాగంగాధర్, నాగన్న, ఉస్కేముల్ల దేవిదాస్, ధరణి రాజేష్, రాథోడ్ జనార్దన్, ఆదివాసీ, గిరిజన, దళిత సంఘాల నాయకులు భరత్‌చౌహాన్, సిడాం శంభు, పంద్రజైవంత్‌రావు, ఆత్రం భుజంగ్‌రావు, దావుల రమేశ్, దాసండ్ల ప్రభాకర్, బిరుదుల లాజర్, గెడం మారుతి, భీమా తదితరులు పాల్గొన్నారు.



ఉట్నూరులో శాంతి ర్యాలీ

EENADU CLASSIFIEDS

PERSONAL CLASSIFIEDS

BIRTHDAY GREETINGS



BUSINESS SERVICES

BUSINESS OFFER

ప్లాస్టిక్ పరిశ్రమ - మెషిన్లు అమ్మకం. ఇంటివద్దనే సరుకు తయారీ, ముడిసరుకు ఇచ్చి తయారైనది కొంటాం. నెలకు 20 వేలు పైగా ఆదాయం. 5 సం॥ బై బ్యాక్ అగ్రిమెంట్. RJ ఎం॥ప్రై॥, ✆ 82978 55908.

ప్లాస్టిక్ హైడ్రాలిక్ & ఇంజక్షన్ మౌల్డింగ్ మెషిన్లు, నెలకు అత్యధిక ఆదాయం సంపాదించండి. ముడిసరుకు ఇచ్చి తయారైన సరుకు కొంటాం. సత్యదేవ ప్లాస్టిక్స్, ✆ 77994 19487.

తక్కువ పెట్టుబడితో ఇంట్లో ప్లాస్టిక్ వస్తువులు (మూతలు) చేయండి. తయారైనవి మేమే కొంటాం, అగ్రిమెంట్ కలదు. Govt. రిజిస్ట్రేషన్. సాయి విగ్నేష్ ఏజెన్సీస్, సెల్: 99593 98108 (నో ఛార్జెస్).

థర్మాకోల్ & పేపర్ ప్లేట్స్, టీ కప్స్, అగరబత్తి తయారుచేయు మెషిన్లు & రా మెటీరియల్ కలవు. నె॥ 20 వేలు పైగా ఆ॥, బై బ్యాక్ అగ్రిమెంట్. సై్క ఇంజినీరింగ్ కం॥, ఉప్పల్, HYD. ✆ 81063 70234.

HEALTH CARE

మెగా ఉచిత చర్మ వైద్య శిబిరం
On 15th August 2017
Dr. T.SRIDHAR
MBBS, DDVL
చర్మవ్యాధి నిపుణులు
విజేత నర్సింగ్ హోం
బెల్లంపల్లి చౌరస్తా, మంచిర్యాల
Cell: 88010 52931
98490 01714, 98660 50712
వచ్చిన వారికి రూ॥ 500/- విలువ గల హెల్త్ కూపన్ ఇవ్వబడును.
షరతులు వర్తిస్తాయి.

REAL ESTATE

HOUSE FOR SALE

16 లక్షలకే B.B.నగర్ దగ్గరలో గేటెడ్ కమ్యూనిటిలో 2BHK ఇంట్లో A/C, T.V ఫుల్ ఫర్నిష్డ్, విత్‌బ్యాంక్‌లోన్ మరియు EMI తో ఓపెన్ ప్లాట్స్ కలవు. Ph: 9059959696.

JOBS

Wanted Teachers To Teach From I to VIIth Class E/M English & Social, Spoken is must work at MNCL & LXPT. Cell: 83098 47683.

Wanted: Office Assistant Male, Age: 30, B.Com./MS Office, Supervisor, Male Age 35. SRI Ceramics, IB TANDUR. Cell: 96523 09199, sriceramics@gmail.com

హోటల్ నందు **టిఫిన్‌మాస్టర్,** సౌత్‌ఇండియన్ దోసామాస్టర్ మరియు అసిస్టెంట్స్ అనుభవం కల్గినవారు వెంటనే కావలెను. ఆకర్షణీయమైన జీతం. ✆ 917782 2472, 88866 88442, 45.

మీ జిల్లాలోని కంపెనీలో జాబ్ చేయుటకు సూ॥వైజర్స్, టీంలీడర్స్, కం॥ఆపరేటర్స్, సె॥గార్డ్స్, రిసెప్షనిస్టు, టెలికాలర్స్ కావలెను. జీ: 13,300+ OT, రూం+మీల్స్ ఫ్రీ. ✆ 70368 32127.

శ్రీ సంధ్యా రెస్టారెంట్ & బార్ మంచిర్యాలలో పనిచేయుటకు లేడీ కంప్యూటర్ ఆపరేటర్ కావలెను. ఫోటోషాపులో అనుభవం కల్గిన వారికి ప్రాధాన్యత మరియు సూపర్‌వైజర్లు కావలెను. 98662 88844.

శ్రీజ చిట్‌ఫండ్ ప్రై॥లి॥లో బ్రాంచి మేనేజర్స్ కావలెను. చిట్స్‌లో 3 సం॥ అనుభవం కలవారికి ప్రాధాన్యత. మంచి వేతనం ఇవ్వబడును. సంప్ర॥ ✆: 8466998095, 8466998253.

హాస్పిటల్‌లో పనిచేయుటకు కాంపౌండర్స్ మరియు ఫార్మాసిస్ట్ కావలెను. మంచిర్యాల సంప్రదించండి. 94400 15950.

Hyd, హైటెక్‌సిటి 5 స్టార్ హోటల్‌లో పనిచేయుటకు యువకులు కావలెను. జీతం: 7 నుంచి 9 వేలు + భోజనం + రూం ఫ్రీ. ✆ 9618949412/ 8096648884

ఫీజులేదు Hyd లో ప్రముఖ MNC కంపెనీలకై హెల్పర్స్, ప్యాకింగ్‌బాయ్స్, సూ॥వైజర్స్ కా॥ జీ: 13-18 వేలు రూం + భోజనం ఫ్రీ. ESI + PF చదువు లేకున్నా జాబ్, ✆ 7330250599.

జగిత్యాల జిల్లా మెట్‌పల్లిలో గల విజ్‌డమ్ హైస్కూల్‌లో పని చేయుటకు Male & Female Wardens మరియు High School Telugu టీచర్ కావలెను. సంప్రదించండి. 08725-235561, 94405 25432.

నిర్మల్ పరిసర ప్రాంతంలో సిగరెట్ సేల్స్‌మెన్‌గా పనిచేయుటకు ఉత్సాహవంతులు సంప్ర॥ జీతం: 10000/- ఆపైన సంపాదన. శ్రీ మారుతి ఏజెన్సీస్, నిర్మల్. ✆: 9949724347, 8309652950.

Hydలోని ప్రముఖ లి॥కం॥లకై హెల్పర్స్, ప్యాకర్స్, క్యాటరింగ్ బాయ్స్ అర్జెంటుగా కా॥ జీ: 13-18 వేలు. రూం+మీల్స్ ఫ్రీ. చదువు లేకున్నా జాబ్ సంప్ర: 9515871636

MARKETING / SALES

హైద్రాబాద్ మసాల కంపెనీ కొరకు FMCG లో అనుభవం గల సేల్స్ ఎగ్జిక్యూటివ్స్ ఆదిలాబాద్ జిల్లా కొరకు కావలెను., సాలరీ+ TA+DA+ ఇన్‌సెంటివ్స్ ఇవ్వబడును. ఆసక్తి గల వారు సంప్ర॥ kitchenstarmasalas03 @gmail.com ✆ 095056 45640 / 073306 47673

ఆదిలాబాద్ & పరిసర ప్రాంతాలలో సిగరెట్ సేల్స్‌మెన్‌గా పనిచేయుటకు ఉత్సాహవంతులు కావలెను. కనీస జీతం నెలకు 10,000/-. ★ ఆ పైన సంపాదన సంప్ర. డబ్లు. డి. ✆: 9949455550, సూపర్‌వైజర్: 9849885118.

TOURS & TRAVELS

Singapore & Malaysia @ 49,999/- Dubai & Abudabi @ 49,999/- Bangkok, Pattaya & Phuket @ 39,999/- Kakani Holidays P.Ltd., ✆ 97016 95555.

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతి స్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తాపత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్ప, ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలుచేసే ప్రకటనకర్తను బ్లాక్- లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

Book Your
5 Lines Classified
Advertisement for
B & W
Rs. 175/- Only
Colour
Rs. 205/- Only
GST 5% Applicable in Classifieds on any day
For further details
Contact:
Adilabad:
99590 97634
99496 14363
80084 99968
80085 13430

"మా పాప పుట్టిన రోజు - మరపురాని పండుగరోజు"
మీ చిన్నారి పుట్టినరోజు ప్రకటనను ఈనాడులో ఇవ్వండి
ఈనాడు
B/W ప్రకటన కేవలం రూ. 500 మాత్రమే
ఈనాడులో కలర్ ప్రకటన
రూ. 700 మాత్రమే
TIMINGS: 10AM to 6 PM
GST 5% Applicable
99590 97634, 99496 14363
80084 99968, 80085 13430

జన్మదిన శుభాకాంక్షలు


హరిత ప్రేమికులు.. ఈ మాస్టార్లు

- ఇల్లే ఓ నందన వనం
- పూదోటలు ఇంటి ఆవరణలు

ఆసిఫాబాద్ అర్బన్, న్యూస్‌టుడే :

పచ్చని చెట్లే ప్రకృతికి అందం.. మానవాళికి ప్రాణప్రదం..బహుళ ప్రయోజనాలు కలిగించే మొక్కలతో ఇంటిని ఓ నందన వనంలా తీర్చిదిద్ద వచ్చు.. ఆధ్యాత్మిక, ఔషధ, ఫల, పుష్ప, హరిత శోభతో మొక్కలు ఇంటి వాతావరణాన్ని ఆహ్లాదంగా మార్చేస్తాయనడంలో సందేహం లేదు. తమ ఇంటి ఆవరణలోని కొద్దిపాటి స్థలంలోనే లెక్కకు మిక్కిలి మొక్కల్ని పెంచుతూ ఆదర్శంగా నిలుస్తున్నారు ఈ హరిత ప్రేమికులు. చెట్టు ప్రాధాన్యం విస్మరించి అడవులను నాశనం చేసుకొంటున్న తరుణంలో పర్యావరణ పరిరక్షకులు, ప్రభుత్వాలు హరితహార కార్యక్రమాల్ని ఉద్యమంలా చేపడుతున్న విషయం తెలిసిందే. మొక్కల ప్రాధాన్యం గుర్తెరిగి తమ గృహాన్నే హరిత వనంగా తీర్చిదిద్దుతున్న గురువులపై 'న్యూస్‌టుడే' స్ఫూర్తిదాయక కథనం.

ఇంటి ఆవరణే ఉద్యానవనం

ఐటీడీఏ విశ్రాంత ఉపాధ్యాయుడు గుర్రాల వెంకటేశ్వర్లు జిల్లా కేంద్రంలోని జంగంవాడలో రెండేళ్ల క్రితమే ఇంటిని కొనుక్కొని అందులో నివాసముంటున్నారు. తాను పని చేసిన పాఠశాలల ఆవరణను మొక్కల పెంపకంతో అందంగా తీర్చిదిద్ది అధికారులతో అభినందనలు పొందిన ఈ ఉపాధ్యాయుడు పదవీ విరమణ పొందిన అనంతరం సొంత ఇంటిని హరితశోభితంగా తీర్చిదిద్దే పనిలో నిమగ్నమయ్యారు. ఇంటి ఆవరణలో ఉన్న సుమారు గుంటన్నర భూమిలో మొక్కజొన్న, చిక్కుడు, వేరుశనగ, కూరగాయల పంటలతో పాటు 28 రకాల పూలు, పండ్లు, ఆహ్లాదాన్ని కలిగించే క్రోటాన్ లాంటి మొక్కల్ని 70 వరకు పెంచుతున్నారు. వీటిలో పచ్చపూలు, చేమంతి, గులాబీ, మల్లె, బతి, గన్నేరు, చక్రమల్లె, వేయివరహాలు, గుల్‌మొహర్, పారిజాతం, కనకాంబరాలు తదితర పూల మొక్కలు, బాదం, దానిమ్మ, నిమ్మ, ఉసిరి, సీతాఫల్, మామిడి, ఖర్జూర పండ్లమొక్కలు, టేకు, వేప, అశోక, కానుగ చెట్లు, తులసి, కలబంద, ఎర్రచందనం లాంటి సుగంధ మొక్కల్ని, ఇతర ఆహ్లాదం గొలిపే క్రోటాన్ లాంటి మొక్కల్ని పెంచుతున్నారు. నిత్యం ఉదయం తనతోపాటు తన సతీమణి హరిప్రియ కూడా తోట పని చేస్తారని ఆయన తెలిపారు. తమ ఇంట్లో పూసిన పూలు, కాసిన కాయలు, పండ్లు తెలిసిన వారికి ఉచితంగా ఇస్తున్నట్లు తెలిపారు. మొక్కలతో ప్రశాంతమైన వాతావరణం, స్వచ్ఛమైన గాలి, ఆహ్లాదం లభిస్తోందని తెలిపారు. ఎటువెళ్లినా కొత్తగా ఏదైన మొక్క కనిపిస్తేచాలు దాన్ని తీసుకొచ్చి ఇంటివద్ద నాటడమే నా అలవాటని చెప్పారు.


స్వస్తిక్ పూలను కోస్తున్న లక్ష్మయ్య


మొక్కల సంరక్షణ పనుల్లో వెంకటేశ్వర్లు దంపతులు

గోడ వెంటే 24 రకాల పూల మొక్కలు

మొక్కల పెంపకంపై అభిరుచి ఉంటే దాని కోసం ప్రత్యేక స్థలమేమి అవసరం లేదు. కుండీలు, ఇంటి గోడ వెంట వదిలిన అడుగున్నర స్థలంలో ఏకంగా 24 రకాల పూలమొక్కలతో పాటు తులసి, ఉసిరిక, పత్రి లాంటి ఆధ్యాత్మిక సంబంధ మొక్కలు, సుగంధ, పండ్లు, కూరగాయల మొక్కలు పెంచుతూ ఇంటిని పూదోటగా మార్చారు జిల్లా కేంద్రంలోని పైకాజీనగర్‌కు చెందిన ప్రభుత్వ ఉపాధ్యాయుడు తాటికొండ లక్ష్మయ్య. చుట్టూ విరబూసిన పూలతో ఆ ఇంటి వాతావరణం ఆహ్లాదాన్ని పంచుతోంది. రెండేళ్లుగా ఆయన ఇంటిముందు కుండీల్లో పెంచుతున్న రెండు తులసీ మొక్కలు పది అడుగుల ఎత్తు వరకు పెరిగి చూపరులను ఆకట్టుకుంటున్నాయి. స్వస్తిక్, పసుపుపూలు, గొట్టం, గులాబి, కనకాంబరాలు, లిల్లీ, మల్లె, చంద్రం, డిసెంబర్, మందారం, నీలి, సన్నజాజి, చందనం రంగు, మన్మథ బాణాలు, ఎర్రలిల్లీ రకాల్లో వివిధ రంగుల్లోని పూమొక్కలు పదుల సంఖ్యలో ఉన్నాయి. ఎక్కడికి వెళ్లినా మొక్కల్ని పరిశీలించడం కొత్తగా కనిపిస్తే తీసుకువచ్చి ఇంటి ఆవరణలో నాటడం ఆయన అలవాటుగా మార్చుకున్నారు. నిత్యం ఉదయం, సాయంత్రం మొక్కల సంరక్షణ పనిలో ఉంటానని తెలిపారు. తన ఇంటిలోనే 51 రకాల పూల మొక్కలుండాలని లక్ష్యంగా పెట్టుకున్నట్లు ఆయన చెప్పారు. ఇంటికి అందం, ఆరోగ్యం, ఆధ్యాత్మికం మొక్కేనని సూచిస్తున్నారు. దేవుని పూజకు 21 రకాల పూలు కావాలంటే తాము వేరే చోటికి వెళ్లాల్సిన పని లేదని లక్ష్మయ్య సతీమణి ప్రభుత్వ ఉపాధ్యాయురాలు శోభ వివరించారు. ఇంటిలోనే అన్ని రకాలు లభిస్తున్నాయంటున్నారు.


సాహితీ కార్యక్రమంలో ఓ కవికి సత్కారం చేస్తూ మొక్కను అందజేస్తున్న వెంకటేశ్వర్లు, హరిప్రియ దంపతులు

ఈ చిత్రంలో సాహితీ కార్యక్రమంలో కవికి సత్కారం చేస్తూ మొక్కను అందజేస్తున్న వ్యక్తి విశ్రాంత ఉపాధ్యాయులు గుర్రాల వెంకటేశ్వర్లు, ఆయన సతీమణి ఎంపీటీసీ సభ్యురాలు హరిప్రియ. తమ ఇంటిలో సాహితీ కార్యక్రమాన్ని ఏర్పాటు చేసి కవులకు, ప్రముఖులందరికీ ఇలా మొక్కలి అందజేసి స్ఫూర్తిని చాటారు. హరితహార కార్యక్రమానికి ఊతమిస్తూ ఇంటింటా మొక్కలు నాటించే కార్యక్రమాన్ని వీరు ఉద్యమంగా చేపట్టారు. అంతేకాదు రాఖీ పౌర్ణమి సందర్భంగా సోదరికి మొక్కను కానుకగా ఇచ్చి హరితప్రేమను ప్రకటించారు.

ముగిసిన రాష్ట్రస్థాయి క్రీడాపోటీలు

మంచిర్యాల గ్రామీణం, న్యూస్‌టుడే: విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లో రాణించాలని మంచిర్యాల శాసనసభ్యుడు నడిపెల్లి దివాకర్ రావు పేర్కొన్నారు. హాజీపూర్ మండలం చొక్కారాంనగర్‌లోని శ్రీవిద్యారణ్య ఆవాస విద్యాలయంలో రెండు రోజులపాటు నిర్వహించిన రాష్ట్రస్థాయి క్రీడాపోటీల ముగింపు కార్యక్రమం ఆదివారం జరిగింది. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఆయన మాట్లాడుతూ రాష్ట్రస్థాయిలో సరస్వతీ విద్యాపీఠాల్లో క్రీడలను ప్రోత్సహించి అనేక మంది విద్యార్థులను ప్రోత్సహించడం అభినందనీయమన్నారు. విద్యార్థుల్లో వికాసం కోసం క్రీడలు ఎంతగానో తోడ్పడుతాయన్నారు. క్రీడలతో విద్యార్థులు శారీరకంగా, మానసికంగా ధృఢంగా ఉంటారన్నారు. అనంతరం విజేతలకు ఆయన చేతుల మీదుగా బహుమతులను అందజేశారు. కాగా ఈ పోటీల్లో రాష్ట్రంలోని 31 జిల్లాల నుంచి 470 మంది క్రీడాకారులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో శ్రీసరస్వతి విద్యాపీఠం ప్రాంత శైక్షణిక్ ప్రముఖ్ కృష్ణమాచార్యులు, జిల్లా కార్యకారిణి సభ్యులు మహేష్, సునీత, బిక్షపతి, కరీంనగర్ విభాగ్ ప్రముఖ్ రవిందర్, గ్రామ సర్పంచి అంకం కృష్ణమూర్తి, ఉపసర్పంచి సునీల్‌రావు, ఎంపీటీసీ సభ్యురాలు బొడ్డు శైలజ, శంకర్, ఉపాధ్యాయులు, క్రీడాకారులు పాల్గొన్నారు.

రాష్ట్ర క్రీడల్లో విజేతలు వీరే...

హాజీపూర్ మండలం రాంపూర్‌లోని శ్రీవిద్యారణ్య ఆవాస విద్యాలయంలో నిర్వహించిన రాష్ట్రస్థాయి ఖేల్‌కూద్ పోటీల్లో విజేతలు వివరాలిలా ఉన్నాయి.. కబడ్డీలో శారద దామం (హైదరాబాద్) ప్రథమ స్థానం సాధించగా, ఖోఖోలో భైంసా ప్రథమ, శారదదామం ద్వితీయ స్థానాలు సాధించాయి. షాట్‌పుట్, డిస్కస్‌త్రో బాలికల విభాగంలో ఈశ్వరీ (కూకట్‌పల్లి) ప్రథమ, ద్వితీయ (జమ్మికుంట) స్థానాలు సాధించారు. 600 మీ. పరుగు పందెంలో నారాయణపేటకు చెందిన కె. సునీత (ప్రథమ), జమ్మికుంటకు చెందిన పి. నవ్య (ద్వితీయ)స్థానాలు సాధించారు. 400మీ. పరుగు పందెంలో భైంసాకు చెందిన వి. అశ్వని (ప్రథమ), నారాయణపేటకు చెందిన కె. అఖిల (ద్వితీయ) స్థానాలు సాధించారు. వంద మీటర్ల పరుగు పందెంలో ఇందూరుకు చెందిన డబ్ల్యూ. అశ్వని (ప్రథమ), భాగ్యనగర్‌కు చెందిన ఎం. సావిత్రి (ద్వితీయ) స్థానాలు సాధించారు. బాలుర విభాగంలో జగిత్యాల జట్టు (ప్రథమ), నారాయణపేట జట్టు (ద్వితీయ) స్థానాలు సాధించాయి. ఖోఖోలో మంచిర్యాల (ప్రథమ), కోటకొండ (ద్వితీయ) స్థానాలు సాధించాయి. డిస్కస్‌త్రో విభాగంలో కూకట్‌పల్లికి చెందిన నర్సింహా (ప్రథమ), నారాయణపేటకు చెందిన సంజీవ్ (ద్వితీయ) స్థానాలు సాధించారు. వ్యక్తిగత పోటీల్లో రాష్ట్రంలోని ఆయా పాఠశాలలకు చెందిన క్రీడాకారులు విజేతలుగా నిలిచారు.

స్టార్‌-30 మెరిసె..

(మొదటిపేజీ తరువాయి)
అనురాగ్‌ జయంతి ఆ పురస్కారాన్ని అందుకొన్నారు.

కొత్త ఆలోచన ఏమిటంటే..

గిరిజన సంక్షేమ గురుకుల, ఆశ్రమ పాఠశాలల్లో చదివే విద్యార్థుల్లో ప్రతిభ కలిగిన విద్యార్థులను కూడా అందరితోపాటు విద్యార్థులని పిలవకుండా వారికి ప్రత్యేకంగా గుర్తింపునిచ్చి ప్రోత్సహించాలని ఐటీడీఏ ఇన్‌ఛార్జి పీఓ కర్ణన్‌ నిర్ణయించారు. అందులోభాగంగా గిరిజన విద్య సంస్థలలో ఇంటర్‌ చదువుతున్న విద్యార్థులలో ఎంపీసీ నుంచి 30, బైపీసీ గ్రూపు నుంచి 30 మంది చొప్పున గిరిజన విద్యార్థులను గుర్తించి వారికి 'స్టార్‌-30'గా నామకరణం చేశారు. 2015, సెప్టెంబరు-30న ఉట్నూరు కేంద్రంగా ఈ కార్యక్రమాన్ని ప్రారంభించారు. స్టార్‌-30 విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ చూపడంతోపాటు వారికి పోటీపరీక్షలకు సంబంధించి ప్రత్యేక శిక్షణ కల్పించేందుకు చర్యలు చేపట్టారు.

సత్ఫలితాలిస్తోంది..

గురుకులం సీనియర్‌ అధ్యాపకులైన డాక్టర్‌ శ్రీనివాస స్వామిని స్టార్‌-30 కార్యక్రమానికి సమన్వయకర్తగా నియమించి ఆయన పర్యవేక్షణలో నిష్ణాతులైన అధ్యాపకులతో స్టార్‌-30 విద్యార్థులకు ఎంసెట్‌, ఐఐటీతోపాటు ఇతర కోర్సులకు సంబంధించిన ప్రత్యేక శిక్షణ కల్పించారు. శిక్షణ కాలంలో విద్యార్థులకు ఉచిత భోజనం, నివాస వసతితోపాటు అవసరమైన స్టడీమెటీరియల్‌ను ఐటీడీఏ ద్వారా అందజేశారు. కార్యక్రమం నిరాటంకంగా జరిగేలా అప్పటి సహాయ పాలనాధికారి అనురాగ్‌ జయంతి పర్యవేక్షణలో కోర్సును నిర్వహించారు. కావల్సిన సలహాలు, సూచనలు అందించి ప్రోత్సహించారు. ఈ శిక్షణ కారణంగా 2015-16 సంవత్సరంలో ఇద్దరు గిరిజన విద్యార్థులు ఐఐటీకి, ఇద్దరు జేఎన్‌టీయూలో ఇంజినీరింగ్‌కు, ఒకరు నీట్‌కు ఎంపికయ్యారు. 2016-17లో శిక్షణ తీసుకున్న వారిలో ఒకరు ఐఐటీలో, ఇద్దరు నీట్‌, 12 మంది జేఎన్‌టీయూలో వీరితోపాటు ముగ్గురు జేఈఈ మెయిన్స్‌లో అర్హత సాధించడం విశేషం. పశుసంవర్ధక, వ్యవసాయ కోర్సుల్లో పలువురు విద్యార్థులకు సీటును పొందారు. విద్యార్థులకు ఇస్తున్న శిక్షణను ప్రస్తుత జిల్లా పాలనాధికారి బుద్ధ ప్రకాష్‌ ఎం.జ్యోతి సందర్శించి విద్యార్థుల్లో చైతన్యాన్ని రగిలించారు.

సమష్టి కృషిఫలితం..

- ఆర్వీ కర్ణన్‌, మంచిర్యాల పాలనాధికారి, ఐటీడీఏ ఇన్‌ఛార్జి పీఓ

స్టార్‌-30 కార్యక్రమానికి తెలంగాణ ఎక్సలెన్స్‌ అవార్డుకు ఎంపిక చేయడం హర్షణీయం. కోర్సు డైరెక్టర్‌ శ్రీనివాసస్వామితోపాటు అధ్యాపకులు విద్యార్థులను వెన్నుతట్టి ప్రోత్సహిస్తున్నారు. గిరిజన విద్యార్థులు బాగానే స్పందిస్తున్నారు. మరింత కష్టపడి విద్యార్థులకు మరింత ప్రోత్సాహం అందించాల్సిన అవసరముంది. పురస్కారం రావడం ఏ ఒక్కరి కృషి కాదు సమష్టి కృషిఫలితమే.

గిరిజన విద్యార్థుల స్పందన బాగుంది

- అనురాగ్‌ జయంతి, సహాయ పాలనాధికారి

ప్రతిభావంతులను వెలుగులోకి తీసుకొచ్చేందుకు కొత్త ఆలోచనతో కూడిన స్టార్‌-30 కార్యక్రమానికి గిరిజన విద్యార్థుల నుంచి స్పందన బాగుంది. కోర్సు డైరెక్టర్‌తోపాటు అధ్యాపకులు చాలా ఇష్టపడి విద్యార్థులకు చదువు చెబుతున్నారు. ఆదిలాబాద్‌ పాలనాధికారి బుద్ధప్రకాష్‌ ఎం.జ్యోతితోపాటు ఐటీడీఏ పీఓ కర్ణన్‌ ఈ కోర్సుపై ప్రత్యేక శ్రద్ధ చూపుతున్నారు. సమష్టికృషితో పాటు వారి నిరంతర పర్యవేక్షణలో సాగుతున్న కార్యక్రమానికి ప్రభుత్వం గుర్తించి ఎక్సలెన్స్‌ పురస్కారం ప్రకటించడం చాలా సంతోషంగా ఉంది.


స్టార్‌-30 విద్యార్థికి చెక్కును అందజేస్తున్న సహాయ పాలనాధికారి అనురాగ్‌ జయంతి (పాత చిత్రం)

కరవు కాటు.. జీఎస్టీ పోటు

(మొదటిపేజీ తరువాయి) పెరిగాయి. వీటితో పాటు స్ప్రేయర్ల ధరలు సైతం పెరిగాయి.

అన్నదాతలపై పెనుభారం -ఎస్‌.బండు, వాంకిడి



బిందు, తుంపర సేద్య పరికరాలతో పాటు, రాయితీపై అందించే వ్యవసాయ పరికరాలను 18 శాతం పన్ను పరిధిలోకి తేవడం వల్ల అన్నదాతలపై పెనుభారం పడుతుంది. ఇంతకు ముందు అందించే రాయితీ పోను రైతులే మరింత పైకం కట్టాల్సి రావడం వల్ల ఉన్న కాస్తిన్ని నీళ్లను సైతం ఎండుతున్న పంటలకు అందించే అవకాశం లేకుండా పోతుంది. ప్రభుత్వం అన్నదాతలకు అండగా ఉండేలా వ్యవసాయ పరికరాలను పన్నుల నుంచి మినహాయించాలి.

ఇబ్బందిగా మారింది -అండె శంకర్‌, కిరిడి



రెండు ఎకరాల్లో సాగవుతున్న కాసింత పంట వర్షాభావ పరిస్థితుల్లో ఎండిపోతోంది. అందుబాటులో ఉన్న జల వనరులను పొదుపుగా వినియోగిద్దామని తుంపర సేద్య పరికరాల కోసం దరఖాస్తు చేసుకున్నాను. జీఎస్టీ కారణంగా పెరిగిన ధరలతో రాయితీ పోనూ తిరిగి మరో మూడు వేలు చెల్లించాలని కోరడంతో డబ్బులెలా సమకూర్చుకోవాలో తెలియడం లేదు.

సాగు పరికరాల ధరలు తగ్గవచ్చు..

మెహర్‌ బాషా, జిల్లా ఉద్యానవనశాఖ అధికారి

సూక్ష్మ సేద్య పరికరాల ధరలు తగ్గించడానికి ప్రభుత్వం ప్రయత్నం చేస్తుంది. వర్షాభావ పరిస్థితులు ఎదుర్కొంటున్న ప్రస్తుత తరుణంలో అన్నదాతల సాగు వ్యయాన్ని తగ్గించాల్సిన అవసరం ఉంది. ప్రభుత్వం నిర్ణయం మేరకే నిర్దేశించిన ధరలకు బిందు సేద్య, సూక్ష్మ సేద్య పరికరాలను కర్షకులకు అందిస్తాం.

రాష్ట్ర ప్రభుత్వ దిష్టిబొమ్మ దహనం

మంచిర్యాల పట్టణం, న్యూస్‌టుడే: టీఎస్‌పీఎస్సీ ద్వారా ఉద్యోగులను భర్తీ చేయకుండా టీఎస్‌పీఎస్సీ ఉద్యోగులకు వేతనాలు పెంచినందుకు నిరసనగా మంచిర్యాలలోని అంబేడ్కర్‌ చౌరస్తాలో ఆదివారం ఏబీవీపీ నాయకులు రాష్ట్ర ప్రభుత్వ దిష్టి బొమ్మను దహనం చేశారు. ఈ సందర్భంగా ఏబీవీపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు బొగె రాజేందర్‌ మాట్లాడుతూ డీఎస్సీని వెంటనే నిర్వహించాలని డిమాండ్‌ చేశారు. ఇంటికో ఉద్యోగం ఇస్తామన్న కేసీఆర్‌ వెంటనే అమలు చేయలన్నారు. ఈ కార్యక్రమంలో ఏబీవీపీ నాయకులు చేరాల వంశీ, రవితేజ, వంశీ, కిరణ్‌, సిద్ధు, సాయికృష్ణ, కుమార్‌, సాయి తదితరులు పాల్గొన్నారు.


దిష్టిబొమ్మను దహనం చేస్తున్న ఏబీవీపీ నాయకులు

నిరుద్యోగులకు ఉపాధి శిక్షణ

కాసిపేట గ్రామీణం : స్టేట్‌ బ్యాంక్‌ ఆఫ్‌ ఇండియా గ్రామీణ స్వయం ఉపాధి శిక్షణ సంస్థ ఉట్నూర్‌ వారి ఆధ్వర్యంలో ఈ నెల 21 నుంచి నిరుద్యోగులకు పలు విభాగాల్లో ఉపాధి శిక్షణ ఇవ్వనున్నట్లు ఆ సంస్థ అధికారి మల్లయ్య తెలిపారు. బ్యూటీపార్లర్‌, కుట్టుమిషన్‌, జ్యూట్‌బ్యాగ్‌ మేకింగ్‌, ఏసీ రిఫ్రిజిరేషన్‌, ఎలక్ట్రికల్‌ హౌస్‌ వైరింగ్‌, చరవాణి మరమ్మతులు వంటి విభాగాల్లో ఉచిత శిక్షణ ఇవ్వనున్నట్లు తెలిపారు. ఆసక్తి గల నిరుద్యోగ యువకులు 21 వరకు ఉట్నూర్‌లోని కొమరం భీం కాంప్లెక్స్‌లోని కార్యాలయం వద్ద దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. ఆధార్‌, రేషన్‌ ధ్రువీకరణ పత్రాలు తీసుకురావాలని, 18-45 ఏళ్లలోపు వారు అర్హులని తెలిపారు. వివరాలకు చరవాణి సంఖ్య 99494 12159ను సంప్రదించాలని సూచించారు.

హైకోర్టు న్యాయవాది కుటుంబానికి పరామర్శ

జన్నారం, న్యూస్‌టుడే: మండలంలోని తిమ్మాపూర్‌కు చెందిన హైకోర్టు న్యాయవాది రాజేష్‌ నెహత కుటుంబాన్ని ఆదివారం సాయంత్రం మంచిర్యాల అడ్వకేట్‌ అసోసియేషన్‌ సభ్యులు పరామర్శించారు. రాజేష్‌ నెహత తండ్రి నాగయ్య మూడు రోజుల కిందట మరణించారు. ఆయన కుటుంబాన్ని అడ్వకేట్‌ అసోసియేషన్‌ కౌన్సిలర్‌ భూమేశ్‌, శంకర్‌, సురక్షన్‌ తదితరులు పరామర్శించారు.


రాజేష్‌ నెహతను పరామర్శిస్తున్న న్యాయవాదులు

దూరవిద్య డిగ్రీ అర్హత ప్రవేశ పరీక్షకు దరఖాస్తు చేసుకోవాలి

దండేపల్లి, న్యూస్‌టుడే: కాకతీయ విశ్వవిద్యాలయం పరిధిలోని డిగ్రీ దూరవిద్య (ఎస్డీఎల్సీఈ) ప్రథమ సంవత్సరంలో ప్రవేశానికి నిర్వహించే అర్హత ప్రవేశ పరీక్ష రాయడానికి ఈనెల 30లోగా దరఖాస్తు చేసుకోవాలని దండేపల్లి జూనియర్‌ కళాశాల ప్రిన్సిపల్‌ మదార్‌గౌడ్‌, ఎస్డీఎల్సీఈ సహాయ సమన్వయకర్త స్వామి తెలిపారు. అర్హత పరీక్ష రాసేవారు 30.06.2017 నాటికి 18 సంవత్సరాలు నిండి ఉండాలని, ఇందుకు అవసరమైన ధ్రువీకరణ పత్రాలు జతచేసి దండేపల్లి జూనియర్‌ కళాశాలలో దరఖాస్తులు చేసుకోవాలని కోరారు. అర్హత పరీక్ష సెప్టెంబరు 10న ఉంటుందని వివరించారు.

తోడ్పాటు అందించే వారికే మద్దతు ఇవ్వాలి

ఎదులాపురం, న్యూస్‌టుడే: ఎస్సీ వర్గీకరణ పేరుతో కొందరు దళితలను విడగొట్టడానికి ప్రయత్నం చేస్తున్నారని, దీన్ని అడ్డుకోవాల్సిన అవసరముందని మాల సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు మెట్టు ప్రహ్లాద్‌ అన్నారు. పట్టణంలోని యాదవ సంఘ భవనంలో ఆదివారం సంఘం సర్వసభ్య సమావేశం జరిగింది. సమావేశంలో జిల్లా కార్యవర్గంతోపాటు మండలాల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు పాల్గొన్నారు. మాలల సంక్షేమానికి తోడ్పాటునందించే రాజకీయ పార్టీలకే భవిష్యత్తులో మద్దతు తెలపాలని ఆ సమావేశంలో ఏకగ్రీవంగా తీర్మానించారు. సమావేశంలో జిల్లా ప్రధాన కార్యదర్శి సూరం భగవాండ్లు, సభ్యులు బేర దేవన్న, మేకల మల్లన్న, కొప్పుల రమేష్‌, ఎస్‌.అశోక్‌, పి.ఊషన్న, పోచన్న, ఏ.భూమన్న, ఏ.దేవన్న, ఎస్వీ ప్రసాద్‌, సురేందర్‌, శశికాంత్‌, నర్సయ్య పాల్గొన్నారు.

సీసీసీలో హ్యాండ్‌బాల్‌ జిల్లా జట్టు ఎంపిక పోటీలు

సీసీసీ(శ్రీరాంపూర్‌ గ్రామీణం), న్యూస్‌టుడే: హ్యాండ్‌బాల్‌ అసోసియేషన్‌ ఆధ్వర్యంలో సీసీసీలోని మార్టిన్‌ గ్రామర్‌ స్కూల్‌ మైదానంలో ఆదివారం బాలబాలికల జిల్లా జట్ల ఎంపిక పోటీలు జరిగాయి. ఈ జిల్లా జట్ల ఎంపిక పోటీలను మార్టిన్‌ గ్రామర్‌ స్కూల్‌ ప్రధానోపాధ్యాయురాలు సబీహా సుల్తానా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ జిల్లా జట్టుకు ఎంపికైన క్రీడాకారులు సెప్టెంబర్‌ 21 నుంచి 23 వరకు హన్మకొండలోని జెఎన్‌ఎస్‌ మైదానంలో జరిగే రాష్ట్రస్థాయి పోటీల్లో పాల్గొంటారని తెలిపారు. ఈ కార్యక్రమంలో సాధన స్పోర్ట్స్‌ క్లబ్‌ కార్యదర్శి పెంచాల శ్రీధర్‌, వెంకటేష్‌, అరవింద్‌, రామలింగు, వ్యాయామ ఉపాధ్యాయులు విఠల్‌, విష్ణు, రాజు, చిన్నక్క, సాధన స్పోర్ట్స్‌ క్లబ్‌ సభ్యులు పాల్గొన్నారు.

2 రోజులు.. 200 మరుగుదొడ్లు

(మొదటిపేజీ తరువాయి) రూ.12 వేలు బిల్లు ఖాతాలో జమవుతుంది.

బిల్లుల చెల్లింపులో జాప్యం...

బల్దియాలో లబ్ధిదారులు మరుగుదొడ్ల నిర్మాణాలు చేపట్టినప్పటికీ సిబ్బంది జియో ట్యాగింగ్‌ చేయక పోవడం, బిల్లుల చెల్లింపు జాప్యం... తదితర కారణాలతో పథకం నత్తనడకంటే హీనంగా సాగింది. ఇటీవలే ప్రభుత్వం ఆగస్టు 15వ తేదీలోపు మరుగుదొడ్ల లక్ష్యాలను పూర్తిచేయాలనే స్పష్టమైన ఆదేశాలతో గత ఏప్రిల్‌ నుంచి పట్టణంలోని 28 వార్డుల్లో ప్రతి ఉద్యోగికి రెండు వార్డుల చొప్పున కేటాయించి, ఆ వార్డుల్లోని మరుగుదొడ్ల నిర్మాణాలు పూర్తి చేయాలని చర్యలు తీసుకున్నారు.

కమిషనర్‌పై బదిలీ వేటు..

బల్దియాలో మరుగుదొడ్ల నిర్మాణాల్లో తీవ్ర జాప్యం కారణంగా కమిషనర్‌ తిరుపతిపై ఇటీవలే ఉన్నతాధికారులు చర్యలు తీసుకున్నారు. బెల్లంపల్లి మున్సిపల్‌ కమిషనర్‌ మల్లారెడ్డిని ఇక్కడకు బదిలీ చేశారు. అయితే బదిలీ అయిన తిరుపతి మళ్లీ సకాలంలో మరుగుదొడ్ల లక్ష్యాన్ని పూర్తి చేసేందుకు చర్యలు తీసుకుంటామని చెప్పడంతో ఆయనకు కాగజ్‌నగర్‌ కమిషనర్‌గా పోస్టింగ్‌నిచ్చిన విషయం తెలిసిందే.

మందమర్రి, బెల్లంపల్లి సిబ్బంది కేటాయింపు..

బల్దియాలో 2653 మరుగుదొడ్లకు ఆదివారం వరకు 2453 పూర్తి చేసినట్లు అధికారులు పేర్కొంటున్నారు. మరో రెండు వందల మరుగుదొడ్లు 48 గంటలలోపు పూర్తి చేయాలి. అయితే స్థానిక పురపాలక సంఘం అధికారులతో ఈ లక్ష్యం పూర్తి కాదనే ఉద్దేశంతో మంచిర్యాల జిల్లాలోని మందమర్రి మున్సిపల్‌ కమిషనర్‌ గంగాధర్‌, టీపీబీవో, ఆర్‌ఐ, ఇద్దరు బిల్లు కలెక్టర్లు, బెల్లంపల్లి మున్సిపల్‌ కమిషనర్‌ మల్లారెడ్డి, టీపీఎస్‌, ఆర్‌ఐ, ఇద్దరు బిల్‌ కలెక్టర్లను కాగజ్‌నగర్‌ పురపాలక సంఘానికి ఆదివారం నుంచి రెండు రోజుల పాటు డిప్యూటేషన్‌ ఇచ్చారు. కాగజ్‌నగర్‌, మందమర్రి, బెల్లంపల్లి మున్సిపాలిటీల బృందం సభ్యులు కాగజ్‌నగర్‌ పట్టణంలోని ఓడీఎఫ్‌ పథకాన్ని పూర్తి చేసేందుకు సన్నాహాలు చేస్తున్నారు.

న్యూఢిల్లీ బృందం విచారణ

స్థానిక బల్దియా అధికారులు హడావుడిగా తమ లక్ష్యం పూర్తి కాకుండానే పూర్తి అయినట్లు ప్రకటిస్తే.. సదరు అధికారులపై చర్యలు తీసుకోనున్నారు. మరుగుదొడ్ల లక్ష్యం పూర్తి అయినట్లు సంబంధిత అధికారులు ప్రకటించిన తర్వాత న్యూ ఢిల్లీ బృందం సభ్యులు ఆయా బల్దియాల్లోని వార్డుల్లో నిర్మాణాలు చేపట్టిన వాటిని పరిశీలిస్తారు. ఏ మాత్రం తేడా వచ్చినా సంబంధిత అధికారులపై చర్యలు తీసుకోనున్నారు. బల్దియాకు మంజూరయ్యే ప్రత్యేక గ్రాంట్లను కూడా నిలిపివేసే అవకాశం ఉంది. ఈ నేపథ్యంలో అధికారులు లక్ష్యం కోసం పకడ్బందీగా చర్యలు తీసుకుంటున్నారు. ఏ మేరకు లక్ష్యం నెరవేరుతుందో వేచి చూడాల్సిందే.

ఓడీఎఫ్‌ లక్ష్యం పూర్తికి చర్యలు

- కమిషనర్‌, తిరుపతి

స్థానిక పురపాలక సంఘం పరిధిలోని ఓడీఎఫ్‌ పథకం లక్ష్యం పూర్తి చేసేందుకు చర్యలు తీసుకుంటున్నాం. ఎట్టి పరిస్థితుల్లో లక్ష్యం పూర్తి చేస్తాం. బెల్లంపల్లి, మందమర్రి మున్సిపాలిటీ సిబ్బంది సైతం మరుగుదొడ్ల నిర్మాణాలు పూర్తి చేసేందుకు తమ వంతు సహకారం అందిస్తున్నారు.

'నియంతపాలన సాగిస్తున్న ప్రభుత్వం'

ఏసీసీ, న్యూస్‌టుడే: రాష్ట్రంలో తెరాస ప్రభుత్వం నియంతపాలన సాగిస్తోందని సీపీఐ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యుడు, మాజీ ఎమ్మెల్యే గుండా మల్లేష్‌ ఆరోపించారు. బంగారు తెలంగాణ కేవలం కుటుంబానికి కాదని, ప్రజలకని గుర్తుచేశారు. ఆదివారం మంచిర్యాల జిల్లా కేంద్రంలోని తమ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ జాతీయ కార్యదర్శి సురవరం సుధాకర్‌రెడ్డిపై కేసీఆర్‌ చేసిన వ్యాఖ్యలను ఖండిస్తున్నామన్నారు. స్ఫూర్తియాత్రను అడ్డుకుని కోదండరాంని అరెస్టు చేయడం కేసీఆర్‌ ప్రజా వ్యతిరేక పాలనకు నిదర్శనమన్నారు. పిచ్చుకమీద బ్రహ్మాస్త్రంలా నేరేళ్ల ఘటనలో దళిత ఎస్సైని సస్పెండ్‌ చేయడం అన్యాయమన్నారు. వెంటనే ఎస్పీపై చర్యలు చేపట్టాలని డిమాండ్‌ చేశారు. నియతృత్వ పాలనపై పోరాటాలు చేసేందుకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో సీపీఐ జిల్లా కార్యదర్శి కలవేన శంకర్‌, నాయకులు జోగుల మల్లయ్య, కారుకూరి నగేష్‌, దేవి పోచన్న, మేకల దాసు, కిషన్‌రావు, మహేందర్‌రెడ్డి, చంద్రశేఖర్‌, కుర్ర అంజి, ప్రభాకర్‌, రమేష్‌ తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న గుండా మల్లేష్‌, పక్కన జిల్లా కార్యదర్శి శంకర్‌

'హరిత' శోభితం.. స్వచ్ఛతకు నిలయం

- ప్రతి ఇంటిలో మొక్కల పెంపకం
- రహదారులకు ఇరువైపులా పెరుగుతున్న మొక్కలు
- హరిత పురస్కారానికి ఎంపికైన మాలేగాం

నిర్మల్‌-కుభీరు, న్యూస్‌టుడే:

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపడుతున్న తెలంగాణాకు హరితహారం కార్యక్రమం కింద మొక్కలు నాటడం, నాటిన వాటికి రక్షణ కల్పించడం, మొక్కల నాటడంలో అందరికీ భాగస్వాములను చేయడం, గ్రామాలను పచ్చతోరణంగా మార్చడం, తదితర అంశాల్లో హరితశోభ తీసుకొచ్చిన పంచాయతీలను హరిత పురస్కారాల కింద ఎంపిక చేసింది. ఈ పురస్కారానికి నిర్మల్‌ జిల్లా కుభీరు మండలంలోని మాలేగాం పంచాయతీ ఎంపికైంది. ఉమ్మడి జిల్లాలో ఏకైక పంచాయతీగా ఎంపికైన మాలేగాం స్వచ్ఛతలోనూ అందరికీ ఆదర్శంగా నిలిస్తోంది.




ఓ ఇంటి ఎదుట పెరుగుతున్న పూల మొక్కలు

కుటుంబాలు:	340
ఇంకుడుగుంతలు:	305
వ్యక్తిగత మరుగుదొడ్లు:	320
మొదటి విడత హరితహారంలో నాటిన మొక్కలు:	48 వేలు
రెండో విడత:	16 వేలు
మూడో విడత:	09 వేలు

75 వేల మొక్కలు..

కుభీరు మండలం మాలేగాం గ్రామ జనాభా 2 వేలు.. కుటుంబాలు 340.. ఎటుచూసినా పచ్చదనమే కనిపిస్తుంది. మొక్కల పెంపకంతోనే మానవ మనుగడ ఆధారపడి ఉందని భావించిన ఆ గ్రామస్థులు హరితహారం కార్యక్రమం కింద నాటి మొక్కలకు రక్షణ కల్పించారు. మూడేళ్లలో 75 వేల మొక్కలు నాటి వాటిని కాపాడుతూ వస్తున్నారు. మొదటి సంవత్సరం వర్షాభావ పరిస్థితులు ఏర్పడినా ఒక్క మొక్క కూడా చనిపోకుండా నీరు పట్టిస్తూ పెంచారు. ప్రతి పంచాయతీకి 40 వేల మొక్కలు పెంచాలని అధికారులు లక్ష్యం నిర్ధరించగా. . ఇక్కడ 48 వేల మొక్కలు నాటి ఆదర్శంగా నిలిచారు. రెండో ఏడాదిలో 16 వేల మొక్కలు నాటారు. ఈ ఏడాది నెల రోజుల్లో తొమ్మిది వేల మొక్కలు నాటారు.

నాటిన మొక్కలకు కల్పించి.. రోజూ నీరు అందించి..

గ్రామంలోని రహదారులకు ఇరువైపులా నాటిన మొక్కలను పశువులు తినకుండా రక్షణ కల్పించారు ఉపాధి హామి పథకం కింద మొక్కల చుట్టూ చిన్న చిన్న కర్రలు, జాలీలతో కంచెలు ఏర్పాటు చేశారు. నాటిన మొక్కలు చనిపోకుండా ఉండేందుకు నిత్యం నీరు పోస్తూ వాటికి ప్రాణం పోశారు. మండువేసవిలోనూ మొక్కలను నీరు అందించేందుకు ఉపాధిహామీ పథకం కింద ఒక వ్యక్తిని నియమించారు. మూడేళ్లలో ఆ మొక్కల్లో ఒక్కటి కూడా చనిపోకుండా పెరుగుతున్నాయి. ఇళ్లల్లో పూలమొక్కలు, పెరటితోటలతో టేకు మొక్కలను పెంచుతున్నారు. ప్రతి ఇల్లు పచ్చని మొక్కలతో కనువిందు చేస్తుంది.

అందరి భాగస్వామ్యంతో



కచ్చకాయల రేఖ, సర్పంచి, మాలేగాం

హరితహారం కింద మొక్కలు నాటే కార్యక్రమాన్ని గ్రామ ప్రజలందరికీ భాగస్వామ్యంతో విజయవంతం చేశాం. మొక్కల వల్ల కలిగే ప్రయోజనాలను ప్రతి ఒక్కరికీ వివరించి అవగాహన కల్పించడంతో అందరూ ముందుకొచ్చారు. ఇళ్లల్లో నాటిన మొక్కలకు ఆ ఇంటి సభ్యులు సంరక్షించుకున్నారు. గ్రామంలోని రహదారులకు ఇరువైపులా నాటిన మొక్కలకు రక్షణ కల్పించడానికి చుట్టూ కంచెలు ఏర్పాటు చేయించాం. ఉపాధిహామి పథకం కింద కూలీలతో మండువేసవిలోనూ నీరు పట్టించాం. ఈ సారి వర్షాభావ పరిస్థితులు ఏర్పడటంతో ఇప్పటివరకు తొమ్మిది …

ఇంకుడుగుంతలు, మరుగుదొడ్ల నిర్మాణంలోనూ..

హరితమిత్ర పురస్కారానికి ఎంపికైన మాలేగాం గ్రామం …



కలిసికట్టుగా



ముక్కెర రమేశ్‌, గ్రామస్థుడు, మాలేగాం

పర్యాటక వలయం.. అభివృద్ధి మార్గం


- తెలంగాణకు మణిమకుటంగా మంచిర్యాల కేంద్రం
- 'స్వదేశీ దర్శన్‌' పథకంతో మారనున్న ముఖ చిత్రం

లక్సెట్టిపేట, న్యూస్‌టుడే

ప్రకృతి రమణీయతకు, పర్యాటక అందాలకు ఆలవాలంగా నిలుస్తున్న పెద్దపల్లి పార్లమెంటు నియోజకవర్గంలోని పెద్దపల్లి, మంచిర్యాల, జగిత్యాల, భూపాలపల్లి జిల్లాలను కలుపుతూ పర్యాటక వలయంగా తీర్చిదిద్దేందుకు ప్రయత్నాలు ప్రారంభమయ్యాయి. మంచిర్యాల జిల్లాలో గోదావరి నదిపై నిర్మించిన ఎల్లంపల్లి జలాశయం, మందమర్రిలోని గాంధారి వనం, జైపూర్‌ మంథని మధ్య ప్రకృతి సిద్ధంగా ఏర్పడిన మొసళ్ల మడుగు, జగిత్యాల జిల్లాలో శాతవాహనుల రాజధానిగా భాసిల్లిన కోటిలింగాల, అక్కడి శివాలయం, పెద్దపల్లిలోని బౌద్ధ ఆరామాలు. భూపాలపల్లి జిల్లాలోని కాలేశ్వర ముక్తేశ్వర ఆలయం... వెరసి పర్యాటక కేంద్రాలకు ఈ ప్రాంతం పెట్టింది పేరుగా నిలుస్తోంది.



అలసిపోయిన మనసులకు ఆహ్లాదాన్ని పంచేవి.. అలసట చెందిన మనిషిని సేద తీర్చేవి పర్యాటక కేంద్రాలు. నీడనిచ్చే అడవులు, జాలువారే జలపాతాలు, ఉరకలేసే వాగువంకలు, చారిత్రక కట్టడాలు, ఆధ్యాత్మిక నిలయాలతో పెద్దపల్లి పార్లమెంటు స్థానం తెలంగాణ రాష్ట్రంలో ప్రత్యేక స్థానం సంతరించుకుంది. మంచిర్యాల, జగిత్యాల, భూపాలపల్లి జిల్లాలను విడదీస్తూ హద్దులు గీసినట్టుగా ప్రకృతి సిద్ధంగా ఏర్పడిన గోదావరి నీటితో ఈ ప్రాంతం అలరారుతోంది. 'స్వదేశీ దర్శన్‌' పథకం కింద పెద్దపల్లి పార్లమెంటు నియోజకవర్గం పరిధిలోకి వచ్చే ప్రాంతాల గుండా సమగ్ర పర్యాటకం అభివృద్ధి చేపట్టాలని ఎంపీ బాల్క సుమన్‌ కృషికి కేంద్ర ప్రభుత్వం ఇటీవలే పచ్చజెండా ఊపింది. రూ.100 కోట్ల వ్యయంతో చేపట్టనున్న 'సమీకృత పర్యాటక వలయం' ద్వారా ఇక్కడి చారిత్రక, పర్యాటక, ఆధ్యాత్మిక ప్రాంతాలకు జాతీయ స్థాయిలో గుర్తింపు రానుంది. ఈ నేపథ్యంలో ప్రతిపాదిత పర్యాటక ప్రాంతాలతో ఇక్కడ వచ్చే మార్పు, అభివృద్ధిపై 'న్యూస్‌టుడే' ప్రత్యేక కథనం.



గాంధారి వనం.. ఆహ్లాదానికి ఆహ్వానం


గాంధారి వనం ముఖద్వారం



మంచిర్యాల జిల్లా మందమర్రి మండలం తిమ్మాపూర్‌ పంచాయతీ పరిధిలోని బొక్కల గుట్ట వద్ద ఏర్పాటు చేసిన గాంధారి వనం పర్యాటకానికి మణిహారంగా నిలవనుంది. 450 ఎకరాల విస్తీర్ణంలో చిట్టడివిని తలపించేలా ఉన్న ఈ ప్రాంతాన్ని రెండేళ్ల కిందట రూ.3.5 కోట్ల ఎంపీ నిధులతో అందంగా తీర్చిదిద్దారు. గాంధారి వనంలో ఆహ్లాద వాతావరణంలో ఉదయం నడక కోసం 4 కిలోమీటర్ల కాలిబాటను నిర్మించారు. ఇక్కడ పిల్లల కోసం ప్రత్యేకంగా పార్కు, వివిధ రకాల పూలు, పండ్ల, ఔషధ మొక్కలతో నర్సరీ ఏర్పాటు చేశారు. సుమారు 250 రకాల ఔషధ మొక్కలను పెంచుతున్నారు. కృత్రిమ సరస్సు నిర్మించి బోటింగ్‌ ఏర్పాటు చేశారు. నర్సరీలో దేశంలోని వివిధ ప్రాంతాల్లో అరుదుగా దొరికే అన్నిరకాల మొక్కలను పెంచుతున్నారు. ఇక్కడ ఏర్పాటు రాశీ వనం, నక్షత్ర వనం, స్మృతి వనాలు పర్యాటకులను ఆకట్టుకుంటున్నాయి. గాంధారి వనం మంచిర్యాలకు కేవలం మూడు కిలోమీటర్లు, మందమర్రి, బెల్లంపల్లి, రామకృష్ణాపూర్‌ ప్రాంతాలకు అత్యంత సమీపంలో ఉండడంతో పర్యాటకుల తాకిడి ఎక్కువగా ఉంటుంది. ఇక్కడ సినిమా షూటింగులు కూడా నిర్వహిస్తున్నారు. ఇక్కడే గాంధారి మైసమ్మ ఆలయం ఉంది. గాంధారివనానికి ఎదురుగా జింకల పార్కు అభివృద్ధికి ఏర్పాట్లు సాగుతున్నాయి.


చారిత్రక- ఆధ్యాత్మికతకు ఆలవాలం కోటిలింగాల


తవ్వకాల్లో బయటపడ్డ శాతవాహనుల నిర్మాణాలు


కోటి లింగాల శివాలయం

జగిత్యాల జిల్లాలోని ప్రముఖ శైవక్షేత్రం కోటిలింగాల. శాతవాహనుల ముఖ్య పట్టణమైన కోటిలింగాలకు చారిత్రక ప్రాధాన్యం ఉంది. వనవాసం ముగించుకున్న తర్వాత శ్రీరాముడు సీతా సమేతంగా ఈ ప్రాంతం గుండా వెళ్తూ రాత్రివేళ ఇక్కడ బస చేసినట్టు పురాణాలు చెబుతున్నాయి. గౌతమీ పుత్ర శాతకర్ణి పూర్వీకుల రాజధాని నగరం, వారు పాలించిన ప్రాంతం కూడా ఇదే. దక్షిణ పథంలో ఐక్యత సాధించి సుపరిపాలన అందించిన శాతవాహనులు క్రీస్తు పూర్వం 230 నుంచి క్రీస్తు శకం 220 వరకు సుమారు 400 ఏళ్లకుపైగా పాలన సాగించినట్లు చరిత్రకారులు చెబుతారు. మరోవైపు చారిత్రక మహానగరంగా వెలుగొందినట్టు భావిస్తున్న మంచిర్యాల జిల్లాలోని కర్ణమామిడి ప్రాంతంలో అప్పటి అవశేషాలు వెలుగుచూస్తున్నాయి. పర్యాటక వలయంతో ఈ ప్రాంతం అభివృద్ధి వేగవంతం కావడంతో పాటు కాలగర్భంలో కలిసిపోయిన చారిత్రక ఆధారాలు బయటపడతాయి.

బౌద్ధ ఆరామాలకు నిలయం దూళికట్ట







క్రీస్తుపూర్వం 2వ శతాబ్దానికి సంబంధించిన బౌద్ధ ఆరామాలు పెద్దపల్లి జిల్లాలోని దూళికట్ట వద్ద ఉన్నాయి. దీన్ని పర్యాటక ప్రాంతంగా తీర్చిదిద్దితే జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో ఈ ప్రాంతానికి గుర్తింపు వస్తుంది. ఇక్కడ నిర్మించిన మట్టికట్టనే దూళికట్టగా పిలుస్తున్నట్టు చారిత్రక ఆధారాలు చెబుతున్నాయి. ఇక్కడ జరిపిన తవ్వకాల్లో వెలికితీసిన చారిత్రక ఆధారాలు రోమన్లు, శాతవాహన రాజులకు సంబంధించిన ఎన్నో పురాతన ఆనవాళ్లు బయటపడుతున్నాయి. రోమన్లు, శాతవాహనులు వర్తకం జరిపారనడానికి నాణాలు లభ్యమయ్యాయి. మరో వైపు రామగిరిఖిల్లా పర్యాటకులను ఆకర్షిస్తోంది.

త్రిలింగ క్షేత్రం కాళేశ్వరం


ముక్తేశ్వరుని ఆలయం


కాలేశ్వరుడు, ముక్తేశ్వరుడు ఒకే పానవట్టంలో ఉన్న దృశ్యం

కాలుడు (యముడు), ఈశ్వరుడు రెండు లింగాలు ఒకే పానవట్టంపై ఉండడంతో కాళేశ్వర క్షేత్రంగా పిలిచే కాలేశ్వర ముక్తేశ్వర క్షేత్రం భక్తులకు కొంగు బంగారంగా వెలుగొందుతోంది త్రిలింగ క్షేత్రాలలో ఒకటిగా పేరుగాంచిన శైవ క్షేత్రం ఇది. కరీంనగర్‌ జిల్లా కేంద్రానికి 140, వరంగల్‌ పట్టణానికి 110 కిలోమీటర్ల దూరంలో ఉంది. కొత్తగా ఏర్పడిన జయశంకర్‌ జిల్లాకు 54 కిలోమీటర్ల దూరంలో ఉంటుంది. కాళేశ్వర క్షేత్రం జిల్లాల పునర్విభజనలో భాగంగా జయశంకర్‌ జిల్లా పరిధిలోకి వచ్చింది. క్షేత్రానికి సరిహద్దున గోదావరి ఆవలి తీరం మహారాష్ట్ర, ఛత్తీస్‌గఢ్‌ రాష్ట్రాలు ఉన్నాయి. గోదావరి, ప్రాణహిత, సరస్వతి నదుల త్రివేణి సంగమం నిత్యం భక్తుల పుణ్యస్నానాలతో అలరారుతోంది. గత 35 ఏళ్లుగా దినదినాభివృద్ధి చెందుతూ అటవీ ప్రాంతంలోని ప్రకృతి రమణీయత కలిగిన శైవక్షేత్రం ఇది.

కల్పతరువు ఎల్లంపల్లి


ఎల్లంపల్లి జలాశయం


లక్సెట్టిపేట సీఎస్‌ఐ చర్చి


సత్యనారాయణ స్వామి ఆలయం

ఎల్లంపల్లి జలాశయం నిర్మాణంతో మంచిర్యాల, లక్సెట్టిపేట, దండేపల్లి మండలాలతో పాటు జగిత్యాల జిల్లా ధర్మపురి వరకు 30 కిలోమీటర్ల మేర బ్యాక్‌ వాటర్‌ నిలిచి తీర గ్రామాలు జలకళను సంతరించుకున్నాయి. మంచిర్యాల-జగిత్యాల జిల్లాలను విడదీస్తూ హద్దులను గీసినట్టుగా ప్రకృతి సిద్ధంగా ఏర్పడిన గోదావరి నది మూడు కాలాలూ నీటితో నిండి పరివాహక గ్రామాలకు కల్పతరువుగా నిలుస్తోంది. ప్రసిద్ధ పుణ్యక్షేత్రాలైన ధర్మపురి లక్ష్మి నృసింహస్వామి, శాతవాహనుల తొలిరాజధానిగా వెలుగొందిన కోటిలింగాలలోని శివాలయం, రెండో అన్నవరంగా పేరుగాంచిన దండేపల్లి మండలంలోని గూడెం సత్యనారాయణ స్వామి, అయ్యప్ప స్వామి, సాయిబాబా, శనీశ్వరాలయాలు, లక్సెట్టిపేటలోని చరిత్రాత్మక సీఎస్‌ఐ చర్చిలను అనుసంధానం చేయడానికి గోదావరి తీరం ఎంతో దోహదం చేయనుంది. ఎల్లంపల్లి ప్రాజెక్టుకు ఇరువైపులా ఉద్యానవనాలు ఏర్పాటుతో పాటు జలాశయం బ్యాక్‌ వాటర్‌లో విహరించడానికి వీలుగా బోటింగ్‌ ఏర్పాటు చేస్తే మంచిర్యాల, లక్సెట్టిపేట, దండేపల్లి, వెల్గటూరు, ధర్మపురి మండలాల్లో గోదావరి తీరం పర్యాటకులతో కళకళలాడుతుంది. ఎల్లంపల్లి జలాశయం నుంచి ధర్మపురి గోదావరి తీరం వరకు 30 కిలోమీటర్ల మేర విస్తరించిన ఉన్న గోదావరి బ్యాక్‌ వాటర్‌పై బోటింగ్‌ చేస్తే దూరం తగ్గి రాకపోకలు సులువుగా మారుతాయి. ప్రత్యక్షంగా, పరోక్షంగా వందలాది మందికి ఉపాధికి అవకాశాలు లభిస్తాయి.

ప్రకృతి అందాలకు నెలవు శివ్వారం




శివ్వారంలోని మొసళ్ల మడుగు

మంథని, జైపూర్‌ మధ్య ప్రకృతిసిద్ధంగా ఏర్పడిన శివ్వారంలోని మొసళ్ల …

సాహితీ కళాకిరీటి.. నిత్య విద్యార్థి

అతను పాడితే కొద్దిసేపు అలాగే ఆగి వినాలనిపిస్తుంది. ఆయన రచనలు ఆలోచింపజేస్తాయి. వాయిద్యాలు వాయిస్తుంటే కనురెప్పలు ఆర్పకుండా చూడాలనిపిస్తుంది. మిమిక్రీ చేస్తుంటే నవ్వును ఆపుకోవడం కష్టసాధ్యమనిపిస్తుంది. ఎక్కడ సాహిత్య, సాంస్కృతిక కార్యక్రమాలు జరిగినా అక్కడ వాలిపోతారు. ప్రతిభతో తనదైన ముద్రవేసుకుంటారు. దివ్యాంగుడైనా ఏ రోజు ఇతరుల సానుభూతిని కోరుకోలేదు. మరొకరిపై ఆధారపడలేదు. ఆర్థిక ఇబ్బందిలు ఎదురైనా కళపై తనకున్న మక్కువతో ఇతర కళాకారులకు మరింత ప్రోత్సాహాన్నిచ్చేలా ప్రత్యేక కార్యక్రమాలు ఏర్పాటుచేసి సన్మానిస్తారు. సాహిత్య రంగంలో ప్రావీణ్యం పొంది ఆకట్టుకుంటున్న దాసరి శ్రీనాథ్‌ గౌడ్‌ గురించి 'న్యూస్‌టుడే' కథనం...

- దివ్యాంగుడైనా విభిన్న రంగాల్లో రాణింపు
- ఆదర్శం శ్రీనాథ్‌గౌడ్‌

ఏసీసీ(మంచిర్యాల), న్యూస్‌టుడే

కరీంనగర్‌ జిల్లాకు చెందిన దాసరి శ్రీనాథ్‌గౌడ్‌ ఉపాధి నిమిత్తం మంచిర్యాలలో స్థిరపడ్డారు. చిన్నప్పుడే పోలియో సోకడంతో రెండు కాళ్లు సక్రమంగా పనిచేయవు. ఎక్కడికైనా మూడుచక్రాల బండిపైనే వెళ్తారు. చిన్ననాటి నుంచే కళారంగంపై అభిమానం ఉండటంతో ఆ దిశగా అడుగులు వేశారు. తొలుత ధ్వని అనుకరణతో ప్రారంభమైన తన కళా నైపుణ్యం అంచెలంచెలుగా ఎదుగుతూ గానం చేయడం, వివిధ రకాల వాయిద్యాలు వాయించడం, కవితలు రాయడం చేస్తూ ఆకట్టుకున్నారు.


దాసరి రచించిన మధురాక్షర గీతమాలిక పుస్తకావిష్కరణ

జాతీయస్థాయిలో సుమారు 800పైగా వివిధ రంగాలలో ప్రదర్శనలు ఇచ్చారు. దాదాపు 30 ఏళ్ల అనుభవంతో కళారంగంలో తనవంతుగా సహకారం అందిస్తున్నారు. గేయాలు, నానీలు, శతకవితామాలిక, ధీర్ఘ కవితలు, లఘు కవితలతో అనేక పుస్తకాలు రచించారు. తాను స్వయంగా రచించి గానం చేసిన "మువ్వ నా మురిపాల రెమ్మ", శ్రీషిరిడి సాయి గీతామృత ఝరి ఆడియో సిడీలు ఎందరినో అలరించాయి. వీడియో రూపంలో తీసిన నెరజాన, జానపవ స్వరవాహిని తన ప్రతిభకు అద్దం పట్టాయి. ఇప్పటికే అనేక సత్కారాలు, సన్మానాలు, ప్రముఖులతో అభినందనలు లెక్కలేనన్నిసార్లు పొందారు. ప్రజలను చైతన్యవంతులను చేసే గీతాలను 30పైగా రచించి ఆలపించారు. సాహితీ కళాకిరీటి, కవిగాయక శిరోమణి బిరుదులను అందుకున్నారు.

పొందిన సన్మానాలు, సత్కారాలు..

✤ 1983లో పోతన ఆడిటోరియంలో మిమిక్రీచేసి డా.నేరేళ్ల వేణుమాధవ్‌ నుంచి మొదటి అభినందనలు
✤1987లో వరంగల్‌ జిల్లా పాలనాధికారితో ఉత్తమ మిమిక్రీ కళాకారుడిగా సన్మానం
✤ 1989 బాలల అకాడమీ నిర్వహించిన వరంగల్‌ జిల్లా స్థాయి ప్రతిభా పోటీల్లో ఉత్తమ మిమిక్రీ కళాకారుడిగా ప్రథమ బహుమతి ✤ 1991లో ఘంటసాల జయంతి కార్యక్రమాల్లో న్యాయనిర్ణేతగా గౌరవం.
✤ 1992లో కళారంజని సంస్థతో ఉత్తమ జానపద గాయకుడిగా సన్మానం ✤ 1993లో వరంగల్‌ ఎఫ్‌ఎంలో మొదటిసారిగా జానపద గేయాలాపన ✤ 1994లో ఆలిండియా రేడియో వారితో ఉత్తమ కళాకారుడిగా సన్మానం, మరో కార్యక్రమంలో పాలనాధికారితో సత్కారం ✤ 1996లో సిద్ధేశ్వర నాట్య కళానిలయంతో సత్కారం ✤ 2001లో జెమిని టీవీ నిర్వహించిన పోటీల్లో ప్రథమ బహుమతి ✤ 2011లో మంచిర్యాల ఆర్డీఓ చేతులమీదుగా ఉత్తమ సాహితీవేత్తగా సన్మానం ✤ 2013లో ఉత్తమ రచయితగా హైదరాబాద్‌ కాన్సెప్ట్‌ స్కూల్‌తో సన్మానం ✤ 2014లో జబర్దస్త్‌ ఫేం అప్పారావు, వెంకటేష్‌ చేతులమీదుగా ఉత్తమ మిమిక్రీ కళాకారుడిగా సన్మానం ✤ 2015లో యువకళా సమితి సాహితీ సంస్కృతిక సంస్థతో సాహిత్యీ కళాకిరీటి బిరుదు


మంత్రి రామన్న, విప్‌ ఓదేలు నుంచి అభినందనలందుంటున్న శ్రీనాథ్‌గౌడ్‌

ప్రభుత్వం కళారంగాన్ని అభివృద్ధి పరచాలి

శ్రీనాథ్‌గౌడ్‌, కవి, రచయిత

తెలంగాణ మండలిక భాషలోని వెయ్యి పదాలతో ప్రత్యేక పుస్తకాన్ని విడుదల చేసేందుకు సన్నాహాలు జరుగుతున్నాయి. దీంతో పాటు మరో రెండు పుస్తకాలు ఆవిష్కరణకు సిద్ధంగా ఉన్నాయి. నాలాంటి కళాకారులను మరింత మందిని ప్రోత్సహించేందుకు కృషి చేస్తున్నా. ప్రభుత్వం కళాకారులకు తోడ్పాటు అందించి కళారంగాన్ని అభివృద్ధి పరచాలి.



సింగరేణి ఆధ్వర్యంలో 'స్వచ్ఛ పక్వాడా' కార్యక్రమాలు

రెబ్బెన, న్యూస్‌టుడే: కేంద్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపడుతున్న 'స్వచ్ఛ పక్వాడా' కార్యక్రమంలో భాగంగా ఈ నెల 16 నుంచి బెల్లంపల్లి ఏరియా సింగరేణిలో నిర్వహిస్తున్నట్లు బెల్లంపల్లి ఏరియా సింగరేణి అధికారి సుదర్శన్ తెలిపారు. ఈ నెల 16న బెల్లంపల్లి ఏరియాలోని అన్ని గనులు, విభాగాల్లో స్వచ్ఛతా ప్రతిజ్ఞ చేస్తామన్నారు. ఉదయం 9 గంటలకు గోలేటిలోని జీఎం కార్యాలయంలో స్వచ్ఛతపై బెల్లంపల్లి ఏరియా జీఎం రవిశంకర్ ఉపన్యాసం ఉంటుందన్నారు. 10 గంటలకు గోలేటిలోని సింగరేణి ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు చిత్రలేఖనం, వ్యాస రచన, వక్తృత్వ పోటీలు నిర్వహించనున్నట్లు తెలిపారు. అదే రోజు అన్ని గనుల, విభాగాల పరిసరాలను పరిశుభ్రం చేసి, చెత్తాచెదారాన్ని తొలగించడం, పరికరాల తప్పును తొలగిస్తామన్నారు. ఈ నెల 17న ఉద్యోగుల కాలనీలలో పరిసరాల పరిశుభ్రం, మురుగు కాలువలను శుభ్రం చేసే కార్యక్రమం ఉంటుందని, ఉదయం 9 గంటలకు పాఠశాలల విద్యార్థులతో ర్యాలీ, 10 గంటలకు తెలంగాణ హరితహారంలో భాగంగా మొక్కలు నాటే కార్యక్రమం ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సింగరేణీయులు, వారి కుటుంబ సభ్యులు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

నేడు గోలేటిలో డయల్ యువర్ జీఎం

రెబ్బెన, న్యూస్‌టుడే: బెల్లంపల్లి ఏరియా గోలేటిలోని జీఎం కార్యాలయంలో సోమవారం డయల్ యువర్ జీఎం కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు బెల్లంపల్లి ఏరియా డీవైపీఎం బి.సుదర్శన్ తెలిపారు. సాయంత్రం 4.30 నిమిషాల నుంచి 5 గంటల వరకు నిర్వహించే కార్యక్రమానికి ఏరియాలోని సింగరేణి ఉద్యోగులు, వారి కుటుంబ సభ్యులు చరవాణి నెంబర్ 08735-231100 ద్వారా జీఎం దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించుకోవాలని కోరారు. ఈ అవకాశాన్ని కార్మిక కుటుంబ సభ్యులు సద్వినియోగం చేసుకోవాలని పేర్కొన్నారు.

శ్రీరాంపూర్ ఏరియా ఉత్తమ కార్మికుడిగా శ్రీనివాస్

శ్రీరాంపూర్ గ్రామీణం, న్యూస్‌టుడే: శ్రీరాంపూర్ ఏరియా ఉత్తమ కార్మికుడిగా శ్రీరాంపూర్ ఉపరితల గనిలో ఎస్డీఎల్ ఆపరేటర్‌గా పనిచేస్తున్న గుండ శ్రీనివాస్ ఎంపికయ్యారు. తోటి కార్మికులు, అధికారులతో సమన్వయంగా ఉంటూ విధి నిర్వహణలో అంకిత భావంతో పనిచేస్తూ ఉత్పత్తి ఉత్పాదకతలో తనవంతు పాత్ర పోషించినందుకు శ్రీనివాస్ ఏరియా ఉత్తమ కార్మికుడిగా ఎంపికయ్యారు.



ఉత్తమ కార్మికుడిగా ఎంపికైన శ్రీనివాస్ ఈ నెల 15న కొత్తగూడెంలో జరిగే స్వాతంత్ర్య దినం వేడుకల్లో సింగరేణి సీఎండీ ఎన్.శ్రీధర్ మీదుగా అవార్డును అందుకోనున్నారు. శ్రీరాంపూర్ నుంచి ఉత్తమ కార్మికుడిగా ఎంపికైన శ్రీనివాస్‌ను ఏరియా జీఎం సుభాని, శ్రీరాంపూర్ ఉపరితల గని ప్రాజెక్టు అధికారి కవీంద్ర, తెబొగకాసం ఏరియా ఉపాధ్యక్షుడు కె.సురేందర్‌రెడ్డి, ఇతర అధికారులు, కార్మిక సంఘాల నాయకులు, తోటి కార్మికులు అభినందించారు.

ఏరియాలోని ఉత్తమ కార్మికులు వీరే..

71వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకొని శ్రీరాంపూర్ ఏరియాలోని వివిధ గనుల్లో పనిచేస్తున్న 19 మంది ఉత్తమ కార్మికులను యాజమాన్యం ప్రకటించింది. ఉత్తమ కార్మికులుగా ఎంపికైన వారిలో.. లింగం బాపు(కోల్‌కట్టర్, ఆర్కే-5), బి.నర్సింగరావు(సీనియర్ మైనింగ్ సర్దార్, ఆర్కే-5), ఇండ్ల మల్లేష్(ఫిట్టర్ హెల్పర్ ఆర్కే-6), ఎనగందుల బాపు(ఎస్డీఎల్ ఆపరేటర్ ఆర్కే-6), వాసన్ అజయ్‌కుమార్(ఎలక్ట్రికల్ ఫోర్‌మెన్, ఆర్కే-7), కురపాటి శంకర్(ఎస్డీఎల్ ఆపరేటర్ ఆర్కే-7), కె.మనోహర్‌రెడ్డి(లైన్‌మెన్ ఆర్కే-8), నామని వెంకటస్వామి(సపోర్టుమెన్, ఆర్కే-8), కాసారపు లక్ష్మయ్య(ఫిట్టర్, ఆర్కే-న్యూటెక్), గడిగోపుల రాజేశం(కోల్‌ఫిల్లర్, ఆర్కే-న్యూటెక్), పి.పున్నం(కోల్‌కట్టర్, ఎస్సార్పీ-1), మిర్యాల శంకర్‌రెడ్డి(కోల్‌ఫిల్లర్, ఎస్సార్పీ-1), రాపల్లి కుమారస్వామి(సపోర్టుమెన్, ఎస్సార్పీ-3), సద్దుల భాస్కర్(ఎస్డీఎల్ ఆపరేటర్, ఎస్సార్పీ-3), ఎం.అశోక్‌బాపు(ఎస్డీఎల్ ఆపరేటర్, ఐకే-1ఏ), పారుపాటి నర్సింహారెడ్డి(ఎలక్ట్రీషియన్, ఐకే-1ఏ), ఒంటెల సత్యనారాయణరెడ్డి(ఈపీ ఆపరేటర్, ఎస్సార్పీ ఓసీపీ), కె.దుర్గారెడ్డి(ఫిట్టర్, ఎస్సార్పీ ఓసీపీ), శ్రీపతి సారయ్య(సీహెచ్‌పీ) ఉన్నారు.



మాట్లాడుతున్న వి.సీతారామయ్య

వారసత్వం పేరుతో మోసం

ఏఐటీయూసీ ప్రధాన కార్యదర్శి వి.సీతారామయ్య

బెల్లంపల్లి, న్యూస్‌టుడే: సింగరేణిలో వారసత్వ ఉద్యోగాల విషయంలో తెరాస, తెబొగకాసం నాయకులు కార్మికులకు మోసం చేశారని ఏఐటీయూసీ ప్రధాన కార్యదర్శి వి.సీతారామయ్య విమర్శించారు. ఆదివారం బెల్లంపల్లి భాకపా కార్యాలయంలో నిర్వహించిన ఏఐటీయూసీ సమావేశంలో ఆయన మాట్లాడారు. వారసత్వ ఉద్యోగాల అంశం విషయంలో తప్పుడు ప్రకటనలను జారీ చేసి గందరగోళం సృష్టించిన గుర్తింపు సంఘం, తెరాస నాయకులు వారి పార్టీకి చెందిన వారితోనే కోర్టులో పిటిషన్ వేయించి తీరని ద్రోహం చేశారన్నారు. దీంతో వారసత్వ ఉద్యోగాల కోసం ఎదురు చూస్తున్న కార్మికులు నిరుత్సాహానికి గురయ్యారన్నారు. సింగరేణిలో గుర్తింపు సంఘం ఎన్నికలను లేనిపోని కారణాలతో వాయిదా వేస్తున్నారని ఆరోపించారు. కార్మికులకు వేజ్‌బోర్డు ఒప్పందం అమలు ఆలస్యం అవుతుందన్నారు. సీఎంపీఎఫ్ డబ్బును కార్మికుల పించను చెల్లింపు కోసం వినియోగించడం గందరగోళానికి దారి తీసిందన్నారు. సమావేశంలో ఏఐటీయూసీ బెల్లంపల్లి బ్రాంచి కార్యదర్శి ఎం.వెంకటస్వామి, ఉపాధ్యక్షుడు దాగం మల్లేశ్, బ్రాంచి ఇన్చార్జి చిప్ప నర్సయ్య, నాయకులు ఆర్.వెంకటస్వామి, బి.వెంకటస్వామి, ఆర్.ఐలయ్య, ఎస్.శ్రీనివాస్, పి.మల్లయ్య, లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

కార్మిక సంఘాల్లో ఏకాభిప్రాయం కుదిరేనా..?

నేటి డీఎల్‌సీ సమావేశంపై కార్మికుల్లో చర్చ ✤ గుర్తింపు ఎన్నికలపై స్పష్టతకు అవకాశం

శ్రీరాంపూర్, న్యూస్‌టుడే: సింగరేణిలో కార్మిక సంఘాల గుర్తింపు ఎన్నికలపై సోమవారం కార్మిక సంఘాలు, యాజమాన్యంతో కేంద్ర కార్మిక శాఖ తరఫున డిప్యూటీ చీఫ్ లేబర్ కమిషనర్ జరపనున్న చర్చలపై కార్మికవర్గంలో ఆసక్తి నెలకొంది. కార్మిక సంఘాలు, యాజమాన్యం మధ్య ఎన్నికలపై ఏకాభిప్రాయం కుదురుతుందా? లేదా? అనే ప్రశ్న తలెత్తుతోంది. ప్రవర్తనా నియమావళిని మార్చాలని, ఎన్నికల కాలపరిమితిని కుదించాలని కార్మిక సంఘాలు డిమాండ్ చేస్తున్నాయి. 2016 నవంబరు నుంచి ఇప్పటి వరకు ఆరు దఫాలు నిర్వహించిన సమావేశాల్లో కార్మిక సంఘాలు, యాజమాన్యం వ్యక్తం చేసిన అభిప్రాయాలను పరిగణనలోకి తీసుకుని కేంద్ర కార్మిక శాఖ ముఖ్య లేబర్ కమిషనర్ సింగరేణిలో ఎన్నికల నిర్వహణకు సంసిద్ధమైనట్లు తెలుస్తోంది. మెజారిటీ సంఘాల అభిప్రాయాలను పరిగణనలోకి తీసుకుని ఎన్నికలు నిర్వహిస్తారా? కార్మిక సంఘాలు మెలిక పెడుతాయా? దానికి యాజమాన్యం ఎలా స్పందిస్తుంది. అనే మీమాంసకు సోమవారం తెరపడే అవకాశాలు ఉన్నాయి. 1998 సెప్టెంబరు 9న సింగరేణిలో తొలిసారిగా కార్మిక సంఘాలకు గుర్తింపు ఎన్నికలు జరిగాయి. భారతదేశ బొగ్గు పరిశ్రమలో కేవలం సింగరేణిలో మాత్రమే ఎన్నికలు జరుగుతున్నాయి. ఇప్పటికి ఐదు దఫాలు ఎన్నికలు జరిగాయి. తొలి రెండు ఎన్నికల్లో ఏఐటీయూసీ విజయం సాధించగా, మూడో దఫా ఐఎన్టీయూసీ గెలుపొందింది. నాలుగో సారి తిరిగి ఏఐటీయూసీ గెలువగా, చివరిసారిగా 2012 జూన్ 28న జరిగిన ఎన్నికల్లో తెరాస అనుబంధ తెబొగకాసం విజయం సాధించింది. ప్రస్తుత గుర్తింపు కార్మిక సంఘం తెబొగకాసం కాలపరిమితి ముగిసి ఏడాది గడిచిపోయింది. గుర్తింపు హోదా ముగియడంతో యాజమాన్యం కీలకమైన సమస్యల పరిష్కారానికి నిర్వహించాల్సిన సమావేశాలు అటకెక్కాయి.

సంఘాల మధ్య పెరిగిన వైషమ్యాలు

సింగరేణిలో గతంలో ఎన్నడూలేని విధంగా కార్మిక సంఘాల మధ్య వైషమ్యాలు పెరిగి పోయాయి. ఈసారి ఎలాగైనా విజయం సాధించాలనే తపనతో ప్రధాన కార్మిక సంఘాలు రెండేళ్లుగా గనులపై విస్తృతంగా ద్వార సమావేశాలు నిర్వహిస్తూ, కార్మికులపై పట్టుకోసం పాటుపడుతున్నాయి. ఎన్నికల్లో గెలవడమే లక్ష్యంగా కార్మిక సంఘాల మధ్య మాటల యుద్ధం



పెరిగిపోయింది. నాయకుల మధ్య అనైతిక పోటీ నెలకొంది. సింగరేణిలో సమస్యల పరిష్కారం కన్నా, ఒకరిపై ఒకరు పరస్పరం ఫిర్యాదులు చేసుకునే సంస్కృతి పెరిగింది. గోదావరిఖనిలో గుర్తింపు, ప్రాతినిధ్య సంఘాల నేతలు ఒక సమావేశంలో ఆవేశానికి గురై కొట్టుకునే స్థాయికి చేరింది. శ్రీరాంపూర్‌లోనూ పలు సందర్భాల్లో సంఘాల నాయకుల మధ్య వాగ్వాదాలు చోటు చేసుకున్నాయి. కార్మికుల సమస్యలకన్నా, సంఘాల మధ్య ఆధిపత్య పోరే సింగరేణిలో ప్రధాన భూమిక పోషిస్తోంది. ఒక సంఘానికి కార్మికుల్లో పేరు వస్తుందంటే, మరో సంఘం ఓర్చుకునే పెద్దమనస్సు నాయకుల్లో కరువైందనే ఆరోపణలు ఉన్నాయి. కార్మికులకు ఏదైనా ఒక హక్కును సాధించాలని ఒక సంఘం కోరుకుంటే, దాన్ని అడ్డుకోవడం ఎలా అని మరో సంఘం ఆలోచించే దుస్థితి సింగరేణిలో నెలకొంది.

పాత పద్ధతికే యాజమాన్యం మొగ్గు

సింగరేణిలో 1998 నుంచి అమలవుతూ వస్తున్న ప్రవర్తనా నియమావళినే కొనసాగించాలని యాజమాన్యం, గుర్తింపు కార్మిక సంఘం తెబొగకాసం, హెచ్చెమ్మెస్, సింగరేణి కోల్‌మైన్స్ లేబర్ యూనియన్ కోరుకుంటున్నాయి. మెజారిటీ సంఘాలు ప్రవర్తనా నియమావళిని మార్చాలని డిమాండ్ చేస్తున్నాయి. ప్రధానంగా గనులపై ద్వార సమావేశాలు నిర్వహించుకునే వెసులుబాటు కల్పించాలని, సభ్యత్వం నమోదు చేసుకునే అవకాశం ఇవ్వాలనే డిమాండ్ మొదటి నుంచీ వస్తోంది. వారసత్వ ఉద్యోగాలపై నిర్ణయం తీసుకున్న తర్వాతే ఎన్నికలు జరపాలంటూ సింగరేణి వారసుల సంఘం, సీఐటీయూ డిమాండ్ చేస్తున్నాయి. వారసత్వంపై నిర్ణయంతో సంబంధం లేకుండా ఎన్నికలకు వెళ్తే, ఇక భవిష్యత్తులో ఈ సమస్యపై ఎలాంటి స్పందన ఉండదనేది కార్మికుల వారసుల అభిప్రాయం. తెబొగకాసం వారసత్వ ఉద్యోగాల విషయంలో కార్మికవర్గానికి న్యాయం చేయడం ద్వారా రాష్ట్ర ముఖ్యమంత్రి ఇచ్చిన హామీని నిలబెట్టుకోవడంతోపాటు, గత ఎన్నికల్లో ఇచ్చిన హామీని నెరవేర్చామని చెప్పుకున్నట్లు అవుతుందని భావిస్తోంది. ఎన్నికల కాలపరిమితి నాలుగేళ్లకు బదులుగా రెండేళ్లు ఉండాలనే డిమాండ్‌ను నాలుగు జాతీయ సంఘాలు చేస్తున్నాయి. రెండేళ్లకోసారి ఎన్నికలంటే దాని ప్రభావం బొగ్గు ఉత్పత్తిపై పడుతుందని యాజమాన్యం భయపడుతోంది. రెండు బ్యాలెట్ల విధానం ఉండాలని మరి కొన్ని సంఘాలు డిమాండ్ చేస్తున్నాయి. ఏరియా స్థాయిలో ఒక ఓటు, కార్పోరేటు స్థాయిలో మరో ఓటు ఉంటే క్రాస్ ఓటింగ్ జరుగుతుందనే అభిప్రాయంతో కొన్ని సంఘాలు దీన్ని వ్యతిరేకిస్తున్నాయి. చివరికి ఎలాంటి మార్పులతో కార్మిక సంఘాలు ఎన్నికలకు వెళ్తాయనేది సోమవారం నాటి సమావేశంలో తేలే అవకాశం ఉంది.

కృష్ణకాలనీలో డ్రైనేజీ సమస్యలు

పగిలిపోయిన కుండీల పైకప్పులు

శ్రీరాంపూర్ గ్రామీణం, న్యూస్‌టుడే: శ్రీరాంపూర్ ఏరియా కృష్ణకాలనీలోని సింగరేణి క్వార్టర్లలలో నెలకొన్న డ్రైనేజీ సమస్యలతో కార్మిక కుటుంబాలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. క్వార్టర్ల నుంచి వచ్చే వ్యర్థ నీరంతా దూర ప్రాంతాలకు తరలించేందుకు వెనుక భాగంలో పైపులను ఏర్పాటుచేశారు. ఎప్పుడైనా పైపుల్లో మురుగునీరు నిలిచిపోతే ఆ పైపులను సరిచేసేందుకు పైపులకు మధ్యలో కుండీలను ఏర్పాటు చేసి వాటికి పైకప్పులను అమర్చారు. ప్రస్తుతం కుండీల పైకప్పులు పగిలిపోయి శిథిలావస్థకు చేరుకోవడంతో కుండీల నుంచి వ్యర్థ నీరంతా బయటకి వస్తోంది. కాలనీకి పై భాగంలో పెద్దపైపులు ఏర్పాటుచేసి కింది భాగంలో సన్నని పైపులు వేయడం వల్ల పైనుంచి వస్తున్న నీటి ఒత్తిడికి కింద ఉన్న పైపులపై పడుతోంది. దీంతో సన్నని పైపుల ద్వారా వ్యర్థ నీరు సరిగ్గా వెళ్లలేక కుండీల నుంచి బయటకు వస్తోంది. అలా బయటకు వచ్చిన వ్యర్థ నీరంతా క్వార్టర్లలోకి చేరడంతో కార్మిక కుటుంబాలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నాయి. వర్షం పడినప్పుడు వ్యర్థ నీటితో కలసి వర్షపు నీరు క్వార్టర్లలోకి చేరడంతో సమస్య మరింత తీవ్రమవుతోంది. క్వార్టర్లలో వ్యర్థ నీరు వెళ్లేందుకు డ్రైనేజీ పైపులన్నీ ఒకే మాదిరివి ఏర్పాటుచేస్తే సమస్యను అధిగమించవచ్చునని కాలనీవాసులు పేర్కొన్నారు. పగిలిపోయిన కుండీల పైకప్పుల స్థానంలో కొత్త పైకప్పులు ఏర్పాటుచేయాలని పలుమార్లు అధికారులు, సూపర్‌వైజర్ల దృష్టికి తీసుకెళ్లిన వారు పట్టించుకోవడం లేదని వారు తెలిపారు.

కాలనీ కబుర్లు


శిథిలావస్థకు చేరుకున్న కుండీల పైకప్పులు

తక్షణమే మరమ్మతులు చేయాలి: బండ శారద



కుండీల నుంచి వచ్చే వ్యర్థ నీరంతా క్వార్టర్లలోకి చేరుతుండటంతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నాం. క్వార్టర్ల వెనకాల ఏర్పాటుచేసిన డ్రైనేజీ కుండీలకు సిబ్బంది తక్షణమే మరమ్మతులు చేసి వాటికి పైకప్పులను ఏర్పాటుచేయాలి. డ్రైనేజీ పైపుల్లోంచి వ్యర్థ నీరు సక్రమంగా వెళ్లేలా నిత్యం సూపర్‌వైజర్లు, పారిశుద్ధ్య సిబ్బంది పర్యవేక్షిస్తుండాలి. కాలనీల్లో ఏర్పాటుచేసిన మురుగు నీటి కాలువలు శిథిలావస్థకు చేరడంతో వెంటనే కొత్త కాలువలను ఏర్పాటుచేసి మురుగునీరు వెళ్లేలా చర్యలు తీసుకోవాలి.


మాట్లాడుతున్న ఐఎన్టీయూసీ ఉపాధ్యక్షుడు ఎం.మల్లయ్య

కార్మికుల కుటుంబాలు మోసపోయాయి

ఐఎన్టీయూసీ ఏరియా ఉపాధ్యక్షుడు మల్లయ్య

బెల్లంపల్లి, న్యూస్‌టుడే: వారసత్వ ఉద్యోగాల పేరుతో తెరాస, తెబొగకాసం నాయకులు కార్మిక కుటుంబాలను మోసం చేశాయని ఐఎన్టీయూసీ ఏరియా ఉపాధ్యక్షుడు ముచ్చర్ల మల్లయ్య అన్నారు. ఆదివారం బెల్లంపల్లి కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఐఎన్టీయూసీ కేంద్ర నాయకులు సి.హెచ్.శంకర్, ఎం.చిన్నరాజంతో కలిసి ఆయన మాట్లాడారు. తెబొగకాసం ఇచ్చిన వాగ్దానాలతో మరచిపోయాయన్నారు. ఇలాంటి గుర్తింపు సంఘం నాయకులకు వచ్చే ఎన్నికల్లో కార్మికులు ఓట్లు వేయ వద్దని పిలుపునిచ్చారు. గనులు, విభాగాల్లో ఇప్పటికే తెబొగకాసం నాయకుల ఆగడాలు మితిమీరాయని పేర్కొన్నారు. చాలా మంది అధికారులను, కార్మికులను వారు బెదిరిస్తున్నారని ఆరోపించారు. యాజమాన్యం వైపు మొగ్గు చూపి కార్మికులకు తీరని ద్రోహం చేస్తున్నారన్నారు. సమావేశంలో నాయకులు ఎం.ఎ.నయిమ్, కె.కనకయ్య, దశరథ్, ఆర్.శ్రీనివాస్, వీనేష్, కె.ఓదెలు పాల్గొన్నారు.



ఆలోచనలకు రూపం.. ఆవిష్కరణలకు ఊతం



- విజ్ఞానానికి పదునుపెడితే.. విజయం మీదే
- ఇన్‌స్పైర్‌లో చేరేందుకు

ఈ నెల 15వరకు గడువు

ఆదిలాబాద్ అర్బన్, న్యూస్‌టుడే

మెదడులో అపార విజ్ఞానం.. ఆలోచనలకు పదునుపెడితే అద్భుతాలు సృష్టించవచ్చు. పాఠశాల దశలో ఉన్న విద్యార్థులను శాస్త్రసాంకేతిక రంగాల వైపు ఆకర్షితులను చేయాలనే ఉద్దేశంతో కేంద్రప్రభుత్వం ఏటా ఈ మనక్ (ఇన్‌స్పైర్) కార్యక్రమాన్ని చేపడుతోంది. చిట్టిబుర్రలో ఉండే మేధాసంపత్తిని వెలికితీస్తే అనేక ఆవిష్కరణలకు ప్రాణం పోయవచ్చు. నేటి బాలలే రేపటి భావి భారత శాస్త్రవేత్తలుగా ఎదిగేందుకు అవకాశం కల్పిస్తోంది జాతీయ శాస్త్రసాంకేతిక మండలి. ప్రస్తుతం దరఖాస్తు చేసుకున్న వారికి వచ్చే ఏడాది ఈ కార్యక్రమంలో పాల్గొనేందుకు అవకాశముంటుంది. ప్రభుత్వం ఈ నెల 15తేదీ వరకు గడువు విధించింది. ఈ నేపథ్యంలో ఇన్‌స్పైర్‌లో పాల్గొనే విధానం.. ప్రయోజనాలపై 'న్యూస్‌టుడే' కథనం..

ప్రాథమికోన్నత, ఉన్నత పాఠశాలల విద్యార్థుల్లో దాగి ఉన్న శాస్త్రీయత, విజ్ఞానం వెలికితీసేందుకు కేంద్రప్రభుత్వం ప్రతి ఏడాది పాఠశాలల స్థాయిలో ఇన్‌స్పైర్ మేళాను నిర్వహిస్తోంది. ప్రస్తుతం దీని పేరు మార్చి మనక్(కోటి ఆలోచనల ద్వారా జాతీయస్థాయిలో విజ్ఞాన ప్రయోగాలు)గా నామకరణం చేశారు. ఇప్పటికే ఇందులో పాల్గొనేందుకు జిల్లావ్యాప్తంగా గతేడాది 89 మంది విద్యార్థులు దరఖాస్తు చేశారు. ఈ ఏడాది అయిదుగురు మాత్రమే ఇప్పటివరకు నమోదు చేసుకున్నారు. కానీ ప్రభుత్వం ఎన్ని పాఠశాలలు ఇందుకు ఎంపికయ్యాయనే విషయం వెల్లడించలేదు. త్వరలోనే పేర్లు వెల్లడించి కార్యక్రమం నిర్వహణ స్థలాన్ని కూడా ఖరారు చేస్తామని అధికారులు చెబుతున్నారు. ఇదిలా ఉండగా తాజాగా ఈ ఏడాది దరఖాస్తులు చేసుకున్న విద్యార్థులకు వచ్చే సంవత్సరం ఇందులో పాల్గొనేందుకు ఆస్కారముంటుంది. ప్రయోగాల రూపకల్పనకు పాఠశాలకు రూ.5 వేల చొప్పున ప్రభుత్వం ఖర్చుల కింద అందజేస్తోంది. ఈ నిధులతో మౌలిక వసతులు సమకూర్చుకొని మంచి ప్రయోగాలను తయారు చేయాలని అధికారులు చెబుతున్నారు. ఇందులో ఉపాధ్యాయుల పాత్ర కూడా కీలకం కానుంది. విద్యార్థుల చేత ప్రయోగాలు చేయించి వాటిని ప్రదర్శించేందుకు అవసరమైన ప్రోత్సాహం అందించాల్సి ఉంటుంది. ఇందులో దరఖాస్తు చేసుకునేందుకు ఈ నెల 15తేదీ వరకు గడువు విధించినప్పటికీ.. ఈ సమయం మరిన్ని రోజులు పొడగించే అవకాశం ఉంటుందని అధికారవర్గాలు చెబుతున్నాయి.

ఇలా దరఖాస్తు చేసుకోవాలి

జిల్లాలోని ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలు, కస్తూర్బాగాంధీ విద్యాలయాలు, ఆదర్శపాఠశాలలు, కేంద్రీయ విద్యాలయాలు, క్రీడాపాఠశాలలతో పాటు అన్ని రకాల విద్యాసంస్థలు దరఖాస్తు చేసుకోవచ్చు. వీటి పరిధిలోని ప్రాథమికోన్నత, ఉన్నత పాఠశాలలకు మాత్రమే అవకాశముంది. ఇందులో భాగంగా గతంలో ఓటీఆర్(వన్‌టైం రిజిస్ట్రేషన్) చేసుకున్న వారు కేవలం విద్యార్థుల వివరాలు నమోదు చేయాలి. ఒకవేళ గతంలో ఓటీఆర్ చేయని పక్షంలో రెండు దశలలో నమోదు చేయాల్సి ఉంటుంది. పాఠశాలల నమోదు(స్కూల్‌రిజిస్ట్రేషన్) విద్యార్థుల నమోదు(స్టూడెంట్ నామినేషన్) చేయాల్సి ఉంటుంది. దీనికి ఇన్‌స్పైర్ అవార్డ్స్-డీఎస్‌టీ.జీఓవీ.ఇన్ అనే వెబ్‌సైట్‌లోకి లాగిన్ కావాలి. అందులో తొలుత స్కూల్ అథారిటి అనే ఆప్షన్‌ను క్లిక్ చేస్తే పాఠశాలల వివరాలు, ప్రధానోపాధ్యాయుల వివరాలు, సైన్స్ ఉపాధ్యాయుల వివరాలు నమోదు చేయాలి. అదే సమయంలో అక్కడే కనిపించే దీనిని డిస్ట్రిక్ అథారిటికి పంపించాలి. 24 గంటల్లోపు మీరు ఇచ్చిన మెయిల్‌కు యూజర్‌ఐడీ, ఒక లింక్ వస్తుంది. ఆ లింక్‌ను క్లిక్ చేసి యూజర్‌ఐడీ నమోదు చేసి 8 అక్షరాలు, అంకెలతో కూడిన పాస్‌వర్డ్ క్రియేట్ చేసుకోవాలి. దీనిన మళ్లీ స్కూల్ అథారిటీలోకి లాగిన్ కావాలి. ప్రాథమికోన్నత పాఠశాల అయితే ఇద్దరు విద్యార్థులు(6,7తరగతులు) చొప్పున, ఉన్నత పాఠశాలైతే 6తరగతి నుంచి పదో తరగతి వరకు ఒక్కొక్కరి చొప్పున వివరాలను నమోదు చేయాలి. ప్రవేశసంఖ్య, తండ్రి పేరు, తరగతి, ప్రయోగం పేరు, ప్రయోగసంక్షిప్త సమాచారం, 300పదాలతో కూడిన వర్డ్/ పీడీఎఫ్ రూపంలో(ఆంగ్లంలో) అప్‌లోడ్ చేయాల్సి ఉంటుంది. విద్యార్థి చిత్రం, బ్యాంకు ఖాతా, చరవాణి సంఖ్య, ఐఎఫ్ఎస్‌సీ కోడ్ వివరాలను పొందుపర్చి డిస్ట్రిక్ అథారిటీకి పంపించాలి.



ప్రయోగాలు చేస్తున్న విద్యార్థులు (పాతచిత్రం)

తప్పులు నమోదు చేయకూడదు

దరఖాస్తులు చేయడంలో భాగంగా ఎలాంటి తప్పులకు ఆస్కారం ఇవ్వొద్దు. ఒకసారి ఉపయోగించిన మెయిల్‌ఐడీని మరోసారి వినియోగించుకునేందుకు అవకాశముండదు. అందుకు వివరాల నమోదు సమయంలో జాగ్రత్తలు పాటిస్తూ నమోదు చేయాలి. గతంలో దరఖాస్తులు చేసుకున్న పాఠశాలల నుంచి ఇద్దరికి మాత్రమే అవకాశం ఉండేది. కానీ ఈ ఏడాది మాత్రం ప్రయోగం సంక్షిప్త సారాంశం పరిశీలిస్తారు. ప్రయోగం సరైందని భావిస్తేనే విద్యార్థుల బ్యాంకు ఖాతా సంఖ్యకు రూ.5వేలు జమచేయబడుతాయి. ఒక వేళ విద్యార్థి రాష్ట్రస్థాయికి ఎంపికైతే అదనంగా రూ.20 వేలు జమచేస్తారు. అందుకు విద్యార్థులు, ఉపాధ్యాయులు నాణ్యమైన ప్రయోగాలు ప్రదర్శించాల్సిన అవసరముంది.

పేటెంట్ హక్కులు వచ్చే ఆస్కారం

ఈ ఇన్‌స్పైర్‌లో మేళాలో పాల్గొనే విద్యార్థులు జాతీయ స్థాయిలో మంచి ప్రతిభ కనబరిస్తే ఆ ప్రయోగానికి పేటెంట్ హక్కులు లభించే ఆస్కారం ఉంది. జాతీయస్థాయిలో వెయ్యి ప్రాజెక్టుల ప్రదర్శనకు అవకాశం ఉండగా.. ఇందులో 60 మందిని మాత్రమే ఎంపిక చేస్తారు. ఇలా ఎంపికైన విద్యార్థులకు నేషనల్ ఇన్నోవేషన్ ఫౌండేషన్(ఎన్ఐఎఫ్) విద్యార్థులకు హక్కులు కల్పిస్తారు. ప్రయోగం వినూత్నంగా ఉండటంతో పాటు సమస్యకు పరిష్కారం కనుగొనే విధంగా, సాంకేతిక అంశాలను క్రోడీకరించి విద్యార్థి స్థాయికి తగ్గట్లుగా ఉండాల్సి ఉంటుంది.

ఈ ఏడాది అంశాలివే..

మనక్‌లో భాగంగా జాతి నిర్మాణానికి సైన్స్, గణితం అంశాన్ని ప్రధానంగా తీసుకోవాల్సి ఉంటుంది. జాతీయస్థాయిలో ప్రధానాంశాలైన మేకిన్‌ఇండియా, డిజిటల్ ఇండియా, స్వచ్ఛభారత్, స్వస్త్ భారత్‌తో పాటు ఆరోగ్య, పర్యావరణ, సైన్స్‌లో వినూత్నప్రయోగాలు, గణితంలో కొత్త ఆలోచనలు, రవాణ అంశాలు, తదితర అంశాలపై ప్రయోగాలు ప్రదర్శించాల్సి ఉంటుంది.



విద్యార్థులకు ప్రయోజనకరం

- రఘురమణ, జిల్లా సైన్స్ అధికారి

విద్యార్థులు వారి ఆలోచనలను ఆవిష్కరణ రూపంలో ప్రదర్శించేందుకు ఇది చక్కటి అవకాశం. అంతర్జాలంలోని పాఠశాలల పట్టికలో పాఠశాలల పేర్లు లేనియెడల వారు అదర్స్(ఇతరములు) అనే ఆప్షన్‌కు వెళ్లి నమోదు చేసుకోవాలి. ఈ రెండు స్థాయిలో పాఠశాల రిజిస్ట్రేషన్, విద్యార్థి నామినేషన్లు 15వ తేదీలోపల పూర్తిచేయాలి. ప్రయోగాల కోసం అంతర్జాలంలో గల వివిధ పాఠశాలల ఉపాధ్యాయులకు సంబంధించిన వెబ్‌సైట్‌లో ప్రయోగాల వివరాలు కూడా ఉంటాయి. వీటిని వినియోగించుకోవచ్చు. నమోదు సమయంలో సందేహాలు ఉంటే ఈ చరవాణి సంఖ్యను 94400 60288 సంప్రదించాలి.



దరఖాస్తు చేసుకోవాలి

- కె.లింగయ్య, జిల్లా విద్యాశాఖాధికారి

జిల్లాలోని అన్ని పాఠశాలలు ఇన్‌స్పైర్‌లో నమోదు చేసుకోవాలి. నాణ్యత కలిగిన ప్రయోగాలను ప్రదర్శించేటట్లు ఉపాధ్యాయులు విద్యార్థులకు అవసరమైన ప్రోత్సాహం అందించాలి. ఈ ఏడాది ఇప్పటి వరకు చాలా తక్కువ మంది విద్యార్థులు పేర్లు నమోదు చేసుకున్నారు. ఉపాధ్యాయులు చొరవ తీసుకొని ఇందులో పేర్లు నమోదు చేసుకునేలా చూడాలి. గతేడాది దరఖాస్తులు చేసుకున్న వారు ఈ ఏడాది చేయనవసరం లేదు. ఇప్పటివరకు నమోదు చేయని పాఠశాలలు తాజాగా దరఖాస్తులు చేసుకోవాలి.

శాంతిని కాపాడుదాం.. సమైక్యతను చాటుదాం

భైంసా, న్యూస్‌టుడే: భైంసా పట్టణంలో శాంతిని కాపాడుతూ సమైక్యతను చాటుదామని భైంసా పట్టణానికి చెందిన ఇరువర్గాల మతపెద్దలు, అఖిలపక్ష నాయకులు పిలుపునిచ్చారు. జమియతే ఉల్మా హింద్ జాతీయస్థాయి శాంతి ర్యాలీ పిలుపు మేరకు ఆ సంస్థ పట్టణశాఖ ఆధ్వర్యంలో ఆదివారం భైంసాలో పట్టణ ముస్లింలు భారీ శాంతి ర్యాలీ నిర్వహించారు. శాంతి, సమైక్యత, జాతీయ సందేశ యువత నినాదాలు, జాతీయ పతాకం, సంస్థజెండా, ఫ్లకార్డుల ప్రదర్శనతో ప్రధాన రహదారులు మార్మోగాయి. అనంతరం స్థానిక రోడ్లు భవనాలశాఖ అతిథి గృహం వద్ద బహిరంగ సమావేశం నిర్వహించారు. కార్యక్రమంలో జమియతే ఉల్మాహింద్ జిల్లా అధ్యక్షుడు ముక్తి అబ్దుల్‌ఘనీ, ఇరువర్గాల మతపెద్దలు మౌలానా షాహిద్, మహ్మద్ ఫహబాద్‌ఖాస్మి, బబ్రుమహారాజ్(విజయ్‌కుమార్) అఖిలపక్ష నాయకులు ఫైజుల్లాఖాన్, ఏజాజ్ అహ్మద్‌ఖాన్, రామారావుపటేల్, డాక్టర్ దామోదర్ రెడ్డి, ఓంప్రకాష్‌లడ్డా, సి.శంకర్, విలాస్‌గాదేవార్, గిరిధర్ జంగ్మేలు పాల్గొని ప్రసంగించారు. సర్వమతాలతో కూడిన భారతావని ప్రపంచంలో శాంతి, సమైక్యతకు చిహ్నామన్నారు. వివిధ మతాల ప్రజలు ఎంతో కలిసిమెలసి జీవిస్తూ దేశ ఔన్నత్యాన్ని చాటిచెపుతున్నారన్నారు. ఇది నిరంతరం కొనసాగాల్సిన అవసరం ఉందన్నారు. భైంసా పట్టణ ఇరువర్గాల ప్రజలు ఎంతో అన్యోన్యంగా కలిసి ఉంటున్నప్పటికీ గతంలో చోటుచేసుకున్న పలు సంఘటనలు మచ్చలుగా ముద్రపడ్డాయని విచారం వ్యక్తం చేశారు. ఇప్పుడు ఆ పరిస్థితులకు దూరంగా ఉంటున్నారని పేర్కొన్నారు. అంతే కాకుండా పండగలు, పబ్బాల సందర్భంగా ఒకరి మనోభావాలు మరొకరు గౌరవించుకొని ఇచ్చిపుచ్చుకునే ధోరణిలో కలిసి నిర్వహించుకోవడం ఎంతో అభినందనీయమన్నారు. వ్యాపారాలు, వివిధ వృత్తులు కలిసిమెలిసి చేసుకుంటున్నారన్నారు. వివిధ ప్రమాదాలు, ప్రాణాపాయా సందర్భాల్లో పట్టణానికి చెందిన ఇరువర్గాల యువత కులమత భేదాలకు చోటు ఇవ్వకుండా ఎవరికి అని అడగకుండానే పిలవగానే రక్తదానం చేసి ప్రాణాలు కాపాడుతున్న సందర్భాలు అనేకమన్నారు. అప్పుడు ఏ మతం వారిలో ఎవరి రక్తం కలుస్తుందో ఎవరు ప్రాణాలు నిలబెడుతున్నారో అర్థం చేసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. అటువంటప్పుడు ఈ కులమతాలతో భేదాభిప్రాయాలు ఎందుకని ప్రశ్నించారు. ఈ అన్యోతను నిరంతరం కాపాడుకుంటూ భైంసా పట్టణంపై జాతీయ స్థాయిలో నెలకొన్న చెడ్డపేరును శాశ్వతంగా చెరిపేసుకొని దేశానికి ఆదర్శంగా నిలుద్దామని చాటి చెప్పారు. దేశంలో ఎన్ని మతాలు, కులాలు ఉన్నా అందరూ భారత రాజ్యాంగం ప్రకారం నడచుకోవాల్సిందేనని, పరదేశాల దాడులను, కుటిలయుక్తులను ఐక్యతతో అడ్డుకుని మన జాతీయతాను నిరూపించుకుందామని వివరించారు.



భైంసాలో ఐబీ వద్ద శాంతి, సమైక్య బహిరంగ సమావేశంలో మాట్లాడుతున్న ఇరువర్గాల నాయకులు



భైంసా ప్రధాన రహదారులపై జమియతే ఉల్మాహింద్ ర్యాలీలో పాల్గొన్న ముస్లిం యువత

రెనె ఆసుపత్రి ప్రారంభం

రాంపూర్(కరీంనగర్), న్యూస్‌టుడే: సామాన్యులకు అందుబాటులో అసమాన వైద్యం అనే లక్ష్యంతో కరీంనగర్‌లోని ఇందిరానగర్‌లో అధునాతనంగా ఏర్పాటు చేసిన రెనె ఆసుపత్రిని ఆదివారం రాష్ట్ర వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి కె.లక్ష్మారెడ్డి ప్రారంభించారు. అనంతరం ఆయన ఆసుపత్రిలో జ్యోతి ప్రజ్వలన చేశారు. ఆసుపత్రిలో ఏర్పాటు చేసిన పలు విభాగాలను మంత్రులు లక్ష్మారెడ్డి, జోగు రామన్న, ఈటల రాజేందర్ ప్రారంభించారు. అధునాతన రీతిలో ఏర్పాటు చేసిన వైద్య సదుపాయాలు, వైద్యులు, వైద్య పరికరాలు, చికిత్స విధానాలు వంటి వాటిని పరిశీలించి ఆసుపత్రి యాజమాన్యాన్ని అభినందించారు. ప్రారంభోత్సవానికి వచ్చిన మంత్రులు, ఎంపీ, ఎమ్మెల్యేలు, అధికారులకు ఆసుపత్రి యాజమాన్యం ఘనంగా స్వాగతం పలికింది. కార్యక్రమంలో కరీంనగర్ ఎంపీ బోయినపల్లి వినోద్‌కుమార్, ఎమ్మెల్యే గంగుల కమలాకర్, చొప్పదండి, మెట్‌పల్లి ఎమ్మెల్యేలు బొడిగె శోభ, కె.విద్యాసాగర్‌రావు, ఎమ్మెల్సీలు నారదాసు లక్ష్మణ్‌రావు, కె.సంతోష్‌కుమార్, మైనారిటీ ఫైనాన్స్ కార్పొరేషన్ ఛైర్మన్ అక్బర్‌హుస్సేన్, ఐడీసీ ఛైర్మన్ ఈద శంకర్‌రెడ్డి, మేయర్ రవీందర్‌సింగ్, మాజీ ఎమ్మెల్యే గుజ్జుల రామకృష్ణారెడ్డి, భాజపా జిల్లా మాజీ అధ్యక్షుడు మీస అర్జున్ రావు, డీఎంహెచ్‌వో డాక్టర్ రాజేశం, రెనె ఆసుపత్రి ఛైర్మన్ డాక్టర్ బంగారి స్వామి, మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ బంగారి రజనిప్రియదర్శిని, వైస్ ఛైర్మన్ పెద్దపల్లి శివరంజన్, సీఈవో రేగులపాటి మహేశ్‌రావు తదితరులు పాల్గొన్నారు.



ఆసుపత్రిని ప్రారంభిస్తున్న వైద్య, ఆరోగ్యశాఖ మంత్రి లక్ష్మారెడ్డి



ఆధునిక కాలంలో సార్వభౌమ దేశాలన్నింటిలోనూ కేంద్ర బ్యాంక్‌ను ఒక ముఖ్య ద్రవ్య సంస్థగా భావిస్తున్నారు. ఆ దేశాల్లో జరిగే అన్ని బ్యాంకింగ్ కార్యకలాపాలను అది నియంత్రిస్తుంది. దేశ ఆర్థిక విధానాలను అమలు పరచడంలో కేంద్ర బ్యాంకు ప్రముఖ పాత్ర వహిస్తుంది. మన దేశంలో స్వాతంత్ర్యానంతరం ప్రణాళికాబద్ధమైన ఆర్థికాభివృద్ధిని త్వరితగతిన సాధించడానికి ప్రభుత్వ స్వాధీనంలో ఉండే కేంద్ర బ్యాంక్ అవసరమని భావించి, ఆర్‌బీఐని ఏర్పాటు చేశారు.

ప్రతిభ

అంతిమ రుణదాత ఎవరు...?

జనరల్ స్టడీస్
ఇండియన్ ఎకానమీ



రచయిత
-సి.హెచ్.వెంకట్ రెడ్డి
అసిస్టెంట్ ప్రొఫెసర్

భారత రిజర్వ్ బ్యాంక్, ద్రవ్య విధానం

ఆర్థిక వ్యవస్థ ఉత్పాదక రంగంలో అవసరమైన పెట్టుబడులను పొదుపు ద్వారా సమీకరించడంలో బ్యాంకులు కీలక పాత్ర పోషిస్తున్నాయి. ఆర్థిక వ్యవస్థలోని వివిధ రంగాలకు అవసరమైన పెట్టుబడులను అందించడానికి వాణిజ్య బ్యాంకులు పరపతిని సృష్టిస్తున్నాయి. ఈ ప్రక్రియలో అప్పుడప్పుడు వ్యాపార కార్యకలాపాల్లో వచ్చే ఒడిదొడుకుల ఫలితంగా వ్యాపార చక్రాలు ఏర్పడతాయి. ద్రవ్యోల్బణం, నిరుద్యోగ సమస్యలు కూడా తలెత్తుతాయి. ధరల స్థాయుల్లోని ఒడిదొడుకులను అదుపులో పెట్టడానికి పరపతి, ద్రవ్య పరిమాణాలను నియంత్రించడం అవసరం. కాగితపు ద్రవ్యం, దాని మార్పిడి రేటును స్థిరీకరించడం కూడా అవసరం. తద్వారా మొత్తం బ్యాంకింగ్ వ్యవస్థ, ద్రవ్య వ్యవస్థ చివరికి ఆర్థికాభివృద్ధికి దారితీయాలి. దీన్ని సాధించడానికి, బ్యాంకింగ్ వ్యవస్థను నియంత్రించడానికి అధికారం కలిగి ఉన్న అత్యున్నత సంస్థ అవసరం. భారతదేశంలో భారత రిజర్వ్ బ్యాంక్ అనే కేంద్ర బ్యాంకు ఈ కార్యకలాపాలను నిర్వహిస్తుంది.

పుట్టు పూర్వోత్తరాలు

మొట్టమొదటి కేంద్ర బ్యాంక్ 1656 లో స్వీడన్ రిక్స్ బ్యాంకు స్థాపనతో మొదలైనా, కేంద్ర బ్యాంక్ అనే భావన ఈ మధ్యకాలంలో బాగా ప్రసిద్ధి చెందింది. 1694 లో స్థాపించిన 'బ్యాంక్ ఆఫ్ ఇంగ్లండ్' ఒక కేంద్ర బ్యాంక్ నిర్వహించాల్సిన అన్ని విధులను నిర్వహించింది. బ్యాంక్ ఆఫ్ ఇంగ్లండ్‌ను అనుసరించి 19 వ శతాబ్దంలో యూరప్‌లో మరెన్నో కేంద్ర బ్యాంకులు పుట్టుకొచ్చాయి.

1800 లో స్థాపించిన 'బ్యాంక్ ఆఫ్ ఫ్రాన్స్' దేశ ఆర్థిక వ్యవస్థకు సంబంధించిన అన్ని కార్యకలాపాలను నిర్వహించింది. బ్యాంక్ ఆఫ్ నెదర్లాండ్స్‌ను 1814 లో, 'బ్యాంక్ ఆఫ్ రష్యా'ను 1860 లో ఏర్పాటు చేశారు. దేశీయ ద్రవ్య పద్ధతిని క్రమపరచడానికి 1882 లో 'బ్యాంక్ ఆఫ్ జపాన్'ను స్థాపించారు. 'ఇటలీ సెంట్రల్ బ్యాంకు' 1893 లో ఏర్పడగా, స్విస్ జాతీయ బ్యాంకు 1907 లో స్థాపితమైంది. ప్రపంచంలో అతి పెద్ద పెట్టుబడిదారీ దేశమైన అమెరికాలో 'ఫెడరల్ రిజర్వ్ బ్యాంక్'ను 1913 లో, కెనడాలో 1934 లో స్థాపించారు.

1920 లో బ్రెస్సెల్స్‌లో జరిగిన అంతర్జాతీయ విత్త సమావేశంలో కేంద్ర బ్యాంకు లేని దేశాల్లో వీలైనంత తొందర్లో కేంద్ర బ్యాంకులను స్థాపించాలని తీర్మానించారు. దీనికి అనుగుణంగా చాలా దేశాల్లో కేంద్ర బ్యాంకులను స్థాపించారు.

కేంద్ర బ్యాంకు నిర్వచనం

కేంద్ర బ్యాంకు నిర్వచనం అది నిర్వహించే విధులను అనుసరించి ఉంటుంది. కేంద్ర బ్యాంకు విధులు వివిధ దేశాల్లో వివిధ రకాలుగా ఉంటాయి. ఒకే దేశంలో వివిధ కాలాల్లో వివిధ రకాలుగా ఉంటాయి. అందువల్ల కేంద్ర బ్యాంకుకు అందరికీ ఆమోదయోగ్యమైన నిర్వచనాన్ని ఇవ్వడం కష్టం.

- కేంద్ర బ్యాంకు ప్రధానమైన విధి స్థిరత్వాన్ని కాపాడటం. అంటే ద్రవ్య ప్రవాహాన్ని నియంత్రించడం. - కిచ్, ఎల్‌కిన్
- ప్రజల శ్రేయస్సు దృష్ట్యా ఆర్థిక వ్యవస్థలోని ద్రవ్య పరిమాణాల పెరుగుదల, తరుగుదలను అజమాయిషీ చేయడం కేంద్ర బ్యాంకు ముఖ్య విధి - కెంట్
- కేంద్ర బ్యాంకు అనేది వాణిజ్య బ్యాంకులకు అంతిమంగా రుణాలిచ్చి ఆదుకునే వ్యవస్థ - హాట్రే
- ద్రవ్య విధానాన్ని అమలు పరచడం కేంద్ర బ్యాంకు ముఖ్యవిధి - సేయర్స్
- కేంద్ర బ్యాంకు ద్రవ్య, బ్యాంకింగ్ నిర్మాణంలో శిఖరం ఆక్రమిస్తున్న బ్యాంకు. ఇది కరెన్సీ నోట్లను జారీ చేయడంలో గుత్తాధిపత్యాన్ని కలిగి ఉండటంతోపాటు అంతిమ రుణదాతగా వ్యవహరిస్తుంది - డికాక్

భారత రిజర్వ్ బ్యాంక్

☆ భారతదేశ కేంద్ర బ్యాంక్ రిజర్వ్ బ్యాంక్. దీన్ని RBI చట్టం 1934 కు అనుగుణంగా 1935 ఏప్రిల్ 1 న రూ.5 కోట్ల మూలధనంతో వాటాదార్ల బ్యాంకుగా (Share holders bank) స్థాపించారు.

☆ 1949 జనవరి 1 న రిజర్వ్ బ్యాంక్‌ను జాతీయం చేశారు. ప్రారంభంలో రిజర్వ్ బ్యాంక్ కేంద్ర కార్యాలయం కలకత్తాలో ఉండేది. 1937 లో దీన్ని శాశ్వతంగా ముంబయికి మార్చారు. సమర్థవంతంగా విధులను నిర్వహించడానికి వీలుగా కోల్‌కతా, దిల్లీ, బెంగళూరు, నాగ్‌పుర్, చెన్నై, హైదరాబాద్, పట్నా నగరాల్లో శాఖలను ఏర్పాటు చేశారు. రిజర్వ్ బ్యాంక్ గవర్నర్ ఛైర్మన్‌గా వ్యవహరిస్తారు. నలుగురికి మించకుండా ఉపగవర్నర్లు ఉంటారు. ఆర్‌బీఐ ప్రస్తుత గవర్నర్ ఉర్జిత్ పటేల్.

ఆర్‌బీఐ లక్ష్యాలు

ఎ) కరెన్సీని క్రమబద్ధం చేయడం
బి) ఆర్థిక వ్యవస్థలో ద్రవ్య స్థిరత్వాన్ని, సుస్థిరతను సాధించడం
సి) పటిష్ఠమైన ద్రవ్య విధానాన్ని అమలుపరుస్తూ, పరపతిని నియంత్రించడం ద్వారా ద్రవ్యోల్బణాన్ని నియంత్రించడం.
డి) దేశంలో వాణిజ్య బ్యాంకులకు స్నేహితుడిగా, తత్వవేత్తగా, మార్గదర్శకుడిగా వ్యవహరించడం.
ఇ) దేశవ్యాప్తంగా ఒకే రీతిలో పరపతి విధానాన్ని అమలు చేయడం.
ఎఫ్) దేశ ఆర్థిక, కోశ విధానాల్లో ప్రభుత్వానికి సలహాదారుగా వ్యవహరించడం.

ఆర్‌బీఐ విధులు

ఆదర్శమైన ఒక కేంద్ర బ్యాంక్ నిర్వహించే అన్ని ప్రాచీన, ఆధునిక విధులను భారత రిజర్వ్ బ్యాంక్ నిర్వహిస్తుంది. భారత రిజర్వ్ బ్యాంక్ చట్టం 1934 ప్రకారం ఆర్‌బీఐ ఈ కింది విధులను నిర్వహిస్తుంది.

1. ద్రవ్యాన్ని ముద్రించి, చలామణి చేసే గుత్తాధిపత్యం:

భారత రిజర్వ్ బ్యాంక్ చట్టం 1934 సెక్షన్ 22 ప్రకారం కరెన్సీ నోట్లను ముద్రించే గుత్తాధిపత్య అధికారం భారత రిజర్వ్ బ్యాంకుకు ఉంటుంది. రెండు రూపాయల కరెన్సీ నుంచి రూ.2 వేల నోట్ల వరకు ఆర్‌బీఐ ముద్రించి, పంపిణీ చేస్తుంది.

☆ ఒక రూపాయి నోటు, ఒక రూపాయి నాణేలను భారత ప్రభుత్వ ఆర్థిక మంత్రిత్వ శాఖ జారీ చేసినా, వాటి పంపిణీ బాధ్యత మాత్రం ఆర్‌బీఐదే.

☆ 1956 కు ముందు ఆర్‌బీఐ కరెన్సీ నోట్ల జారీకి అనుపాత నిల్వల పద్ధతిని పాటించింది. 1956 లో అనుపాత నిల్వల పద్ధతిని రద్దు చేసి, 'కనిష్ఠ నిల్వల పద్ధతి' (Minimum Reserve System) ప్రవేశపెట్టింది.

☆ కరెన్సీ జారీకీ రూ. 400 కోట్లు కనీస నిల్వలుగా నిర్ణయించారు. ఇందులో రూ.200 కోట్ల మేర బంగారం, రూ.200 కోట్ల విదేశీ మారక ద్రవ్యం ఉండాలి. 1957 లో కరెన్సీ నిల్వల పరిమాణాన్ని రూ.400 కోట్ల నుంచి రూ. 200 కోట్లకు తగ్గించారు. ఇందులో రూ. 115 కోట్ల మేరకు బంగారం నిల్వలు, రూ. 85 కోట్ల మేరకు విదేశీ మారక ద్రవ్యం ఉండాలి.

2. ప్రభుత్వ బ్యాంకు:

ఆర్‌బీఐ నిర్వహించే రెండో ముఖ్య విధి- ప్రభుత్వ బ్యాంకుగా వ్యవహరించడం. కేంద్ర ప్రభుత్వానికి, జమ్మూ కశ్మీర్ రాష్ట్రాన్ని మినహాయించి మిగిలిన అన్ని రాష్ట్ర ప్రభుత్వాలకు ప్రభుత్వ బ్యాంకుగా, ప్రభుత్వ ఏజెంటుగా ఇది వ్యవహరిస్తుంది. ఆర్థిక, ద్రవ్య విధానాల విషయాల్లో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు సలహాదారుగా ఉంటుంది. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల తరపున రుణాలను స్వీకరిస్తుంది. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు 90 రోజుల కాలపరిమితితో స్వల్పకాలిక రుణాలను మంజూరు చేస్తుంది. వీటిని 'వేస్ అండ్ మీన్స్' అడ్వాన్స్ అంటారు. కొన్ని అత్యవసర పరిస్థితుల్లో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు ఓవర్ డ్రాఫ్ట్ సౌకర్యాన్ని కూడా కల్పిస్తుంది.

3. బ్యాంకులకు బ్యాంకు:

వాణిజ్య బ్యాంకులకు నాయకత్వం వహించి, వాటి కార్యకలాపాలను నియంత్రిస్తుంది. వాణిజ్య బ్యాంకులు తమ లావాదేవీలను ఎప్పటికప్పుడు ఆర్‌బీఐకి పంపాల్సి ఉంటుంది. ఒక కొత్త బ్యాంకు ఆవిర్భవించాలన్నా, ఒక కొత్త శాఖను ఏర్పాటు చేయాలన్నా వాణిజ్య బ్యాంకులు ఆర్‌బీఐ నుంచి లైసెన్సు పొందాల్సి ఉంటుంది.

4. అంతిమ రుణదాత:

అర్హత కలిగిన బిల్లులను రీ-డిస్కౌంట్ చేయటం ద్వారా గానీ, అర్హమైన సెక్యూరిటీల మీద రుణాలు, అడ్వాన్సుల రూపంలో వాణిజ్య బ్యాంకులు రిజర్వ్ బ్యాంక్ నుంచి ఆర్థిక సహాయం పొందవచ్చు. బ్యాంకింగ్ వ్యవస్థలో సంక్షోభం ఏర్పడే పరిస్థితుల్లో వాణిజ్య బ్యాంకులను ఆదుకోవటానికి ఆర్‌బీఐ అందుబాటులో ఉంటుంది. అందుకే ఆర్‌బీఐని అంతిమ రుణదాత అంటారు.

5. పరపతి నియంత్రణ ద్వారా ఆర్థిక స్థిరత్వం:

వాణిజ్య బ్యాంకులు సృష్టించే పరపతి పరిమాణం ఆర్థిక వ్యవస్థలో ద్రవ్యోల్బణ, ప్రతిద్రవ్యోల్బణానికి దారితీసి ఒడిదొడుకులు ఏర్పడవచ్చు. పరిమాణాత్మక, గుణాత్మక పరపతి నియంత్రణ సాధనాలను ఉపయోగించడం ద్వారా ఆర్‌బీఐ పరపతి నియంత్రణ చేస్తుంది.

6. అంతర్జాతీయ ద్రవ్యనిధుల పరిరక్షణ:

విదేశీ ద్రవ్య వ్యవహారాలన్నీ ఆర్‌బీఐ ద్వారానే నడుస్తాయి. అంతర్జాతీయ చెల్లింపుల శేషంలో ఏర్పడే లోటును పూరించడానికి విదేశీ మారకంగా ఉపయోగించే బంగారు నిల్వలను, విదేశీమారక ద్రవ్య నిల్వలను పరిరక్షించడం ఆర్‌బీఐ విధుల్లో ఒకటి.

7. క్లియరింగ్ హౌస్‌ల నిర్వహణ:

బ్యాంకుల నిత్యావసరాల్లో పనులను సులభతరం చేసే నిమిత్తం కొన్ని ముఖ్య కేంద్రాల్లో ఆర్‌బీఐ క్లియరింగ్ హౌస్‌లను నిర్వహిస్తోంది. క్లియరింగ్ హౌస్‌ల ద్వారా జరిగిన వ్యవహారాల వల్ల ఏయే వాణిజ్య బ్యాంకులు ఎక్కువ రుణాలు ఇస్తున్నాయో ఆర్‌బీఐకి తెలుస్తుంది.

8. పర్యవేక్షక విధులు:

భారతదేశ బ్యాంకింగ్ వ్యవస్థలో రిజర్వ్ బ్యాంకు శిఖరాగ్ర సంస్థ. బ్యాంకింగ్ సంస్థలపై నియంత్రణ, పర్యవేక్షణ ద్వారా డిపాజిటర్ల ప్రయోజనాలను కాపాడుతుంది. ఆర్థిక వ్యవస్థలో మోసపూరిత కార్యకలాపాల నియంత్రణకు అవసరమైన విధివిధానాలను అమలుపరచడం ద్వారా బ్యాంకు నిధులు సమర్థవంతంగా ఆర్థికాభివృద్ధికి ఉపయోగపడేలా చూస్తుంది.

9. అభివృద్ధిపరమైన విధులు:

భారతీయ రిజర్వ్ బ్యాంక్ అనేక అభివృద్ధిపరమైన, ప్రగతి పూర్వకమైన విధులను నిర్వహిస్తుంది. వ్యవసాయ, పారిశ్రామిక రంగాల అభివృద్ధికి, అవస్థాపన సౌకర్యాల కల్పనకు ప్రత్యక్షంగా, పరోక్షంగా అవసరమైన చర్యలను ఆర్‌బీఐ చేపడుతుంది.

☆ వ్యవసాయ, గ్రామీణాభివృద్ధి కోసం 1963 లో వ్యవసాయ పునఃవిత్త కార్పొరేషన్‌ను, 1982 లో నాబార్డ్‌ను స్థాపించారు.

☆ పారిశ్రామికాభివృద్ధి సాధించడానికి 1948 లో భారత పారిశ్రామిక విత్త కార్పొరేషన్‌ను, 1953 లో రాష్ట్ర విత్త కార్పొరేషన్‌లు, 1964 లో భారత పారిశ్రామిక అభివృద్ధి బ్యాంకు (ఐడీబీఐ), భారతదేశ యూనిట్ ట్రస్ట్ (యూటీఐ)ను ఆర్‌బీఐ స్థాపించింది.

ఆర్‌బీఐ ద్రవ్యవిధానం

ఆర్థిక వ్యవస్థలో ద్రవ్య పరిమాణం ముఖ్యంగా పరపతి రూపంలో బ్యాంకులు సృష్టించే ద్రవ్యం ఆర్థికాభివృద్ధికి తోడ్పడుతుంది. కానీ, అదే సమయంలో ద్రవ్యోల్బణం, స్పెక్యులేటివ్ కార్యకలాపాలకు, ఆదాయ అసమానతలు పెరగడానికి, వ్యాపార చక్రాలు ఏర్పడటానికి ద్రవ్య పరిమాణం కారణం అవుతుంది. కాబట్టి ఈ సమస్యలను అధిగమించి, నిర్దిష్ట లక్ష్యాలను సాధించడానికి భారత రిజర్వ్ బ్యాంక్ ద్రవ్య విధానాన్ని అమలు చేస్తుంది.

ద్రవ్య విధానం ముఖ్య లక్ష్యాలు:

ఎ) ధరల స్థాయి నియంత్రణ, వ్యాపార చక్రాల నియంత్రణ
బి) సంపూర్ణ ఉద్యోగిత సాధించడం
సి) త్వరిత ఆర్థికాభివృద్ధికి తోడ్పడటం
డి) ఆదాయ అసమానతలు తగ్గించడం
ఇ) విదేశీ మారకపు రేట్ల స్థిరత్వానికి కృషి చేయడం
ఎఫ్) చెల్లింపుల శేషంలో సమతౌల్యం సాధించడం
జి) ప్రాంతీయ సమానాభివృద్ధికి కృషి చేయడం

ద్రవ్య విధాన/ పరపతి నియంత్రణ సాధనాలు

రిజర్వ్ బ్యాంక్ ద్రవ్య పరిమాణం, ఉపయోగాలను నియంత్రించడానికి చేపట్టే విధానాన్నే 'ద్రవ్యవిధానం' అంటారు. ద్రవ్య విధాన సాధనాలు లేదా పరపతి నియంత్రణ సాధనాలు రెండు రకాలు: అవి.

1. పరిమాణాత్మక పరపతి నియంత్రణ సాధనాలు
2. గుణాత్మక పరపతి నియంత్రణ సాధనాలు

☆ పరిమాణాత్మక పరపతి నియంత్రణలో భాగంగా రిజర్వ్ బ్యాంక్ దేశంలో పరపతి పరిమాణాన్ని, ద్రవ్య సరఫరాను నియంత్రిస్తుంది.

☆ గుణాత్మక పరపతి విధానం అంటే పరపతి, ద్రవ్య సరఫరా ఉపయోగాన్ని నియంత్రించడం. దీనికోసం మార్జిన్లను మార్చడం, విచక్షణాత్మక వడ్డీరేటు, వినియోగదారుల పరపతి నియంత్రణ, పరపతి రేషనింగ్, నైతికోద్బోధ, ప్రత్యక్ష చర్యలు లాంటి విధానాలను ఆర్‌బీఐ పాటిస్తుంది.

ఉద్యోగాలు Jobs

గెస్ట్ ఫ్యాకల్టీ

హైదరాబాద్‌లోని తెలంగాణ ట్రైబల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ ఎడ్యుకేషనల్ ఇన్‌స్టిట్యూషన్స్ సొసైటీ కింది పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.

- ఖాళీలు: గెస్ట్ ఫ్యాకల్టీ/ పార్ట్ టైమ్ లెక్చరర్
- సబ్జెక్టులు: తెలుగు, ఇంగ్లిష్, హిస్టరీ, ఎకనామిక్స్, పొలిటికల్ సైన్స్, మ్యాథమెటిక్స్, ఫిజిక్స్, కెమిస్ట్రీ, స్టాటిస్టిక్స్, కంప్యూటర్ సైన్స్, ఎలక్ట్రానిక్స్, బోటనీ, జువాలజీ, మైక్రోబయాలజీ, బయో టెక్నాలజీ, కామర్స్
- అర్హత: సంబంధిత సబ్జెక్టులో కనీసం 55 శాతం మార్కులతో మాస్టర్స్ డిగ్రీ ఉత్తీర్ణులై ఉండాలి. నెట్/ సెట్, ఎంఫిల్/ పీహెచ్‌డీ ఉన్నవారికి ప్రాధాన్యం లభిస్తుంది.
- ఎంపిక: అకడెమిక్ మెరిట్, డెమో/ ఇంటర్వ్యూ ఆధారంగా.
- దరఖాస్తు: ఆన్‌లైన్‌లో. చివరి తేది: 18 ఆగస్టు

వెబ్‌సైట్: www.tgtwgurukulam.telangana.gov.in

IBPS - RRBs Recruitment

No. of Questions: 80 | Maximum Marks: 80 | Time: 45 Mts.

ప్రతిభ

IBPS Officers Prelims Model Paper - 2017

Reasoning Ability

Directions (1-5): In each of the following questions, relationship between different elements is shown in the statements. The statements are followed by two Conclusions numbered I and II. Study the Conclusions based on the given statements and mark the appropriate answer: Give answer

1) If both the Conclusion I and Conclusion II are true
2) If either Conclusion I or Conclusion II is true
3) If neither Conclusion I nor Conclusion II is true
4) If only Conclusion I is true
5) If only Conclusion II is true

1. Statements: $A \le R \le N = G \ge T > S$
Conclusions: I. $A < S$ II. $A = S$

(2 - 3):
Statements: $C > R \le E = T$; $R < Y$; $U \ge E$

2. Conclusions: I. $C > Y$ II. $U \ge Y$

3. Conclusions: I. $U \ge R$ II. $T \le U$

(4-5):
Statements: $P \ge R = B \le S$; $C \le B > Z$

4. Conclusions: I. $Z = P$ II. $S \le Z$

5. Conclusions: I. $C < S$ II. $C = S$

Directions (6 - 7): These questions are based on the position of English alphabets.

6. Four of the following five are alike in a certain way and so form a group. Which is the one that does not belong to the group?
1) LOJ 2) FID 3) RUP
4) ILN 5) CFA

7. Which of the following will be the next letter in the following letter series?
B C E H L ?
1) Q 2) P 3) O
4) Cannot be determined 5) None of these

Directions (8 - 10): Study the following information to answer the given questions:

A building has seven floors numbered one to seven, in such a way that the ground floor is numbered one, the floor above it, number two and so on such that the topmost floor is numbered seven. One out of seven people viz. A, B, C, D, E, F and G lives on each floor. A lives on fourth floor. E lives on the floor immediately below F's floor. F does not live on the second or the seventh floor. C does not live on an odd numbered floor. B does not live on a floor immediately above or below C's floor. D does not live on the top-most floor. G does not live on any floor below E's floor.

8. Who lives on the topmost floor?
1) B 2) C 3) E 4) G
5) Cannot be determined

9. Who lives immediately above D's floor?
1) A 2) B 3) C 4) F 5) G

10. Four of the following five are alike in a certain way and so form a group. Which is the one that does not belong to that group?
1) F 2) D 3) B 4) G 5) C

Directions (11 - 15): Study the following information to answer the given questions:

In a Group of 5, each person has an exclusive and different preference (has/ likes) for a pen, a watch and a car. Pen preferences are



Parker, Lamy, Pointer, Lexi and Cello. Car preferences are WagonR, Swift, Santro, Mica and City. Watch preferences are Timex, Titan, Fastrack, Samay and Citizen. Suman has Mica and Parker but does not prefer among watches -Titan or Fastrack. The one who has Swift, likes Fastrack. Mrudula has preference for City, Cello and Citizen. Amit has preference for Lamy and Timex. Veena prefers WagonR and Lexi. Harsh's preference for a watch is not Titan.

11. Which watch is Suman's preference?
1) Titan 2) Fastrack 3) Samay
4) Cannot be determined 5) None of these

12. Which pen is Harsh's preference?
1) Lamy 2) Pointer 3) Lexi
4) Cannot be determined 5) None of these

13. Which watch is Harsh's preference?
1) Samay 2) Fastrack 3) Timex
4) Cannot be determined 5) None of these

14. Who's preference is Swift?
1) Harsh 2) Amit 3) Veena
4) Cannot be determined 5) None of these

15. Which watch is Veena's preference?
1) Samay 2) Fastrack 3) Titan
4) Cannot be determined 5) None of these

Directions (16 - 18): In each question below is given a statement followed by two assumptions numbered I and II. An assumption is something supposed or taken for granted. You have to consider the statement and the following assumptions and decide which of the assumptions is implicit in the statement. Give answer

1) If only assumption I is implicit.
2) If only assumption II is implicit.
3) If either assumption I or II is implicit.
4) If neither assumption I nor II is implicit.
5) If both assumptions I and II are implicit.

16. Statement: Please send an official letter rather than semiofficial on this subject this time.
Assumptions:
I. The format and emphasis of different types of letters is different.
II. We can send different types of letters on the same subject.

17. Statement: Please check the availability of 2 tickets from Delhi to Lucknow.
Assumptions:
I. Person checking knows the desired mode of travel.
II. Person checking knows the details of the person travelling.

18. Statement: If you want to increase your writing speed, use 0.7 pen.
Assumptions:
I. There are different types of pens available.
II. The person being told understands what is 0.7 pen.

Directions (19 - 20): Each of the questions below consists of a question and two statements numbered I and II given below it. You have to decide whether the data provided in the statements are sufficient to answer the question. Read both the statements and Give answer

1) If the data in statement I alone is sufficient to answer the question, while the data in statement II alone is not sufficient to answer the question.
2) If the data in statement II alone is sufficient to answer the question, while the data in statement I alone is not sufficient to answer the question.
3) If the data either in statement I alone or in statement II alone is sufficient to answer the question.
4) If the data in both the statements I and II together are not sufficient to answer the question.
5) If the data in both the statements I and II together are necessary to answer the question.

19. On which day was Yasir born? (His date of birth is February 29)
I. He was born between year 2005 and 2011.
II. He will complete 4 years on February 29, 2012.

20. Out of 64 students, 38 play both chess and cricket. How many students play only chess?
I. Out of 64 students, 22 students don't play any game. 4 students play only cricket.
II. Out of 64 students, 20 are girls and 10 of them don't play any game.

Directions (21 - 25): Study the following information carefully and answer the questions given below:

Nine persons – P, Q, R, S, T, U, V, W and X - are seated in a straight line facing north but not necessarily in the same order. T sits fourth to the left of W. Neither T nor W sits at the extreme ends of the line. Only one person sits between X and R. Neither X nor R is an immediate neighbour of W. P sits second to the right of X. Only two persons sit between P and S. Q is not an immediate neighbour of S or P. V is not an immediate neighbour of X.

21. What is the position of V with respect to Q?
1) Fifth to the right
2) Immediate neighbour
3) Second to the right
4) Third to the right
5) Other than those given as options

22. Which of the following represents persons seated at two extreme ends of the line?
1) S, R 2) Q, S 3) R, P
4) X, Q 5) V, X

23. How many persons are seated between R and P?
1) One 2) Two 3) Three
4) Four 5) None

24. If T is related to V and Q is related to P in a certain way, to which of the following would X be related to following the same pattern?
1) Q 2) T 3) R 4) S 5) W

25. Who amongst the following sits exactly in the middle of the persons who sits seventh from the left and the person who sits sixth from the right?
1) P 2) Q 3) T 4) S 5) V

Directions (26 - 30): Study the following information carefully and answer the questions given below :

Seven persons namely, M, N, O, P, Q, R and S attended seminars in seven different cities viz, London, Paris, Bangkok, New York, Madrid, Tokyo and Seoul on seven different days of the same week starting from Monday to Sunday, but not necessarily in the same order. S attended Seminar on Wednesday. Only one person attended Seminar between S and the person who attended Seminar in Seoul. Only three persons attended Seminars between R and the person who attended Seminar in Seoul. Only one person attended Seminar between Q and the person who attended Seminar in Seoul. O attended Seminar immediately before P. Only two persons attended Seminars between P and the person who attended Seminar in Bangkok. M did not attend Seminar on Saturday. M attended Seminar immediately before the person who attended Seminar in Tokyo. N attended Seminar immediately before the person who attended Seminar in London. O did not attend Seminar in New York. N attended Seminar in Madrid but not on Monday.

26. Four of the following five are alike in a certain way as per the given arrangement and hence form a group. Which is the one that does not belong to that group?
1) O – Wednesday 2) N – Friday
3) M - Thursday 4) Q – Saturday
5) S - Tuesday

27. Which of the following represents the day on which N attended a Seminar?
1) Saturday 2) Sunday 3) Thursday
4) Tuesday
5) Other than those given as options

28. Who amongst the following attended Seminar in Seoul?
1) M 2) O 3) Either M or P 4) P
5) Cannot be determined

29. Which of the following combinations of Day-Person-City is definitely true?
1) Monday – Q – Bangkok
2) Friday – M – London
3) Saturday – R – Tokyo
4) Tuesday – N – Madrid
5) Thursday – O – Paris

30. Which of the following statements is true as per the given arrangement?
1) The one who attended Seminar in New York attended on Tuesday.
2) N attended Seminar on Saturday immediately after P.
3) M attended Semirar exactly between S and O
4) P attended Seminar on Tuesday in Paris
5) None of the given statements is true

Key

1-3	7-1	13-2	19-3	25-1
2-3	8-4	14-1	20-1	26-3
3-1	9-3	15-3	21-5	27-1
4-3	10-5	16-5	22-2	28-4
5-2	11-3	17-1	23-3	29-5
6-4	12-2	18-5	24-4	30-2.

(మిగతా ప్రశ్నలు రేపటి పేజీల్లో)

Mail your feedback to..
pratibhadesk@eenadu.net

హాయ్! బుజ్జీ!!


కృష్ణా ముకుందా మురారీ!

చిన్ని కన్నయ్య పుట్టిన రోజు కృష్ణాష్టమి. ఈ పండగ వచ్చిందంటే మన దేశమంతా సందడే సందడి. వీధి వీధినా ఉట్లు కొడుతూ, గోపాలుణ్ని భక్తిగా ఆరాధిస్తూ అన్ని చోట్లా వేడుకలే. ఈ సందర్భంగా కృష్ణుడికి సంబంధించిన కొన్ని విశేషాలు తెలుసుకుందామా!



ఎత్తైన గుడి!

- ప్రపంచంలోనే ఎత్తైన కృష్ణుడి గుడిగా 'బృందావన చంద్రోదయ మందిర్' రికార్డులకెక్కింది.
- దీని ఎత్తు 700 అడుగులు అంటే దాదాపు 70 అంతస్తుల భవనమంత ఎత్తు.
- ఇదున్నది ఉత్తర్‌ప్రదేశ్‌లోని బృందావన్‌లో.
- 2014లో ప్రారంభమైన దీని నిర్మాణం మరికొంత కాలంలోనే పూర్తికానుంది.
- పండగ సందర్భంగా ఇక్కడి రాధాకృష్ణుల విగ్రహ మూర్తులకు భక్తి శ్రద్ధలతో పూజలు చేస్తారు.





శ్రీకృష్ణునికీ ఉందో మ్యూజియం

- ఈ మ్యూజియం పేరు 'శ్రీకృష్ణ సంగ్రహాలయ్.'
- హరియాణాలోని కురుక్షేత్రలో ఉంది.
- రకరకాల కృష్ణుడి ప్రతిమల్ని ఇక్కడ చూడొచ్చు. కళాకారులు వేసిన కళాఖండాలు ఓవైపు కనువిందు చేస్తాయి. శిలలతో చెక్కిన శిల్పాలొకవైపు; మట్టి, కంచుతో తయారుచేసిన రకరకాల విగ్రహాలు మరోవైపు దర్శనమిస్తాయి.
- అర్జునుడికి కృష్ణుడు భగవద్గీతను బోధించడం, అంపశయ్యపై ఉన్న భీష్ముడు... లాంటి మహాభారతంలోని సన్నివేశాలు ఇక్కడ నిలువెత్తు బొమ్మల రూపంలో కనువిందుచేస్తాయి.

చేత వెన్నముద్ద!

- చిన్ని కృష్ణుడి వెన్న ముద్ద తమిళనాడులోని మహాబలిపురంలో ఉంది.
- వాస్తవానికి ఇది ఓ పెద్ద రాయి. దీని పేరే 'కృష్ణుని వెన్న ముద్ద'.
- కన్నయ్య ఓసారి అమ్మ మజ్జిగ కుండలోని వెన్నముద్దను దొంగిలించి తెచ్చాడని, అదే ఇక్కడ రాయి రూపంలో మారిందని చెబుతారు.




- దాదాపు ఆరు మీటర్ల ఎత్తు, ఐదు మీటర్ల వెడల్పు ఉన్న ఇది 250 టన్నులకు పైగా బరువుంటుందట.
- పూర్తిగా ఏటవాలు ప్రదేశంలో కొంచెం మాత్రమే భూమిపై ఆనుకుని ఉంటుందిది. చూస్తే అమ్మో కిందికి దొర్లి పడిపోతుందేమోనని భయమేస్తుంది. అలా ఎప్పుడైనా జారిపోతుందేమోనని దీన్ని ఇక్కడి నుంచి కదల్చడానికి చాలా ప్రయత్నించారు. 1908లో ఒకసారి ఏడు ఏనుగులతో దీన్ని పక్కకి లాగించారు. అంతకంటే ముందు పల్లవ రాజైన నరసింహ వర్మన్ సైతం దీన్ని జరిపించేందుకు ప్రయత్నించారు. అయితే 1200 ఏళ్లుగా ఇది ఒక్క అంగుళమైనా కదలకుండా అలానే ఉంది.

మీకు తెలుసా?

- ఈ పండగను మనతోపాటు నేపాల్, బంగ్లాదేశ్, ఫిజి, పాకిస్థాన్... దేశాల్లోనూ చేసుకుంటారు.



ఐదు తేడాలు కనుక్కోండి




కలలుకంటూ కూర్చుంటే పని అణువంతైనా ముందుకు సాగదు, కష్టపడితేనే పూర్తవుతుంది
- *భగవద్గీత*



పదసంపద!


రోజుకు రెండు పదాలు చదివితే పదసంపద మీదే!
- flute = వేణువు
- నవనీతం = తాజావెన్న



నవ్వుల జల్లులు!

మొదటివ్యక్తి: నాలుగో నెంబరు ప్లాట్‌ఫారానికి ఎలా వెళ్లాలండీ?
రెండో వ్యక్తి: ప్లాట్‌ఫారం టిక్కెట్టు కొనుక్కుని!
- ***దండెం రాజయ్య,*** *డోర్నకల్*

టీచర్: గోపీ అదేంటి? సగం పుస్తకం చింపేశావు?
గోపి: మీరే కదా టీచర్ పొదుపుగా ఉండాలన్నారు. అందుకే మరో సగం ఇంట్లో దాచా.
- ***ఎం. లింగమూర్తి,*** *నల్లగొండ*



చిలిపి ప్రశ్న

వేగంగా పరిగెత్తే నది?
- రెడ్డి రామలక్ష్మి, *కాకినాడ*

చెప్పగలరా?

మాటలో ఉన్నా కానీ ఆటలో లేను,
ధరంలో ఉన్నా కానీ వరంలో లేను,
ఆవులో ఉన్నా కానీ ఆకులో లేను,
పాడులో ఉన్నా కానీ పాములో లేను.
ఇంతకీ నేనెవరో చెప్పగలరా?

కిట్టయ్యవే అన్నీ!

ఇక్కడున్న సినిమా పేర్లు పట్టికలో ఉన్నాయి. కనుక్కోండి.

శ్రీకృష్ణ పాండవీయం, శ్రీకృష్ణ విజయం, శ్రీకృష్ణ సత్య, శ్రీకృష్ణమాయ, శ్రీకృష్ణతులాభారం, కృష్ణ లీలలు. ముకుంద, మురారి, గోపాల గోపాల, కన్నయ్యకిట్టయ్య, శ్రీకృష్ణార్జునయుద్ధము

గో	శ్రీ	కృ	ష్ణ	స	త్య	శ్రీ	ము
పా	కృ	ష్ణ	కు	క	ణి	రా	ద్ధ
ల	ష్ణ	లీ	య	న్న	రి	శ్రీ	యు
గో	తు	ల	మా	య్య	ము	కృ	న
పా	లా	లు	ష్ణ	కి	కుం	ష్ణ	ర్జు
ల	భా	రా	కృ	ట్ట	ద	వి	ష్ణా
రు	రం	ధ	శ్రీ	య్య	స	జ	కృ
శ్రీ	కృ	ష్ణ	పాం	డ	వీ	యం	శ్రీ

కృష్ణయ్య నామాలు

ఇక్కడి పదాలు పట్టికలో ఉన్నాయి. కనుక్కోండి

GOVINDA, MUKUNDA, HRSHIKESHA, MADHAVA, MURLIDHARA, ACYUTA, DAMODARA, MADHUSUDAN

L	H	R	S	H	I	K	E	S	H	A
Y	M	A	F	X	Y	T	Q	Y	Q	P
Z	U	L	C	T	R	V	K	A	H	A
F	R	Z	L	Y	G	N	D	M	R	R
P	L	M	U	K	U	N	D	A	D	M
T	I	G	N	L	I	T	D	L	B	A
Z	D	G	F	V	M	O	A	V	L	D
X	H	L	O	C	M	R	Z	R	D	H
K	A	G	G	A	Y	K	R	L	G	A
L	R	Q	D	C	N	R	M	D	G	V
M	A	D	H	U	S	U	D	A	N	A

జవాబులు: **చిలిపిప్రశ్న:** గంగా! **చెప్పగలరా:** మాధవుడు
ఐదు తేడాలు కనుక్కోండి: మురళి, నెమలీక, వెన్న, కుండ, కడియం

ఎన్‌టీఎస్ఎఫ్ రాష్ట్ర కార్యదర్శిగా రాంప్రసాద్

ఏసీసీ, న్యూస్‌టుడే: నవతెలంగాణ స్టూడెంట్ ఫెడరేషన్ రాష్ట్ర కార్యదర్శిగా జిల్లాకు చెందిన నీరటి రాంప్రసాద్ నియమితులయ్యారు. ఈ మేరకు రాష్ట్ర అధ్యక్షుడు బుర్ర సంజయ్‌కుమార్‌చే నియామకపత్రాన్ని అందుకున్నట్లు ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. పదవి రాకకకు కారణమైన రాష్ట్ర నాయకులకు కృతజ్ఞతలు తెలియజేస్తూ విద్యారంగ సమస్యలపై సైనికుడిలా పోరాటం చేస్తానని ఈ సందర్భంగా రాంప్రసాద్ తెలిపారు.

విద్యార్థుల సమస్యల పరిష్కారానికే తల్లిదండ్రుల కమిటీలు

మంచిర్యాల పట్టణం, న్యూస్‌టుడే: జిల్లాలోని గురుకుల పాఠశాలల్లో విద్యార్థుల సమస్యలు పరిష్కరించడానికే తల్లిదండ్రుల కమిటీ వేస్తున్నామని ఆ సంఘం జిల్లా అధ్యక్షుడు రేగుంట లింగయ్య అన్నారు. మంచిర్యాలలోని ప్రభుత్వ అతిథి గృహం ఆవరణలో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. పాఠశాలల్లో సమస్యలను ప్రభుత్వ ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించడానికి కమిటీ సభ్యులు కృషి చేస్తారని తెలిపారు. ఈ సందర్భంగా మంచిర్యాల, చెన్నూర్, మందమర్రి, బెల్లంపల్లి, లక్షెటిపేట, కోటపల్లి, కాసిపేట మండలాల తల్లిదండ్రుల కమిటీలను ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ గురుకుల పాఠశాలల తల్లిదండ్రుల కమిటీ జిల్లా ప్రధాన కార్యదర్శి గరిసే రవీందర్, జిల్లా అధికారి ప్రతినిధి ఉప్పులేటి నరేష్ తదితరులు పాల్గొన్నారు.

పంచాయతీ ఉద్యోగుల సంఘం జిల్లా కార్యవర్గం ఎంపిక

మంచిర్యాల గ్రామీణం, న్యూస్‌టుడే: మంచిర్యాల జిల్లా పంచాయతీ ఉద్యోగుల సంఘం జిల్లా కార్యకర్తల సమావేశం ఆదివారం జిల్లాకేంద్రంలో జరిగింది. ఈ సమావేశంలో నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. ఇందులో పంచాయతీ ఉద్యోగుల సంఘం అధ్యక్షుడిగా శ్రీపతి సురేష్ (నస్పూర్), ఉపాధ్యక్షుడిగా బానోతు శంకర్ (తిమ్మాపూర్), ప్రధానకార్యదర్శులుగా కట్కూరి సత్తయ్య, సాతరాజు మురళీ, జాడి రాజేశ్వర్, పెద్దపల్లి గోపాల్, సలహాదారులుగా తోట సత్యనారాయణ, కట్ట ప్రభాకరచారి, నాగుల శ్రీధర్, ఎం.వెంకటచారి, కార్యవర్గసభ్యులుగా గణేష్, భానుచందర్, కిషన్, తిరుపతి, మధుకర్‌లను ఎన్నుకున్నారు.

ఈటీవీలో ఈనాడు

ఉదయం

05-45: స్పెషల్ ఆరాధన శ్రీకృష్ణాష్టమి సందర్భంగా ద్వారకలోని శ్రీకృష్ణ ఆలయ విశేషాలు, బ్రహ్మశ్రీ సామవేదం షణ్ముఖ శర్మ ప్రత్యేక ప్రవచనం 'శ్రీకృష్ణ శరణంమమ', 06-30: అన్నదాత, 07-00: ఈటీవీ న్యూస్, 07-30: స్పెషల్ శుభమస్తు: అనుకున్నపనులు జయప్రదం కావాలంటే శ్రీకృష్ణుడిని ఎలా పూజించాలి...? బ్రహ్మశ్రీ చాగంటి విశేష ప్రవచనం? 08-30: టాలీవుడ్ టైమ్, 09-00: ఈనాడు సినిమా: ఆడుతూ పాడుతూ... (శ్రీకాంత్, గాయత్రి).

మధ్యాహ్నం

12-00: స్పెషల్ అభి'రుచి': ఘుమఘుమలు 'గసగసాలరైస్', మీచేతివంట 'మూంగ్‌దాల్ కోఫ్తాకర్రీ', 'కొబ్బరి పెసరపొంగలి', జస్ట్ ఎమినిట్ 'పల్లీపోహ' తయారు చేసే విధానం. ఇంటింటి వంటింటి చిట్కాలు.., 01-00: స్టార్ మహిళ (మెగా గేమ్ షో), 02-00: అభిషేకం (డైలీ సీరియల్), 02-30: అత్తారింటికి దారేది (డైలీ సీరియల్), 03-00: సీతమ్మ వాకిట్లో సిరిమల్లె చెట్టు (విధి 2) (డైలీ సీరియల్), 03-30: ఆడదే ఆధారం (డైలీ సీరియల్).

సాయంత్రం

04-00:వసంతం(డైలీ సీరియల్), 04-30: ఢీ 10 (సుప్రీండాన్స్‌షో) (రిపీట్), 06-00: శ్రీభాగవతం (భక్తిరసాత్మక దృశ్యకావ్యం) (డైలీ సీరియల్), 06-30: ఒకరికి ఒకరు (డైలీ సీరియల్).

రాత్రి

07-00: సావిత్రి (డైలీ సీరియల్), 07-30: మనసు మమత (డైలీ సీరియల్), 08-00: స్వాతి చినుకులు (డైలీ సీరియల్), 08-30: నా పేరు మీనాక్షి (డైలీ సీరియల్), 09-00: ఈటీవీ న్యూస్, 09-30: ఆలీతో సరదాగా: హీరోయిన్ రకుల్‌ప్రీత్‌సింగ్‌తో.., 10-30: సినీవారం: (స్పెషల్ ప్రోగ్రాం).

ఈటీవీ ప్లస్

ఉదయం 11:00 కిక్ రిపీట్

మధ్యాహ్నం 12:00 జబర్దస్త్ రిమిక్స్

01:00 మైకేల్ మదన్ కామరాజు రిపీట్
01:15 ది బ్రేకప్ కన్సల్టంట్ రిపీట్
01:30 పటాస్ రిపీట్
02:00 అల్లరే అల్లరి రిపీట్
02:30 సరదాగా కాసేపు రిపీట్
03:00 తారక్ మామా అయ్యోరామ రిపీట్
03:30 హంగామా రిపీట్

సాయంత్రం

04:30 నా షో నా ఇష్టం
05:00 జిల్ జిల్ జిగా
06:00 అమృతం రిపీట్
06:30 ఎక్స్‌ప్రెస్ రాజా

రాత్రి

07:30 తారక్ మామా అయ్యోరామ
08:00 ఈ-జంక్షన్
09:00 పటాస్
09:30 అల్లరే అల్లరి
10:00 సరదాగా కాసేపు
10:30 తారక్ మామా అయ్యోరామ రిపీట్
11:00 పటాస్ రిపీట్
11:30 ఎక్స్‌ప్రెస్ రాజా రిపీట్

ఈటీవీ లైఫ్

- ★ మానస (ఉ. 6:00, సా. 6.00, రా. 11.00)
- ★ డా.ఈటీవీ – (ఉ. 6:30, 11:00, మ. 3:30, సా. 7:30)
- ★ యోగమంత్ర (ఉ. 7:00, సా.5:30, రా. 11:30)
- ★ గెట్‌సెట్‌ఫిట్ (ఉ. 7:30, సా. 5:00, రా. 10:30)
- ★ అమృతం (ఉ. 8:00, మ. 12:30, రా. 8:00)
- ★ హెల్దీ & టేస్టీ – (ఉ. 8:30, మ. 01:00, రా. 8:30)
- ★ ఆరోగ్యమస్తు (ఉ. 9:00, మ. 03:00, సా. 4:00, రా. 9:00)
- ★ ఆయుష్ (ఉ. 9:30)
- ★ లైఫ్ ఈజ్ బ్యూటిఫుల్ (ఉ. 10:00)
- ★ అందరికి ఆరోగ్యం (ఉ.10:30)
- ★ విహారి (మ. 12:00, సా. 6:30, రా. 10:00)
- ★ హెల్దీ డయాబెటిక్ - (మ. 1:30)
- ★ జీవనరేఖ – విమెన్స్ హెల్త్ (మ. 2:00, రా. 7:00)
- ★ బాడీ మైండ్ & సోల్– అంతరంగం (మ. 2:30, రా. 9:30)

ఈటీవీ సినిమా

ఉదయం: 6-00: మధురిమలు, 7-00: సన్‌రైజ్ సినిమా: ముద్దమందారం (ప్రదీప్, పూర్ణిమ), 10-00: మార్నింగ్ షో: గోవుల గోపన్న (ఏఎన్నార్), మధ్యాహ్నం: 1-00: మాట్నీ: శ్రీవారికి ప్రేమలేఖ (నరేశ్, పూర్ణిమ), సాయంత్రం: 4-00: ఈవినింగ్ షో: అనుబంధం (ఏఎన్నార్, సుజాత), రాత్రి: 7-00: ఫస్ట్‌షో: శ్రీకృష్ణావతారం (ఎన్టీఆర్), 10-00: సెకండ్‌షో: అమాయకుడు కాదు అసాధ్యుడు (కృష్ణ).

ఈటీవీ అభిరుచి

కృష్ణాష్టమి స్పెషల్

ఉ.6.00: బ్రేక్ ఫాస్ట్ షో - కోవా ఉండల పాయసం & చుక్కకూర పెరుగు వడలు, ఉ.6.30: టేస్ట్ ఆఫ్ ఇండియా - తిల్ గుల్ వాడి & మటర్ కారాంజీ, ఉ.7.00: వావ్ ఏమి రుచి – టమోట సాస్ & ఇటాలియన్ పాస్తా, ఉ.8.00, రా.9:00: బ్రేక్ ఫాస్ట్ షో – అంజీర్ కొబ్బరి బర్ఫీ & పప్పు చెక్కలు, ఉ.9.30: మమ్మీస్ కిచెన్ – రాగి లడ్డులు, ఉ.9.45: ప్రముఖ గేయ రచయిత రఘు కుంచె తో "చట్‌పట్" – జామకాయ పచ్చడి, ఉ.11.00, రా.10.45: గోరు ముద్దలు – బ్రౌన్ రైస్ కిరాన్, ఉ.11.15, రా.8:30: డైట్ మెనూ – రాగి కుడుములు, ఉ.11.30, రా.8:00: బాబాయ్ హోటల్ - వెన్న ఉండలు & శ్రీ ఖండ్, మ.12.00: టేస్ట్ ఆఫ్ ఇండియా - అంజీర్ ఆల్మండ్ కి కట్లీ, మ.12.15, రా.10:15: మమ్మీస్ కిచెన్ – అటుకుల ప్రసాదం విత్ జబర్దస్త్ ఆర్టిస్ట్ నిహాంత్, మ.12.30, రా.8.45: "కౌ అండ్ కాఫ్" సూపర్ చెఫ్ - ధనియ బర్ఫీ, మ.12.45: సూప్స్ & స్టార్టర్స్ - అరికెల పాయసం, మ.1.00, రా.7.00: వావ్ ఏమి రుచి (స్కివర్స్ స్పెషల్) – చికెన్ పెప్పర్ స్కివర్స్ & ఫ్లావర్డ్ యోగర్ట్ అసోర్టెడ్ వెజిటబుల్స్, మ.1.30, రా.10.00: చట్‌పట్ (అత్తమ్మ రుచుల స్పెషల్) ఓట్స్ పాయసం, మ.1.45, రా.7.30: ట్రెండీ ట్రీట్స్ – ట్రెస్ లిచి, మ.2.15, రా.10.30: చెఫ్స్ స్పెషల్ – మెంతి పులిహోర, మ.2.30: చోటా షెఫ్ – స్వీట్ పోహా, మ.3.15: ఈవారం – మిక్డ్స్ రవ్వ కిచిడి, సా.5.15: స్నాక్స్ – చిట్టి ఆవడలు.

ఈటీవీ ఆంధ్రప్రదేశ్ కార్యక్రమాలు

ఉదయం: 05-30 తమసోమా జ్యోతిర్గమయ, 06-00 ఘంటారావం, 06-30 ప్రార్థనా సమయం, 07-00 అంతర్యామి, 07-30 ఈటీవీ 360^{0}, 08-30 యువ, 09-00 ఘంటారావం, 09-30 సుఖీభవ, 10-00 ఘంటారావం, 10-30 ఈటీవీ టాకీస్, 11-00 ఘంటారావం, 11-30 ఇదీ సంగతీ, **మధ్యాహ్నం:** 12-00 ఘంటారావం, 12-30 కమర్షియల్ స్లాట్, 01-00 ఈటీవీ 360^{0}, 02-00 సఖి, 02-30 ఘంటారావం, 02-35 సఖి, 03-00 ఘంటారావం, 03-30 సుఖీభవ: **సాయంత్రం:** 04-00 ఘంటారావం, 04-30 తీర్థయాత్ర: శ్రీ కృష్ణాలయం, ఉడిపి, కర్ణాటక, 05-00 ఘంటారావం, 05-30 అంతర్యామి, 06-00 ఘంటారావం, 06-30 జై కిసాన్, **రాత్రి:** 07-00 ఘంటారావం, 07-30 ఇదీ సంగతి, 08-00 ఈటీవీ 360^{0}, 09-00 ప్రతిధ్వని, 09-30 యువ, 10-00 ఘంటారావం, 10-30 ఈటీవీ టాకీస్, 11-00 ఘంటారావం, 11-30 ఇదీ సంగతి (రిపీట్)

ఈటీవీ తెలంగాణ కార్యక్రమాలు

ఉదయం: 05-30 తమసోమా జ్యోతిర్గమయ, 06-00 ఘంటారావం, 06-30 యువ (రిపీట్), 07-00 అంతర్యామి, 07-30 ఈటీవీ 360^{0}, 08-30 యువ, 09-00 ఘంటారావం, 09-30 ఈటీవీ టాకీస్, 10-00 ఘంటారావం, 10-30 సుఖీభవ, 11-00 ఘంటారావం, 11-30 ఇదీ సంగతీ!, **మధ్యాహ్నం:** 12-00 ఘంటారావం, 12-30 ప్రత్యేక వాణిజ్య కార్యక్రమం, 01-00 ఈటీవీ 360^{0}, 02-00 సఖి, 02-30 ఘంటారావం, 02-35 సఖి, 03-00 ఘంటారావం, 03-30 తీర్థయాత్ర: శ్రీ కృష్ణాలయం, ఉడిపి, కర్ణాటక, **సాయంత్రం:** 04-00 ఘంటారావం, 04-30 సుఖీభవ, 05-00 ఘంటారావం, 05-30 అంతర్యామి, 06-00 జై కిసాన్, **రాత్రి:** 07-00 ఘంటారావం, 07-30 ఇదీ సంగతి, 08-00 ఈటీవీ 360^{0}, 09-00 ప్రతిధ్వని, 09-30 యువ, 10-00 ఘంటారావం,10-30 ఈటీవీ టాకీస్, 11-00 ఘంటారావం, 11-30 ఇదీ సంగతి (రిపీట్).

ఏ ఛానల్లో ఏముంది.. 14-08-2017

ఎస్వీబీసీ (SVBC) — **ఉదయం:** 05-30 సుప్రభాత వైభవం, 06-30 శుభోదయం - నిత్య పూజలివిగో, 07-00 విష్ణు సహస్రనామ స్తోత్రం, 07-30 శ్రీవారి సేవలు (తోమాలసేవ), 08-00 శతమానం భవతి, 08-30 పూజకు వేళాయె - శివుడు, 09-00 ఆధ్యాత్మిక విశేషాలు, 09-30 భక్తిగీత మాలిక, 10-00 ఆధ్యాత్మిక విశేషగలు - కన్నడ, 10-30 లైవ్ పద్మావతి అమ్మవారి కల్యాణం - తిరుచానూరు, 11-30 ప్రత్యేక వార్తలు - ఆముక్తమాల్యద, **మధ్యాహ్నం:** 12-00 లైవ్ కల్యాణోత్సవం, 01-00 ఆధ్యాత్మిక విశేషాలు, 01-30 విష్ణు సహస్ర నామామృతం, 02-00 లైవ్ ఆర్జిత బ్రహ్మోత్సవం, 02-30 లైవ్ వసంతోత్సవం, 03-00 గోపాలుడే గోవిందుడు, 03-30 విష్ణుపురాణం, **సాయంత్రం:** 04-30 శ్రీమహాలక్ష్మి వైశిష్ట్యం - మైలవరపు శ్రీనివాసరావు, 05-00 లైవ్ ఎస్.డి. సేవ - తిరుమల + ప్రత్యేక వార్తలు, అళ్వార్ శ్రీసూక్తి, 06-00 లైవ్ నాదనీరాజనం - తిరుమల, **రాత్రి:** 07-30 లైవ్ ఘంటానాదం + శ్రీనివాసగద్యం + శివపంచాక్షరి + లింగాష్టకం, 08-00 భక్తిచైతన్యం, 08-30 మహాలక్ష్మి వైభవం - చాగంటి, 09-00 శ్రీకృష్ణ ఆలయ వైభవం, 09-30 శ్రీ కృష్ణతత్వం - శ్రీసామవేదం, 10-00 ఆధ్యాత్మిక విశేషాలు, 10-30 శ్రీకృష్ణ జయంతి - వద్దిపర్తి.

భక్తి TV — **ఉదయం:** 06-00 శ్రీశివసహస్రం, 06-30 నమకంచమకం, 07-00 అర్చన, 07-30 శ్రావణసోమవార వైభవం (లైవ్), 08-00 పుణ్యక్షేత్రం, 08-30 లక్ష్మీవైభవం, 09-00 సంపూర్ణ రామాయణం, 11-00 ధర్మసందేహాలు, **సాయంత్రం:** 04-30 పుణ్యక్షేత్రం, 05-00 శివస్తోత్రం, 05-30 శ్రీశివసహస్రం, 06-00 నమకంచమకం, **రాత్రి:** 07-00 భక్తివిశేషాలు, 07-30 అమృతకలశం, 08-00 భజరే నందబాలం, 08-30 హరే రామ.. హరే కృష్ణ, 09-00 శ్రీకృష్ణతత్వం, 09-30 ద్వారక వైభవం, 10-00 ధర్మసందేహాలు, 10-30 భక్తివిశేషాలు.

జీ తెలుగు — **ఉదయం:** 07-30 ఓంకారం, 08-00 సినిమా: తడాఖా, 11-00 కామెడి ఖిలాడీలు రిపీట్, **మధ్యాహ్నం:** 12-00 గోల్డ్‌రష్, 01-00 బతుకు జట్కాబండి, 02-00 గృహప్రవేశం, 02-30 నా కోడలు బంగారం, 03-00 సూర్యవంశం రిపీట్, 03-30 వారెవా, **సాయంత్రం:** 04-00 కామెడి ఖిలాడీలు, 05-00 జై కృష్ణా ముకుంద మురారి, 05-30 కుంకుమభాగ్య, 06-00 పక్కింటి అమ్మాయి, 06-30 రామా సీతా.., **రాత్రి:** 07-00 అమెరికా అమ్మాయి, 07-30 ముద్ద మందారం, 08-00 దట్ ఈజ్ మహాలక్ష్మీ, 08-30 పున్నాగ, 09-00 కళ్యాణ వైభోగం, 09-30 ముత్యాల ముగ్గు, 10-00 సూర్యవంశం, 10-30 ఇన్‌స్పెక్టర్ కిరణ్, 11-00 సినిమా: బాబు బంగారం.

మా (maa) — **ఉదయం:** 06-30 సిల్వర్ స్క్రీన్, 07-00 మహాభారతం, 08-00 రాశి ఫలాలు, 08-30 ఫన్‌టైమ్, 09-00 సినిమా: చూడాలని ఉంది, **మధ్యాహ్నం:** 12-00 కోడలా కోడలా కొడుకు పెళ్లామా, 12-30 చిన్నారి పెళ్లికూతురు, 01-00 సంసారం ఒక చదరంగం, 02-00 కుంకుమపువ్వు, 02-30 బిగ్‌బాస్ రిపీట్, **సాయంత్రం:** 04-00 బిగ్‌బాస్ రిపీట్, 05-30 ఓకె జాను, 06-00 ఉయ్యాలా జంపాలా, 06-30 చిన్నారి పెళ్లికూతురు, **రాత్రి:** 07-00 లక్ష్మీ కళ్యాణం, 07-30 అష్టాచమ్మా, 08-00 కోయిలమ్మ, 08-30 కుంకుమ పువ్వు, 09-00 మల్లీశ్వరి, 09-30 బిగ్‌బాస్, 10-30 బిగ్‌బాస్ రిపీట్.

జెమిని (GEMINI) — **ఉదయం:** 06-00 టెలీ షాపింగ్, 07-00 సకలసిద్ధి, 07-30 అనుగ్రహం, 08-00 శ్రీ ఆంజనేయం రిపీట్, 08-30 నాటు వైద్యం, 09-00 సినిమా: మేజర్ చంద్రకాంత్, **మధ్యాహ్నం:** 12-00 నువ్వు నాకు నచ్చావు (రిపీట్) 12-30 చక్రవాకం, 01-00 నందిని (రిపీట్), 01-30 మొగలి రేకులు, 02-00 అమ్మ నేను ఓ అమ్మాయి, 02-30 నాగిని 2 (రిపీట్), 03-00 సినిమా: శౌర్యం, **సాయంత్రం:** 06-00 ప్రతిఘటన, 06-30 శ్రీ ఆంజనేయం, **రాత్రి:** 07-00 నాతిచరామి, 07-30 నాగిని 2, 08-00 నువ్వానాకు నచ్చావ్, 08-30 శనీశ్వరుని దివ్య చరిత్ర, 09-00 నందిని, 09-30 అగ్నిపూలు. 10-00 సినిమా: పటాస్.

HBO — **ఉదయం:** 06-00 ఎనీగివెన్ సన్‌డే, 08-22 ఎంపైర్ ఆఫ్ ది సన్, 11-04 10000 బీసీ, 12-59 విస్కీ ట్యాంగో ఫాక్స్‌ట్రాట్, **మధ్యాహ్నం:** 12-14 గెట్ స్మార్ట్, 02-47 కుంగ్ ఫూ పాండా, **సాయంత్రం:** 04-21 13 అవర్స్, **రాత్రి:** 09-00 మిషన్ ఇంపాజిబుల్ రోగ్ నేషన్, 11-22 షావోలిన్ సాకర్.

అన్నదాతలో... రేపు ఉదయం 6.30 గం.లకు.
1. వర్షాకాలంలో అరటి తోటల్లో యాజమాన్యం
2. ప్రస్తుతం చెరకు పంట నాశించే పురుగులు - సమగ్ర నివారణ
3. చేపల పట్టుబడి సమయంలో రైతులు తీసుకోవలసిన జాగ్రత్తలు
ఉచిత హెల్ప్‌లైన్ నెం.1800-425-4085కు ఉ.10-11 గం.ల మధ్య ఫోన్ చేయవచ్చు.



జైకిసాన్‌లో... తెలంగాణ
నేటి సాయంత్రం 6.30 గంటలకు.
1. మల్చింగ్ విధానంలో కూరగాయల సాగు ఆదర్శంగా నిలుస్తున్న తిమ్మాపూర్ రైతులు
2. పత్తిపై గులాబీ పురుగు దాడి - ఆందోళన వద్దంటున్న విస్తరణ సంచాలకులు డాక్టర్ దండా రాజిరెడ్డి
జైకిసాన్ కార్యక్రమాన్ని www.youtube.com/etv2jaikisan ద్వారా కూడా వీక్షించవచ్చు.

పత్తిని ప్రస్తుతం ఆశిస్తున్న తెగుళ్లు - నివారణ చర్యలు

ప్రస్తుతం పత్తిని ఆశిస్తున్న తెగుళ్లను గుర్తించి, నివారణకు చర్యలు చేపట్టడం ద్వారా అధిక దిగుబడులు పొందే అవకాశం ఉందని వైరా కృషి విజ్ఞాన కేంద్రం కోఆర్డినేటర్ డాక్టర్ జే. హేమంత్ కుమార్, డాక్టర్ ఎన్. కిశోర్‌కుమార్ తెలిపారు.

వేరుకుళ్లు తెగులు: భూమిలో తేమ అధికంగా ఉన్నప్పుడు, వర్షం బాగా పడి ముంపునకు గురైనప్పుడు ఈ తెగులు వ్యాప్తి చెంది, లేతాకులు పసుపు రంగుకు మారి ఎండిపోతాయి. ఈ తెగులు పంట అన్ని దశల్లో ఆశిస్తుంది. అర్ధంతరంగా మొక్క పూర్తిగా ఎండిపోవటం దీని లక్షణం. ఒక్క రోజులోనే మొక్క ఎండిపోతుంది. తెగులు తీవ్రమైనప్పుడు వ్యాధి సోకిన మొక్కలు పొలంలో గుంపులుగా ఎండిపోతాయి. దీని నివారణకు, ముందు జాగ్రత్త చర్యగా.. వేసవి కాలంలో పొలాన్ని లోతుగా దున్నాలి. పొలంలో సేంద్రియ పదార్థాన్ని, పశువుల ఎరువును ఎక్కువగా వాడాలి. సిఫారసు మేరకు పొటాష్ ఎరువులను తప్పక వాడాలి. కిలో విత్తనానికి 2 గ్రా. కార్బండజిమ్ లేదా 10 గ్రా. ట్రైకోడెర్మావిరిడితో విత్తనశుద్ధి చేసి విత్తుకోవాలి. కాపర్ ఆక్సీక్లోరైడ్ 3 గ్రా. లేదా కార్బండాజిమ్ 1 గ్రా. లీటరు నీటికి కలిపిన ద్రావణాన్ని తెగులు సోకిన మొక్కల మొదళ్ల చుట్టూ నేలపై పోయాలి. అంతర పంటల సాగుతో కూడా తెగులు తీవ్రతను తగ్గించవచ్చు. పత్తి విత్తే సమయాన్ని మార్చి కూడా తెగుళ్ల బారి నుంచి పంటలను కాపాడుకోవచ్చు.

ఎండు తెగులు: పత్తిని ఆశించే ఎండు తెగులుకు ఫ్యుజేరియం, వర్టిసీలియం వంటి శిలీంద్రాలు ప్రధాన కారణం. పంటను ఫ్యుజేరియం వడలు తెగులు ఆశించినప్పుడు తెగులు సోకిన మొక్కల ఆకులు వాడిపోయి మొదట ఈనెల మధ్య పసుపు రంగుకు తర్వాత ఎర్రగా మారి ఆకుల కింది నుంచి పైకి ఎండుకుంటూ రాలిపోతాయి. ఈ తెగులు పుష్పించే దశలో ఎక్కువగా కన్పిస్తుంది. కాండాన్ని చీల్చి చూస్తే లోపల నల్లని బూజుతో చారలు కన్పిస్తాయి.

ఆకుమచ్చ తెగులు: పత్తి పంటను ఆశించే తెగుళ్లలో ఆకుమచ్చ తెగులు ప్రధానమైనది.



పత్తి ఆకుపై బ్యాక్టీరియా తెగులు మచ్చలు

ఆల్టర్‌నేరియా, సెర్కోస్పోరా, హెల్మింథోస్పోరియం, శిలీంధ్రజాతులు, జాంతోమోనాస్ ఆకుముడత బ్యాక్టీరియా నల్లమచ్చ తెగులు, బ్యాక్టీరియా ఆకుమాడు తెగులు ప్రధానమైనవి.

ఆల్టర్‌నేరియా ఆకుమచ్చ తెగులు: ఆశించిన మొక్కల ఆకుల మీద గోధుమరంగు మచ్చలు వలయాకారపు సుడులుగా ఏర్పడతాయి. తెగులు ఉధృతి అధికంగా ఉన్నప్పుడు తర్వాత దశలో కాయల మీద కూడా మచ్చలు ఏర్పడతాయి.

సెర్కోస్పోరా ఆకుమచ్చ తెగులు: ఆకుల మీద ముదురు గోధుమ రంగులో గుండ్రని మచ్చలు ఏర్పడి చుట్టూ ఎరుపు రంగు కలిగి మధ్యభాగం తెల్లగా ఉంటుంది. ఈ తెగులు ఎక్కువగా ముదురు ఆకుల మీద పంట చివరి దశలో కన్పిస్తుంది.

హెల్మింథోస్పోరియం ఆకుమచ్చ తెగులు: ఈ తెగులు సోకిన ఆకుల మీద తేలికపాటి గోధుమరంగు గుండ్రని మచ్చలు ఏర్పడి, మధ్య భాగం బూడిద రంగుతో, చుట్టూ ఎర్రటి అంచులు ఏర్పడతాయి. తెగులు తీవ్రమైనప్పుడు వ్యాధి సోకిన ఆకుల మధ్యలో ఆకారం లేనటువంటి తూటాల వంటి రంధ్రాలతో రాలిపోతాయి.

ఆకుమచ్చ తెగుళ్ల అదుపు: తెగులు ఆశించిన భాగాలను పీకి నాశనం చేయాలి. లీటరు నీటికి ప్రొపికొనజోల్ 1 మి.లీ. లేదా కాప్టాన్ + హెక్సాకొనజోల్ 1 గ్రా. 2-3 సార్లు 15 రోజుల వ్యవధిలో పిచికారీ చేయాలి. పొలాన్ని ఎప్పటికప్పుడు కలుపు మొక్కలు లేకుండా శుభ్రంగా ఉంచాలి. తప్పనిసరిగా నత్రజని పొటాష్ ఎరువులను సిఫారసు మేరకు అందించాలి.

బ్యాక్టీరియా నల్లమచ్చ తెగులు: మొక్క వివిధ దశల్లో వివిధ రూపాల్లో కన్పిస్తుంది. ఆకులపై కోణీయాకారంలో నూనె రంగు మచ్చలు ఏర్పడి తర్వాత నల్లగా మారి మూడో దశలో ఆకుల ఆనెల ద్వారా తెగులు వ్యాపించి నల్లగా మారుతుంది. తెగులు ఉధృతంగా ఉన్నప్పుడు కొమ్మలకు కూడా వ్యాపించి కొమ్మలు నల్లగా మారతాయి. దీనినే బ్లాక్ ఆర్మ్ అని పిలుస్తారు. తెగులు ఉధృతి ఎక్కువైతే ఆకు పండి రాలిపోతుంది. తెగులు పువ్వులకు, కాయలకు సోకినప్పుడు పరిపక్వత చెందకుండానే రాలిపోతాయి.

ఈ తెగులు నివారణకు.. తెగులు సోకిన మొక్కలను, పీకి నాశనం చేయాలి. పొలంలో కలుపు మొక్కలు లేకుండా చూడాలి. కిలో విత్తనానికి 10 గ్రా. సుడోమోనాస్ ఫ్లోరెసెన్స్‌తో విత్తనశుద్ధి చేయాలి. ఉధృతిని బట్టి 3-4 సార్లు 15 రోజుల వ్యవధిలో 10 లీ. నీటికి స్ట్రెప్టోసైక్లిన్ లేదా పోషామైసిన్ 1 గ్రా., + కాపర్ ఆక్సీక్లోరైడ్ 30 గ్రా. కలిపి పిచికారీ చేయాలి.

–న్యూస్‌టుడే, ఖమ్మం (వ్యవసాయం)

సరస్వతీ క్షేత్రాన్ని అన్నివిధాలా అభివృద్ధి చేస్తాం

✻ ఎంపీ కల్వకుంట్ల కవిత

ముథోల్, న్యూస్‌టుడే: చదువుల తల్లి సరస్వతీ అమ్మవారి క్షేత్రాన్ని అన్నివిధాలా అభివృద్ధి చేస్తానని నిజామాబాద్ ఎంపీ కల్వకుంట్ల కవిత అన్నారు. బాసర అమ్మవారి దర్శనం, మరిది కూతురు అక్షరాభ్యాసం కోసం బాసరకు ఆదివారం ఆమె వచ్చారు. ఆలయాధికారులకు ఎంపీ కవితతో పాటు కుటుంబ సభ్యులకు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. బాసరకు వచ్చిన కవితకు ఎమ్మెల్యే విఠల్‌రెడ్డితో పాటు స్థానిక నాయకులు ఘనంగా సన్మానించి జ్ఞాపికను అందజేశారు. అనంతరం ఆలయంలో మరిది కూతురికి అక్షరాభ్యాసం చేయించారు. ఈ సందర్భంగా కుంకుమపూజ, మహాహారతి తదితర పూజలను నిర్వహించినంతరం ఆలయ ఈఓ సుధాకర్‌రెడ్డి, ఆలయ వేద పండితులు అమ్మవారి చరిత్రను వివరించారు. ఎమ్మెల్యే విఠల్‌రెడ్డి, ఆలయ ఛైర్మన్ శరత్‌పాఠక్ అమ్మవారి జ్ఞాపికను అందజేసి సన్మానించి ప్రసాదాలను అందజేశారు. అనంతరం ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఎంపీ మాట్లాడారు.

దక్షిణ భారతదేశంలో ప్రసిద్ధి చెందిన బాసరకు రోజురోజుకు పెరుగుతున్న భక్తులను దృష్టిలో ఉంచుకొని అభివృద్ధి చేయాలన్న తపనతో ముఖ్యమంత్రి కేసీఆర్ రూ.102 కోట్ల నిధులతో ప్రణాళికలు తయారు చేయించారని పేర్కొన్నారు. రాష్ట్రంలో అన్ని ప్రముఖ దేవాలయాలలో కమిటీ వేయటం జరిగింది. బాసరలో ఎందుకు కమిటీ వేయటం లేదని విలేకరులు అడిగిన ప్రశ్నకు ఎంపీ దేవాదాయశాఖ మంత్రి ఇంద్రకరణ్‌రెడ్డి చూస్తున్నారని వెంటనే ఆయన దృష్టికి తీసుకెళ్లి కమిటీ ఏర్పాటు చేయిస్తానన్నారు. బాసరకు గతం కంటే రెండింతలు భక్తులు పెరగటం చాలా అభినందనీయమన్నారు. వారికికావాల్సిన అన్ని ఏర్పాట్లను చేస్తానని చెప్పారు. బాసర గ్రామస్థులు తన దృష్టికి వచ్చిన సమస్యలతో పాటు బాసర ఆర్జీయూకేటీ తాత్కాలిక అధ్యాపకులు విన్నవించిన సమస్యలను సైతం ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లి పరిష్కరిస్తామని చెప్పారు. అనంతరం బాసరలో తెలంగాణ జాగృతి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కవిసమ్మేళనం కార్యక్రమంలో ఆమె పాల్గొన్నారు. తెలుగుభాషా ప్రాముఖ్యతను ప్రపంచానికి తెలియజేయటానికి తెలంగాణ జాగృతి ఆధ్వర్యంలో జయశంకర్ జయంతి నుంచి కాళోజి జయంతి వరకు నెలరోజులు రాష్ట్రంలోని 31 జిల్లాల్లో కవి సమ్మేళనం ఏర్పాటు చేస్తున్నామన్నారు. అందులో భాగంగా 11వ కవి సమ్మేళనాన్ని నిర్మల్ జిల్లా బాసరలో ఏర్పాటు చేశామని పేర్కొన్నారు. తెలుగు భాషను మరువకుండా ఉండేందుకే కవి సమ్మేళనాలు అన్నారు. రాష్ట్రంలో నిర్వహించిన పది కవి సమ్మేళనంలో యువకులు, బాలలు అధిక సంఖ్యలో పాల్గొన్నారని చెప్పారు. యువకులను, మహిళలను చైతన్యం పర్చేందుకు జాగృతి ఆధ్వర్యంలో అనేక కార్యక్రమాలు చేపట్టడం జరిగిందన్నారు. రాష్ట్రంలో ఇప్పటివరకు 17చోట్ల శిక్షణ కేంద్రాలను ఏర్పాటు చేసి 10 వేల మందికి శిక్షణ ఇచ్చామని పేర్కొన్నారు. అందులో 5వేల మందికి ఆయారంగాల్లో ఉద్యోగాలు రావటం చాలా సంతోషకరమన్నారు. ముథోల్ ఎమ్మెల్యే విఠల్‌రెడ్డి కోరిక మేరకు ముథోల్‌లో శిక్షణ కేంద్రం ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారు. అనంతరం సాహితీ అకాడమి ఛైర్మన్ నందిని సిధారెడ్డి మాట్లాడుతూ తెలంగాణలో ఇలాంటి కవి సమ్మేళనాలు జరగడం చాలా అభినందనీయమన్నారు. చాలా మంది కవులు వారివారిబాధాలను, సంతోషాలను భాష రూపంలో చెప్పటం చాలా సంతోషంగా ఉందన్నారు. అనంతరం ఎమ్మెల్యే విఠల్‌రెడ్డి మాట్లాడుతూ బాసర అభివృద్ధి విషయం ముఖ్యమంత్రి దృష్టికి తీసుకుపోవాలని, నియోజకవర్గంలో చాలామంది నిరుద్యోగులున్నారని వారికి జాగృతి తరుపున ఉపాధి అవకాశాలు కల్పించాలని కోరారు. కవి సమ్మేళనంలో పాల్గొన్న వారికి అభినందించి జ్ఞాపికను అందజేశారు. కార్యక్రమంలో బాసర సర్పంచి శైలజ, ఎంపీటీసీ సభ్యుడు శ్యాం, పీఏసీఎస్ అధ్యక్షుడు సురేందర్‌రెడ్డి, మాజీ పీఏసీఎస్ అధ్యక్షుడు నూకం రామారావు, బిద్రేల్లి, ఓని సర్పంచులు దిగాంబర్, సురేష్, మండల తెరాస అధ్యక్షుడు దేవేంధర్, బాసర పట్టణ తెరాస అధ్యక్షుడు నర్సింగ్‌రావు, జిల్లా తెరాస కార్యదర్శి కృష్ణ, నియోజకవర్గ తెరాస నాయకులు శ్రీనివాస్, సాయిబాబా, లక్ష్మణ్‌రావు, నాయకులు అరుణ్‌రావు, రాజేశ్వర్, మల్కన్న, పోతన్నతోపాటు జాగృతి జిల్లా, రాష్ట్ర నాయకులు, నియోజకవర్గ నాయకులు పాల్గొన్నారు.



ఎంపీ కవిత మరిది కూతురికి అక్షరాభ్యాసం చేయిస్తున్న వేదపండితుడు



అమ్మవారిని దర్శించుకుంటున్న ఎంపీ కవిత కుటుంబసభ్యులు





కవిసమ్మేళనంలో మాట్లాడుతున్న ఎంపీ కవిత; ఎమ్మెల్యే విఠల్‌రెడ్డి

మారుమూల గ్రామాల అభివృద్ధికి కృషి

■ ఐటీడీఏడబ్ల్యూఏసీ ఛైర్మన్ లక్కేరావ్

గుడిహత్నూర్, న్యూస్‌టుడే: జిల్లాలోని మారుమూల ప్రాంతంలో ఉన్న గిరిజన గ్రామాల అభివృద్ధి కోసం కృషి చేస్తానని ఏటీడబ్ల్యూఏసీ ఛైర్మన్ కనక లక్కేరావ్ అన్నారు. ఆదివారం గుడిహత్నూర్ మండలం మచ్చాపూర్ పంచాయతీలోని కోలాంగూడలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. అన్నిరంగాల్లో వెనుకబడి ఉన్న గిరిజనుల అభివృద్ధి విద్యతోనే సాధ్యమవుతుందన్నారు. తాము చదువకపోయిన తమ పిల్లలను ఉన్నత చదువులు చదివించాలని కోరారు. ఆదిమ గిరిజనులు చదువులో వెనుకబడి ఉండటంతో వారికి అన్నివిధాలుగా అన్యాయం జరుగుతోందని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం కల్పిస్తున్న గిరిజనుల హక్కుల చట్టాల గురించి వివరించారు. పోడు భూములు సాగుచేస్తున్న రైతులకు పట్టాలు అందిస్తామని తెలిపారు. మండలంలోని ధరమడుగు, సోమార్‌పేట్ గ్రామాలకు త్వరలో రహదారి సౌకర్యం కల్పిస్తామని హామీ ఇచ్చారు. ఉమ్మడి జిల్లాలో ఉన్న గిరిజన గ్రామాల ప్రజల సమస్యల పరిష్కారం కోసం నిరంతరం కృషి చేస్తామని పేర్కొన్నారు. కోలాం సేవా సంఘం ఆధ్వర్యంలో ఐటీడీఏ ఛైర్మన్‌కు పూలమాలలు వేసి శాలువాతో ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో మచ్చాపూర్ సర్పంచి ప్రతాప్, కోలాం సేవా సంఘం జిల్లా అధ్యక్షుడు కోడప సోనేరావ్, ఉపాధ్యక్షుడు టేకం లక్ష్మణ్, వీటీడీఏ అధ్యక్షుడు భూమేష్, గ్రామ పటేల్ మడావి జైతు, నాయకులు హన్మంతు, జలపతి, గుడిహత్నూర్ తహసీల్దార్ మోతీరాం, తదితరులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న ఏటీడబ్ల్యూఏసీ ఛైర్మన్

రైల్వే పోలీసుల నిజాయతీ

ఏసీసీ, న్యూస్‌టుడే: రైలులో ప్రయాణికురాలు మరిచిపోయిన నగల సంచిని అప్పగించి ఉద్యోగ బాధ్యతను నెరవేర్చారు మంచిర్యాల రైల్వే పోలీసులు. వివరాల్లోకెళ్తే ఆదివారం సికింద్రాబాద్ నుంచి కాగజ్‌నగర్ వైపు వెళ్తున్న తెలంగాణ ఎక్స్‌ప్రెస్ జనరల్ బోగిలో రేష్మా అనే ప్రయాణికురాలు తన చేతి సంచిని మరిచిపోయి మంచిర్యాలలో దిగారు. వెంటనే స్థానిక రైల్వే పోలీసు స్టేషన్‌లో ఫిర్యాదు చేయడంతో పోలీసులు వెంటనే స్పందించి చాకచక్యంతో సంచిని వెతికిపట్టుకున్నారు. సుమారు రూ.2.50 లక్షల వరకు నగలు, నగదు ఉన్న సంచిని ప్రయాణికురాలికి అప్పగించి ఉద్యోగ నిర్వహణను సమర్థంగా నిర్వహించి పలువురి ప్రశంసలు అందుకున్నారు. కార్యక్రమంలో ఎస్సై జితెందర్‌రెడ్డి, సిబ్బంది పాల్గొన్నారు.



ప్రయాణికురాలు మరిచిపోయిన సంచిలోని నగలను అప్పగిస్తున్న రైల్వే ఎస్సై జితెందర్‌రెడ్డి

మోడుబారిన చెట్లకు హరిత సోయగం

జిల్లాలో ఇటీవల కురిసిన వర్షాలకు పచ్చదనంతో పాటు మోడుబారిన చెట్లు కొత్త శోభను సంతరించుకున్నాయి. రహదారికి ఒక వైపు మోడుగా, మరోవైపు పచ్చగా ఉన్న అందాన్నిస్తున్నాయి. అక్కడక్కడ మోడుబారిన చెట్లకు చెట్ల తీగలు అల్లుకొని కొత్తదనాన్ని చూపరులను ఆకట్టుకుంటున్నాయి. ఆ చిత్రాలవీ..

చిత్రాలు: ఈనాడు, ఆదిలాబాద్



ఇంద్రవెల్లి రోడ్డులో అటు.. ఇటు పచ్చగా, మోడుగా చెట్లు

ఆదిలాబాద్ శివారులోని ఓ చెనులో పచ్చగా, ఎండిన, తీగబారిన చెట్లు





కప్పర్లలో మోడుబారిన చెట్టుకు అల్లుకున్న తీగలు

